

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు ఆవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 181 • పేజీలు : 12 • ఆదివారం 24 మార్చి 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati

- రాష్ట్రాన్ని డ్రగ్స్‌కు అడ్డాగా మార్చారు
- ఐదేళ్లలో గంజాయి వనంగా మారిన ఏపి
- జగన్ పాలనలో సర్వనాశనం అయ్యింది
- ఓట్లు చీలకుండా ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలి
- విశాఖ డ్రగ్స్ కేసులో నిందితులుగా ఉన్నది వైసీపీ నాయకులే..
- ఆంధప్రదేశ్‌ను కాపాడుకోవల్సిన అవసరం ప్రజలపైనే ఉంది
- 160 నియోజకవర్గాల్లో కూటమిని గెలిపించాలి
- ఎన్నికల వేళ అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలి



## రాష్ట్ర భవిష్యత్ కోసమే పొత్తులు

టిడిపి వర్క్‌షాప్‌లో చంద్రబాబు నాయుడు పిలుపు



విజయవాడ, మార్చి 23 (ఆంధ్రపత్రిక): విశాఖ డ్రగ్స్ కేసులో నిందితులుగా ఉన్నది వైసీపీ నాయకులేనని టీడీపీ అధినేత చంద్ర బాబు నాయుడు మరోమారు ఆరోపిం చారు. వైసీపీ నాయకులతో నిందితులకు సంబంధాలు ఉన్నాయనే విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసని అన్నారు. విజయవాడ టీడీపీ వర్క్‌షాప్‌లో మిగతా 7లో

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

- అటవీప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్
- ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి
- భారీగా ఆయుధాలు స్వాధీనం..
- భద్రతా బలగాలు చుట్టుముట్టినప్పుడు నక్సలైట్లు కాల్పులు...



బీజాపూర్,మార్చి 23 : ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భద్రతా సిబ్బందితో జరిగిన ఎన్‌కౌం టర్‌లో ఇద్దరు మావోయిస్టులు మరణించగా.. పోరుగున ఉన్న సుక్మా జిల్లాలో మిగతా 7లో



## అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలి

- పి.గన్నవరం,పోలవరం జనసేన అభ్యర్థుల ఖరారు
- గిడ్డి సత్యనారాయణ, బాలరాజులకు టిక్కెట్ల కేటాయింపు
- రాబోయే ఎన్నికలు ఏపి భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలు
- ఏపిలో ఆగని వైసీపీ నేతలు దౌర్జన్యాలు, అక్రమాలు
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వెల్లడి

అమరావతి,మార్చి 23 (ఆంధ్రపత్రిక): అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం, పోలవరం అసెంబ్లీ అభ్యర్థులను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఖరారు చేశారు. గిడ్డి సత్యనారాయణ పి.గన్న వరం, బాలరాజును పోలవరం నుంచి ఎంపిక చేశారు. తెలుగుదేశం, బీజేపీ, జనసేన పొత్తులో భాగంగా తొలుత పి.గన్నవరం టికెట్‌ను టీడీపీకు కేటాయించిన విషయం మిగతా 7లో

## విషమ పరిస్థితుల్లో ఏపి ప్రజాస్వామ్యం

- మాజీ ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేశ్..



విజయవాడ,మార్చి 23 (ఆంధ్రపత్రిక): గతంలో తిరుపతి ఉపఎన్నికలో 35 వేల దొంగ ఓట్లు వేశారని సిఎఫ్‌డీ కార్యదర్శి నిమ్మగడ్డ రమేశ్ అన్నారు. విజయ వాడలో సిటిజన్ ఫర్ డెమొ క్రసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావే శంలో ఆయన మాట్లాడారు. దొంగ మిగతా 7లో

## డిజిలాకర్‌లో మార్పులకు శ్రీకారం



- ఆధార్ అడ్రస్ మారితే అన్నింట్లోనూ మార్పు..
- డిజిలాకర్‌లో మార్పులపై కేంద్రం ఆలోచన

న్యూఢిల్లీ,మార్చి 23 : ఆధార్‌లో చిరునామాను మారిస్తే అన్ని పత్రాల్లోనూ ఆటోమేటిక్‌గా మారి పోయే వెసులుబాటును మిగతా 7లో

## విరాళాలు లేకుండా పార్టీని నడపలేం

- ఎన్నికల బాండ్లపై నితిన్ గడ్కరీ వ్యాఖ్యలు



అహ్మదాబాద్,మార్చి 23 : లోక్‌సభ ఎన్నికల ముందు ఎన్నికల బాండ్ల వ్యవహారం తీవ్ర చర్చనీ యాంశమైంది. ఈ పథకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో కేంద్రంపై విపక్షాలు విమ ర్శలు గుప్పిస్తున్నాయి. ఈ పరిణామాల వేళ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా దీనిపై స్పం దించారు. మంచి ఉద్దేశంతోనే మిగతా 7లో





## ఢిల్లీలో రౌడీయిజం మొదలయ్యింది..

- కేంద్రం తీరుపై ఆప్ నేతల ఆగ్రహం
- పార్టీ ఆఫీసులోకి వెళ్లనివ్వడం లేదు: 'ఆప్' నేతలు
- ప్రజల్లోకి వెళ్లేందుకు అడ్డుకోవడం సరికాదు..
- ఢిల్లీలో శాంతి భద్రతలు అమల్లో లేవు..

న్యూఢిల్లీ,మార్చి23 : లిక్కర్ స్కామ్‌లో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ తర్వాత ఆప్ నేతల నిర సనలు మిన్నంటాయి. కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధాని మోదీ లక్ష్యంగా ఆప్ నేతలు తీవ్రస్థాయిలో విరుచు కుపడుతున్నారు. ఆప్ మంత్రులను అధికార నివాసాల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆ పార్టీ నేత సౌరభ్ భరద్వాజ్ ధ్వజ మెత్తారు. లోక్ సభ ఎన్నికల వేళ మిగతా 7లో

## అరెస్ట్,కస్టడీపై హైకోర్టుకు కేజ్రీవాల్



- హైకోర్టును ఆశ్రయించిన కేజ్రీవాల్..
- ఎమర్జెన్సీ విచారణకు విజ్ఞప్తి
- రిమాండ్‌ను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్

న్యూఢిల్లీ,మార్చి 23 : ఢిల్లీ మద్యం కుంభ కోణంలో అరెస్టైన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తాజాగా హైకోర్టును ఆశ్రయించారు. అరెస్ట్, ఈడీ విధించిన మిగతా 7లో

## మేమంతా సిద్ధం సభలు విజయవంతం చేద్దాం

- 27న మేమంతా సిద్ధం పేరుతో జగన్ బస్సు యాత్ర
- ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2, 3, తేదీల్లో బస్సు యాత్ర
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడి..



తిరుపతి,మార్చి 23 (ఆంధ్రపత్రిక): ఈ నెల 27న మేమంతా సిద్ధం పేరుతో సీఎం జగన్ బస్సు యాత్ర ప్రారంభమవుతుందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వచ్చే నెల 2, 3, తేదీల్లో బస్సు యాత్ర ప్రారంభమవుతుందని వెల్లడించారు. మూడో తేదీ సాయంత్రం తిరుపతి పార్లమెంట్ పరిధిలో బస్సు యాత్ర ప్రారంభమవుతుందని, మిగతా 7లో



## భారీ ప్రచారానికి కాంగ్రెస్ నిర్ణయం..

- అచ్చొచ్చిన తుక్కుగూడలో బహిరంగ సభ
- తుక్కుగూడలో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల
- ప్రచార సభకు రానున్న రాహుల్ గాంధీ
- భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు కాంగ్రెస్ నేతలు కసరత్తు

7లో

## వాస్తవాలు మాట్లాడాలి



- విశాఖ డ్రగ్స్ వ్యవహారంలో...
- వైసిపి తన పేరు ప్రస్తావించడం దారుణం
- వైకాపా నేతలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- ఈసిని కలిసి ఫిర్యాదు చేసిన ఎంపి శ్రీకృష్ణదేవరాయలు

అమరావతి,మార్చి 23 (ఆంధ్రపత్రిక): విశాఖ డ్రగ్స్ వ్యవహారంపై వైకాపా అధికారిక ఎక్స్ (ట్విటర్) ఖాతాలో తన పేరుపై ట్వీట్ చేయడాన్ని నరసరావుపేట ఎంపీ లావు మిగతా 7లో

## డ్రగ్స్‌పై పారదర్శక విచారణ జరగాలి..

- అన్నపూర్ణ లాంటి ఏపి డ్రగ్స్‌కు అడ్డా..
- గత పదేళ్లలో ఉడ్తా ఆంధ్రప్రదేశ్‌గా మార్పు
- కేంద్ర, రాష్ట్రాల్ల నిఘా వ్యవస్థ సాయం లేకుండా వేల కోట్ల డ్రగ్స్ తీరానికి ఎలా చేరుతాయి?
- డ్రగ్స్ మాఫియాతో లింకులు లేకుంటే ఇది సాధ్యమయ్యే పనేనా?
- పిసిసి చీఫ్ షర్మిల ఘాటు విమర్శలు



అమరావతి,మార్చి 23 (ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్ అంటే దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణ.. ఇప్పుడు యువతకు మత్తు సరఫరా చేసే డ్రగ్స్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చారని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి, హెరా యిన్, కొకైన్ ఏది కావాలన్నా దొరికే ఉడ్తా ఆంధ్ర ప్రదేశ్‌గా మారిందని మిగతా 7లో

## కవితకు కస్టడీ పొడిగింపు



- విచారణకు సహకరించని ఎమ్మెల్సీ కవిత..
- రౌస్ అవెన్యూ కోర్టుకు వివరించిన ఈడి
- కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరుపర్చిన ఈడి
- ఐదు రోజుల కస్టడీ కోరగా మూడు రోజులకు అనుమతి

న్యూఢిల్లీ,మార్చి 23 : ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కస్టడీని కోర్టు మరో మూడ్రోజులు మిగతా 7లో

## కాంగ్రెస్‌కు మరో ఎదురుదెబ్బ



- బిజెపిలో చేరిన ఆరుగురు మాజీ ఎమ్మెల్యేలు
- వేడెక్కుతున్న హిమాచల్‌ప్రదేశ్ రాజకీయాలు
- సీఎం నియంతలా మారి ప్రజలను అవమానిస్తున్నారు..
- ఎమ్మెల్యేల మాట వినడం లేదు..మాజీ ఎమ్మెల్యేలు ఆరోపణ
- హిమాచల్ ప్రభుత్వం వెంటిలేటర్‌పై ఉందని ఎద్దేవా..

న్యూఢిల్లీ,మార్చి 23 : రాజ్యసభలో ఎన్నికల్లో క్రాస్ ఓటు వేసిన ఆరుగురు కాంగ్రెస్ మాజీ ఎమ్మె ల్యేలు శనివారం బీజేపీలో చేరారు. వీరితో పాటు ముగ్గురు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు కూడా కేంద్రమంత్రి అనురాగ్‌సింగ్ ఠాగూర్ సమక్షంలో కాషాయం కండువా మిగతా 7లో



ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

# ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# పుష్టి..

" ఉన్నది పుష్టి మానవులకో యదు భూషణ.. ఆలజాతికిన్ తిన్నది పుష్టి.. " అన్నారు తిరుపతి వెంకటకవులు ఓ పద్యనాటకంలో. మానవుడికి చేతిలో,వంట్లో,ఇంట్లో ఉన్నదే పుష్టికిందకు వస్తుంది.జంతువులకు అప్పటికప్పుడు తిన్నదే పుష్టి. కాబట్టి మానవుడు పుష్టిని సుష్టుగా సంపాయించుకొని ఉండాలన్నది సారాంశం."ధాతు పుష్టి - వీర్యవృద్ధి సమృద్ధిగా ఉండాలి" అని చెళ్ళపిళ్ల వెంకటశాస్త్రి పదే పదే చెబుతుండేవాడు.తగ్గిపోతున్న సంతాన ఉత్పత్తిని చూస్తుంటే.. ఇవన్నీ గుర్తుకు రాక మానవు. ఇక అసలు విషయానికి వద్దాం.జనాభాలో ఒకటవ స్థానంలో ఉన్న చైనాకు మనం దాదాపుగా సమానంగా వచ్చేశాం. త్వరలో ఆ దేశాన్ని కూడా అధిగమించి,మొదటి స్థానానికి భారత్ చేరుకుంటుందని కొన్నాళ్ళుగా సర్వేలు చెబుతున్నాయి.ఇది ఇలా ఉండగా, జనాభా తగ్గుముఖం పడుతోందనే వార్తలు కొత్త ఆలోచనలను రేకెత్తిస్తున్నాయి.ప్రపంచ మార్కెట్ పరంగా,భారతదేశం అతి పెద్దది.అందుకనే అమెరికా,చైనా వంటి అగ్రదేశాల కళ్ళన్నీ మన పైనే ఉన్నాయి. మానవవనరులసేవా రంగంలో భారతీయుల స్థానం విశిష్టమైనది. సమాచార సాంకేతిక రంగాల్లోనూ మనదే పై చేయి.ప్రగతి ప్రయాణంలో చైనాతో పోల్చుకుంటే మనం చాలా వెనుకబడి వున్నాం. జనాభాతో పాటు ఆర్థికంగానూ బలమైనదిగా ఎదిగి,ఉత్పాదకత, పనిసంస్కృతిలోనూచైనా ముందంజలో ఉంది.జాతి ఎదుగుదలలో,దేశ ప్రగతిలో మనిషి పాత్ర చాలా గొప్పది.అష్ట ఐశ్వర్యాలలో సంతానం కూడా ఒకటిగా భారతీయులు విశ్వసిస్తారు.అందుకే ఒకప్పుడు ఎక్కువ మందికి జన్మనివ్వడంపై మక్కువ చూపించేవారు.క్రమంగా ఈ అభిప్రాయం మారుతూ వచ్చింది.ఆర్థిక పరిస్థితులు, ఆరోగ్యం దృష్ట్యా సంతానోత్పత్తిని తగ్గించుకుంటూ వస్తున్నారు. ముగ్గురు లేదా ఇద్దరు,ఇద్దరు లేదా ఒక్కరూ అని మొదలై,చివరికి ఒక్కరే ముద్దు అనే ప్రచారాన్ని ప్రభుత్వమే చేపట్టింది.'చిన్న కుటుంబం చింతలు లేని కుటుంబం'.. అనే భావన ప్రజల్లో బలంగా పెరిగింది.ఈ క్రమంలో,2019-2021లోసగటు భారతీయ మహిళఇద్దరు పిల్లలకు జన్మనిచ్చింది.దేశ సంతానోత్పత్తి రేటులోఇప్పటి వరకూ నమోదైనఅత్యల్ప స్థాయి ఇదే.2015-16లో 2.2శాతంగా ఉండేది.1998-99లోఈ రేటు 3.2గా ఉండేది.అంటే? భారతీయ మహిళసగటున ముగ్గురికి జన్మనిచ్చేది.బీహార్,ఝూర?ండ్,ఉత్తరప్రదేశ్,మేఘాలయ,మణిపూర్ తప్ప మిగిలిన రాష్ట్రాలన్నింటిలో సంతానోత్పత్తి సగటు కంటే కూడా తక్కువగా నమోదవుతోంది.కుటుంబ నియంత్రణ సాధనాల వాడకం కూడా పెరుగుతూ వస్తోంది. గతంలో 54 శాతం ఉండేది. ప్రస్తుతం 67 శాతాన్ని దాటిపోయింది.సంతానోత్పత్తి తగ్గుముఖం పట్టడానికి అనేక కారణాలు కనిపిస్తున్నాయనిసామాజిక శాస్త్రవేత్తలు వ్యాఖ్యానిస్తున్నారు.ఆర్థిక పరిస్థితులు,శారీరక దృఢత్వం తగ్గుతూ రావడం,లేటు వయస్సు పెళ్లిళ్లు,సౌందర్యం /గ్లామర్ తగ్గుతుందనే భయం,ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కనుమరుగై పోవడం మొదలైనవి ప్రభావాన్ని చూపిస్తున్నాయి.బాల్య వివాహాలను వ్యతిరేకిస్తూ మన సంఘ సంస్కర్తలు ఎందరో ఎన్నో ఉద్యమాలు చేపట్టారు.ఆ దురాచారాన్ని దూరం చేయడానికి ఎంతో కృషి చేశారు.కానీ అది పూర్తిగా కనుమరుగు కాలేదు.ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.దేశంలో ప్రతి నలుగురు ఆడపిల్లల్లో ఒకరికి 18 ఏళ్ళు నిండకుండానే పెళ్లిళ్లు జరుగుతున్నాయని తాజా సర్వేలు చెబుతున్నాయి.వివాహ బంధాలు,ప్రేమ పెళ్లిళ్లు కూడా కలకాలం నిలవడం లేదు.సంతానోత్పత్తి తగ్గుముఖం పట్టడానికి ఇవన్నీ ప్రభావాన్ని చూపిస్తున్నాయి.1950 ప్రాంతంలో,భారతీయ మహిళ సగటున ఆరుగురికి (5.9) జన్మనిచ్చేది.జనాభా పెరుగుదల వల్లపోటీ పెరగడం,సదుపాయాలు తగ్గిపోవడం,వనరుల కొరత,అధిక ధరలు, డిమాండ్ -సప్లైమధ్య భారీ వ్యత్యాసం మొదలైన దుష్ఫలితాలు ఏర్పడుతున్నాయి.మహిళలలో అక్షరాస్యత పెరగడం తద్వారా ఉద్యోగాలు చేసేవారి సంఖ్య కూడా పెరుగుతూ వస్తోంది. సంతానోత్పత్తి తగ్గుముఖం పట్టడంలో ఈ అంశాలు కూడా ముఖ్య భూమిక పోషిస్తున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు.మానవ వనరుల సద్వినియోగం జరగకుండా,కేవలం జనాభా పెరగడం వల్ల కలిగే ప్రయోజనం సూన్యం. పేదరికాన్ని తగ్గించాలన్నా,అభివృద్ధిని సాధించాలన్నా,జనాభా ఉత్పత్తిలో సమతుల్యతను సాధించడమే శ్రేయస్కరం.

# ప్రాణాంతకమైనా..నివారణ సాధ్యమే

క్షయ వ్యాధి (ట్యూబర్ క్యూలోసిస్ ) ఒక అంటువ్యాధి. భారత దేశంలో దీర్ఘకాలిక రోగాలలో క్షయ వ్యాధి కూడా ప్రధానమైనదిగా గుర్తించడం జరిగింది. కరోనా, సార్స్, స్వైన్‌ఫ్లూ, క్షయ ఇవన్నీ శ్వాసకోశ సంబంధ అంటువ్యాధులే. అయితే కరోనా, సార్స్, స్వైన్‌ఫ్లూ లాంటి వ్యాధులు ఒకేసారి విరుచుకు పడితే, క్షయ మాత్రం నిశ్శబ్ధంగా విజృంభించి మట్టుబెడుతుంది. ఎయిడ్స్ తర్వాత ఎక్కువ మందిని బలిగొంటున్న వ్యాధి ఈ క్షయ వ్యాధేనని ఇటీవల అధ్యయనాల ద్వారా అవగతమవుతోంది. మనదేశంతోపాటు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ఈ క్షయ వ్యాధి భారిన ప్రపంచవ్యాప్తంగా ఏటా కోటి మంది పడుతుండగా, వీరిలో 16 లక్షల మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా 30 శాతం జనాభా ఈ మహమ్మారి బారినపడుతున్నారు. వీరిలో ఎక్కువ మంది భారత్‌లోనే ఉండడం గమనార్హం. 2023 నాటికి ప్రపంచవ్యాప్తంగా నాలుగున్నర కోట్ల మంది క్షయరోగులు ఉన్నారని ఒక అంచనా.అలాగే, హెచ్ఐవి రోగుల మరణాలకు టిబి ఒక కారణంగా మారుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. . మనదేశంలో 25 లక్షల హెచ్ఐవి బాధితుల్లో 18 లక్షల మంది క్షయరోగులున్నట్లుగా ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు చెబుతున్నాయి.2030 నాటికి ప్రపంచంలో క్షయలేకుండా చేయడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ సంకల్పిస్తుండగా దానికి ఐదు సంవత్సరాలు ముందుగానే 2025 నాటికి మనదేశంలో క్షయవ్యాధిని నిర్మూలించాలని కేంద్రం లక్ష్యంగా నిర్దేశించింది. మైక్రో బాక్టీరియామ్ ట్యూబర్ క్యులోసిస్ అనే బాక్టీరియా ఈ క్షయ వ్యాధిని కలిగిస్తుంది. డాక్టర్ రాబర్ట్‌కోచ్ క్షయవ్యాధికారక బాక్టీరియాను 1882 మార్చి 24న కనుగొన్నందున, ఆ రోజున ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినంగా జరుపుకుంటున్నాం. మనదేశంతోపాటు ప్రపంచమంతటా చాపకింద నీరులా విస్తరిస్తున్న ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండడమే కాదు, అది రాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.దీర్ఘకాలంగా ఉండే దగ్గు, రాత్రిపూట జ్వరం, చెమటలు పట్టడం, శ్వాసించడంలో ఇబ్బందులు, ఛాతినొప్పి, ఆకలి తగ్గటం, బరువు తగ్గడం మొదలైన లక్షణాల ద్వారా ఈ వ్యాధిని ప్రాథమికంగా గుర్తించవచ్చు. అలాగే, ఛాతీ ఎక్సరే, పరీక్షల ద్వారా నిర్ధారించవచ్చు. ఊపిరితిత్తులకు కాకుండా ఇతర అవయవాలకు సోకిన క్షయను గుర్తించడానికి సి.టిస్కాన్ ఎమ్ఆర్ఐ స్కాన్ లాంటి పరీక్షలు ఉపకరిస్తాయి. రెండు వారాలకు మించి దగ్గు వేధిస్తుంటే వెంటనే దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి వెళ్లి తెమడ పరీక్ష చేయించుకోవాలి. ఎందుకంటే దీర్ఘకాలిక దగ్గు క్షయ లక్షణం కావొచ్చు. క్షయ లక్షణాలు చూస్తే



రెండు వారాలకుమించి దగ్గు, సాయంత్రంవేళ జ్వరం రావడం, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉంటాయి. క్షయ వస్తే ఇక దగ్గు ఆగదు. కంటిన్యూగా వస్తూనే ఉంటుంది.ప్రపంచ దేశాలతో పోలిస్తే మన దేశంలోనే ఈ వ్యాది గ్రస్తులు ఎక్కువ. నిరక్షరాస్యత, పౌష్టికాహారలోపం, పేదరికం, వ్యాధి గురించి అవగాహన లేకపోవడం తదితర కారణాలతో ఈ వ్యాధి విజృంభిస్తున్నది.అలాగే, పొగ త్రాగేవారిలో, మద్యపానం, అధికంగా చేసే వారిలో పాన్‌పరాగ్, గుట్కా, మత్తుపదార్థాలు వాడేవారు ఎక్కువగా ఈ క్షయ వ్యాధి బారిన పడుతున్నారు. నేటికీ ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో ఈ వ్యాధితో బాధపడుతున్న వారు లక్షలాదిగా ఉన్నారు. ప్రపంచ జనాభాలో మూడింట ఒక వంతు మంది (సుమారు 2 బిలియన్ల మంది) ఇప్పటికీ క్షయవ్యాధితో బాధపడుతున్నారని నివేదికలు చెబుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా విజృంభిస్తున్న ఈ వ్యాధిని నివారించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ ఏటికాయేడు కొత్త కార్యక్రమాలు చేస్తూనే ఉంది. 2024 సంవత్సరానికి గాను "అవును! మేము టీబీని అంతం చేయగలం" అనే నినాదంతో క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. క్షయ అనేది ఒక అంటు వ్యాధి, దీనిని మందులతో సులభంగా నయం చేయవచ్చు. అయితే, వ్యాధి గురించి అవగాహన లేకపోవడం వల్ల దానిని గుర్తించడానికి ఎక్కువ కాలం పట్టి వ్యాధి తీవ్రతగా కారణమవుతోంది. అయినప్పటికీ సరైన అవగాహనతో ముందుకి వెళితే ఈ వ్యాధిని సమూలంగా నిర్మూలించవచ్చు. అయితే అందుకనుగుణంగా నేడు పరిస్థితులు లేవు. ముఖ్యంగా బహిరంగంగా పొగతాగరాదన్న నిబంధన ఎక్కడా అమలు జరగడం లేదు. సరైన మోతాదులో మందులు వాడకపోయినా, మధ్యలో మందులు మానివేసినా ఈ వ్యాధి లొంగని మొండి వ్యాధిలా మారుతుంది.అలాగే, ఔషధాల కొరత కూడా వ్యాధి విజృంభించడానికి మరో కారణంగా ఉంది. ఔషధాల కొరత కారణంగా ప్రపంచంలోని అనేక దేశాలలో ఈ వ్యాధి నిర్మూనకు మందులు వాడడం లేదు. ఫలితంగా ఈ వ్యాధి మరింత వ్యాపిస్తుంది. ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకుంటున్నా, ఆశించినంతగా ఫలితాలు రావటం లేదు. దీనికి ప్రధాన కారణం చిత్తశుద్ధి లోపించడమే. ముఖ్యంగా ఈ వ్యాధి నిర్మూలనకు కేటాయించే నిధులు సక్రమంగా పారదర్శకంగా ఖర్చయ్యేలా చూడాలి. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలి. క్షయవ్యాధి నిర్ధారణ, నిర్మూలన కార్యక్రమాలు విస్తృతంగా ఏర్పాటు చేయాలి. మొబైల్ లాబ్స్ ద్వారా మారుమూల ప్రాంతాల్లో రోగనిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి.రోగ నివారణలో మన పొరుగు దేశాలు కొన్ని పురోగతి సాధిస్తుండగా మన వెనుకబాటుకు కారణాలను నిజాయితీగా గుర్తించాలి. టిబి నివారణలో రాష్ట్రాల మధ్య మంచి పోటీ వాతావరణం ఏర్పడాలి. సిబ్బందిలో జవాబుదారీతనం పెంచడంతోపాటు వ్యాధి ఉన్న ప్రతి ఒక్కరినీ గుర్తించి నివారణ చర్యలు సమగ్రంగా చేపట్టాలి. క్షయ వ్యాధి బాధిత కుటుంబాలకు కేంద్రం అందిస్తున్న సాయాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. పసిపిల్లల్లో క్షయవ్యాధి రాకుండా బిసిజి టీకా వేయించాలి. అలాగే, ఈ వ్యాధి గురించి సమాజాన్ని మరింత చైతన్యం చేయాల్సిన అవసరం ఉంది. పోలియోలాగా క్షయను కూడా సమూలంగా నిర్మూలించడానికి ప్రభుత్వంతోపాటు యావత్ సమాజం కంకణబద్ధులు కావాలి. వీటితో పాటు వ్యాధి రాకుండా మనం మంచి ఆహారం తీసుకోవాలి. స్పైసీ (మసాలా) ఫుడ్ తగ్గించాలి. దగ్గు, జలుబు, జ్వరం లాంటి వాటిని వీలైనంత త్వరగా తగ్గించుకోవాలి. రెండు వారాల కంటే ఎక్కువ రోజులు పొడి దగ్గు వస్తూ ఉంటే, వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. క్షయ వచ్చిన రోగులు దీర్ఘ కాలం పాటు మందులు వాడాలి. మధ్యలో మానేస్తే ప్రమాదం కనుక ఈ వ్యాధి పూర్తిగా నిర్మూలన అయ్యేవరకు మందులు వాడాలి. ఎంతో ప్రమాదకరమైన క్షయ(టీబీ)ని ముందుగా గుర్తిస్తే నివారణ సాధ్యమేనని క్షయ నివారణాధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం అందిస్తున్న మందులు సకాలంలో వాడితే క్షయ తప్పక నయమవుతుంది. దీనిని గుర్తించి , వ్యాధి సోకిన వారంతా జాగ్రత్తలు పాటిస్తూ, మందులు వాడితే ఈ వ్యాధి నుంచి తప్పించుకోవచ్చు. అలాగే ఈ వ్యాధి పట్ల ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్గించే కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం కూడా ఉంది.

దాసరి దుర్గా ప్రసాద్

# బహుభాషా కోవిదుడు ఇలపావులూరి పాండురంగారావు

జన్మించిన గ్రామంలోని బడిలోనే గణిత ఉపాధ్యాయునిగా ఉద్యోగ జీవితం ప్రారంభించారు. హిందీ భాషలో డాక్టరేట్ అందుకున్న మొట్టమొదటి తెలుగువానిగా చరిత్రలో నిలిచారు. సంస్కృతం, హిందీ, బెంగాలీ లాంటి భాషలను ఔపోసన పట్టారు. 'జ్ఞానపీఠ్ అవార్డ్' సంస్థకు డైరెక్టరుగా పనిచేశారు. ఇతర భాషల నుంచి తెలుగులోకి, తెలుగు నుంచి ఇతర భాషలలోకి పుస్తకాలను అనువదించారు. వందకు పైగా పుస్తకాలు రచించిన మహనీయునిగా చరిత్రలో నిలిచారు ఇలపావులూరి పాండురంగారావు.ఇలపావులూరి పాండురంగారావు 1930 మార్చి 15న జన్మించారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలంలోని ఇలపావులూరు వీరి జన్మస్థలం. తల్లి సరస్వతి, తండ్రి వెంకట సుబ్బయ్య. ప్రాథమిక విద్యను జన్మస్థలంలో పూర్తి చేసిన పాండురంగారావు, హైస్కూలు విద్యను ఒంగోలులో పూర్తి చేశారు. అటు తర్వాత బి.ఇడి. చదివి, ఇలపావులూరులోనే గణిత ఉపాధ్యాయునిగా బాధ్యతలు చేపట్టారు. ఉపాధ్యాయునిగా గురుతర బాధ్యతలు నిర్వహిస్తూనే హిందీ భాష వైపు దృష్టి మళ్ళించారు. నాగపూర్ విశ్వవిద్యాలయంలో హిందీలో యం.ఎ. చేశారు. అక్కడే 1957లో హిందీలో పి.హెచ్.డి. పూర్తి చేసిన తొలి తెలుగువానిగా చరిత్రలో నిలిచారు. అటు తర్వాత రాజమండ్రి కళాశాలలో హిందీ లెక్చరరుగా బాధ్యతలు చేపట్టారు. అటు తర్వాత హైదరాబాదులోని రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులో చేరి, ప్రాంతీయ హిందీ విద్యాధికారిగా బాధ్యతలు నిర్వర్తించారు. అటు తర్వాత కేంద్ర ప్రభుత్వం అధీనంలోని హిందీ టీచింగ్ స్కీములో చేరారు. కలకత్తా హిందీ ప్రాంతీయాధికారిగా బాధ్యతలు నిర్వర్తించారు. యు.పి.యస్.పి. భాషా నిర్దేశకులు (డైరెక్టర్ ఆఫ్ లాంగ్వేజెస్)గా దీర్ఘకాలం సేవలందించారు. కలకత్తాలోని భారతీయ భాషా పరిషత్ డైరెక్టరుగా కొనసాగారు. 'భారతీయ జ్ఞానపీఠ్ అవార్డ్' సంస్థకు డైరెక్టరుగా కొనసాగారు.సుదీర్ఘకాలం ఇతర ప్రాంతాల్లోనే ఉద్యోగ బాధ్యతలు నిర్వహించటం వల్ల ఇతర భాషల్లో కూడా మంచి పట్టు సంపాయించారు. సంస్కృతం, హిందీ, బెంగాలీ, మలయాళం భాషల్లో ప్రావీణ్యం సముపార్జించుకున్నారు. ఆయా భాషల్లో పుస్తకాలు కూడా రాశారు. ఆయా భాషలలోని మంచి పుస్తకాలను తెలుగులోకి అనువదించారు. ప్రముఖ మళయాళ



రచయిత తక్కలి శివశంకర్ పిళ్లే రాసిన 'ఎనిస్పాదికళ్' అనే నవలను 'మెట్టుకు పై మెట్టు' అనే పేరున అనువదించారు. దీనికి కేంద్ర సాహిత్య పురస్కారం అందుకున్నారు. రంగనాయకమ్మ తెలుగులో రాసిన 'పేకమేడలు' నవలను నేషనల్ బుక్ ట్రస్ట్ వారి కోసం హిందీలోకి అనువదించి ఇచ్చారు. ప్రముఖ హిందీ కవి జయశంకర్ ప్రసాద్ రచించిన 'కేమాయని' గ్రంథాన్ని తెలుగులోకి అనువదించారు. సంస్కృతం నుండి 'ఈష్', 'కేన', 'మాండూక్య', 'ఐతరేయ', కండోపనిషత్తు'లను తెలుగు గేయాలుగా మలచి అభిమానులకు అందించారు. హిందీ నుండి కేమాయని, చిదంబర, కన్నీరు లాంటి వాటిని తెలుగులోకి తర్జుమా చేసి తెలుగు పాఠకులకు అందించారు. 'ఇహం-పరం' అనే కఠోపనిషత్తును తెలుగులోకి కావ్యానువాదం చేశారు. 'శ్రీవిష్ణు సహస్రనామం' వ్యాఖ్యానం కూడా చేశారు. 'బాబా ఫరీఫ్' పేరున సూక్తులు అందించిన పాండురంగారావు 'అనుదిన రామాయణము', 'ఆది అనాది', 'సహస్రధార', 'శ్రీ సహస్రిక', 'ఆత్మానందలహరి', 'తులసీమంజరి', 'మీరా మాధురి', 'ఉపనిషత్సుధ' లాంటివి కూడా అందించారు. ఇవేకాక హిందీ, ఆంగ్ల భాషా గ్రంథాలు కూడా అందించి గొప్ప అనువాదకునిగా కీర్తింపబడ్డారు. వారి రచనలు 100కు పైగా వుంటాయని ప్రతీతి. బాధ్యత గల ఉద్యోగంలో కొనసాగుతూ ఇన్ని రచనలు చేయటం విశేషించదగ్గ విషయం. "భారతీయ సాహిత్య పరమార్థం తెలిసిన వాడు, భారతీయ సంగీత, సాహిత్య మకరందం గ్రోలినవాడు, భారతీయ తాత్త్వికత రహస్య మెరిగినవాడు, శబ్దశాస్త్ర పారంగతుడు, కవితా రసాస్వాదనలోలుడు, పోతనను, త్యాగయ్యను మనసారా ప్రేమించినవాడు, విశ్వకథను, గురజాడను ఏకరీతిని సంభావించినవాడు ఇలపావులూరి" అంటూ చంద్రశేఖరరెడ్డి అనే రచయిత ప్రశంసించారు. అటు సంస్కృత కవులను, ఇటు తెలుగు కవులను, అటు హిందీ కవులను, ఇటు తమిళ కవులను ఆస్వాదించి భారతీయ సాహిత్యంలోని భారతీయతను పరిపూర్ణంగా అవగాహన చేసుకున్న మనస్వి ఇలపావులూరి. "పండితుడు, కవి, అనువాదకుడు, విమర్శకుడు, వ్యాఖ్యాత, తత్త్వవేత్త. తన ప్రసంగాలతో కలకత్తా ప్రజలను ఉర్రూతలూగించారు. ఆయన కలం ఎంత కమనీయమో, వారి గళం అంత మధురం. వారి అర్థాన్వేషణలో నూతనార్థ రుచులు ప్రవేశిస్తాయి. వారి వ్యాఖ్య విద్వత్పూర్ణం, విదగ్దతా పూర్ణం. వ్యాఖ్యలో ఆయన హృదయంలోని భక్తి విమల కాంతులతో ప్రకాశితమవుతుంది. వేద, ఉపనిషత్, గీత, మహాభారత, రామాయణ, భాగవతాది పురాణాలనే గాక, పోతన, త్యాగయ్య, కబీర్, తులసీదాస్, సూర్ దాస్, జయదేవులను సైతం జ్ఞప్తికి తెస్తారు ఇలపావులూరి" అంటూ ప్రశంసల వర్షం కురిపించారు చంద్రశేఖరరెడ్డి. సామాన్య కుటుంబంలో జన్మించి, సాధారణ ఉద్యోగాల్లో కొనసాగి ఉన్నతుడిగా నిలిచిన ఇలపావులూరి యు.పి.యస్.పి. విద్యార్థులకు మహోపకారం చేశారు. యు.పి.యస్.పి. పరీక్షలు ప్రాంతీయ భాషలో నిర్వహించేందుకు చేసిన చట్టం రూపకల్పనలో ఆయనే ప్రధాన పాత్రధారి, సూత్రధారి కూడా.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి 1966లోనే ఉత్తమ అనువాదక పురస్కారం అందుకున్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కారం అందుకున్నారు. సనాతన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ వారి విశిష్ట పురస్కారం 2003లో అందుకున్నారు. ఢిల్లీలోని ఆంధ్ర అసోసియేషన్ వారి పురస్కారం దక్కించుకున్నారు. పదవీవిరమణ అనంతరం కూడా కలం కదిలిస్తూ రచనలందించిన పాండురంగారావు 20 11 డిసెంబరు 25న స్వర్గస్తులయ్యారు.

దాసరి ఆళ్వారస్వామి

# ధరల అదుపులో నేతల విఫలం !

ఓ వైపు రోజురోజుకూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. బియ్యం ధరలను నియంత్రించే వారు లేకుండా పోయారు. క్రమంగా మళ్లీ వంటనూనెల ధరలు పెరుగుతున్నాయి. ఉల్లిపాయల ధరలు రిటైల్‌లో 30 నుంచి 40 వరకు పలుకుతున్నాయి. శక్కర, పప్పుల ధరలు కూడా సామాన్యలకు అందకుండా పోతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకం వల్ల ధరలు అదుపు కావడం లేదు. ధరలను అదుపుచేసే వ్యవస్థ తమ చేతుల్లో లేదన్న రీతిలో ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. గృహనిర్మాణ రంగం సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. దీనిని అదుపు చేసేలా స్టీల్, సిమెంట్ ఇతర గృహనిర్మాణ రంగ వస్తువుల ధరలను అదుపు చేయలేక పోతున్నారు. ప్రజలు ఎన్నికల సమయంలో ఈ అంశాలను ఎజెండా చేసుకుని నేతలను నిలదీయాల్సిన అవసరంఉంది. నేతల మాటల ప్రలోభాలకు, డబ్బులకు లొంగితే వారు మనపై స్వారీ చేస్తారని తేలిపోయింది. అందువల్ల ఉచిత పథకాలకు లొంగరాదు. వారిచ్చే డబ్బులకు లొంగరాదు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో వాటిపై చర్చించాలి. ధరల నియంత్రణ ఎవరి చేతుల్లో ఉందో అడగాలి. ఎందుకు ధరలను నియంత్రించలేక పోతున్నారో ప్రశ్నించాలి. ఇప్పుడు పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచుతూ వచ్చింది. అచ్ఛేదిన్ పోయాయన్నట్లుగా కేంద్రం వ్యవహరిస్తోంది. అయితే ఎన్నికలకు ముందు గ్యాస్ ధరలను తగ్గించి మోడీ ఓట్లకు గాలం వేశారు. గత పదేళ్లలో వంటగ్యాస్ ధర తరచూ పెరగడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలను ఆందోళన పరుస్తున్నాయి. ఈ పెరుగుదలతో ఇక వంటింట్లోకి వెళ్లాలంటే గృహిణులు భయపడే పరిస్థితులు దాపురించాయి. గ్యాస్ పేలుతుందో ఏమో అని మహిళలు కలవరిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్ సబ్సిడీ ఇస్తున్నా అది కొందరికి మాత్రమే అందుతోంది. ఇంతటి భయంకర పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేవు. నిజానికి ధరలు తగ్గించడమెలా..ఖర్చులు తగ్గించుకోవడమెలా అన్నది పాలకులు ఆలోచన చేయడం లేదు. తమ ఖర్చులను పైసా కూడా తగ్గించుకోకుండా విలాసాలకు అలవాటు పడ్డ



పాలకులు ఉన్నంతకాలం గ్యాస్, పెట్రో ధరలు పెరుగుతూనే ఉంటాయి. ఏ మాత్రం భవిష్యత్ ఆలోచన లేని పాలకలు ప్రజలకు గుదిబండగా మారారు. ప్రజల నుంచి వసూలుల చేసిన పన్నులతో విలాసాలు చేస్తున్నారు. దర్పంగా కాలం వెళ్లదీస్తున్నారు. ముందుగా పాలకులు పెడుతున్న ఖర్చులపై చర్చ చేయాలి. ఈ ఎన్నికల సందర్భంగా ప్రజలు పాలకలు కర్చులపై చర్చించాలి. మనం కడుతున్న పన్నులతో వారు విమానాలు, ఎసి కార్లలో తిరుతూ పాలన చేస్తున్నారు. విదేశాలతో పోలిస్తే మన దేశంలో పాలకుల విలాసాలు చాలా ఎక్కువ. దీనికి ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాలి. అందుకే వ్యాపారులు ధరలు పెంచడం, పాలకలు చూసీ చూడనట్లుగా ఉండడం ..సామాన్యులపై ఇది మోయ లేని భారంగా మారింది. దీనికితోడు ఇప్పుడు సబ్సిడీ మొత్తంగా తగ్గించేశారు. రోజురోజుకూ నిత్యావసర సరుకులు, వంటనూనెల ధరలు ఆకాశాన్ని అంటుతుండగా.. మరోవైపు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల పేదప్రజలను బతకలేని స్థితికి చేర్చింది. మోడీ ఏ ముహూర్తానా అడుగు పెట్టాడో కానీ పెట్రో ధరలతో పాటు గ్యాస్ ధరలు పెరుగుదలకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. పెరిగిన పెట్రోల్ ధరలు, గ్యాస్ ధరల కారణంగా ఒక్కో కుటుంబంపై నెలకు కనీసం అదనంగా వేయి భారం పడనుంది. సామాన్యుల జీవితాలను గమనంలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కరెంట్ తదితర ఛార్జీలను పెంచి నడ్డి విరుస్తున్నారు. బెంగుళూరు లాంటి నగరాల్లో మంచినీటి కటకటలను ముందే గుర్తించడం లేదు. నీటి సమస్యలు రాకుండా ఓ పదేళ్ల ప్రణాళికలు రచించడం లేదు. పెరుగు తున్న ధరలతో ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. దీనికితోడు జిఎస్టీ పేరుతో చేస్తున్న పన్ను వసూళ్లు కూడా నడ్డి విరుస్తున్నాయి. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, నూనె ధరలు భగ్గుమంటుండగా ప్రభుత్వాలు ప్రజా సంక్షేమంను పట్టించుకోకుండా ధరలు పెంచి పెనుభారం మోపడం తగదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవల్సిందే. ప్రభుత్వాలు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. పాలకులు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. దుబారాను అదుపు చేయాలి. అప్పుడే దేశంలో ధరలను అదుపు చేయగలం అని గుర్తించాలి. దీనిపై ముందుగా ఎన్నికల్లో చర్చించాలి. పాలకుల జల్సా ఖర్చులపై, వారికి ఇస్తున్న టిఎ,డిఎలపై చర్చించాలి. ఆ దమ్ము పాలకులకు,ప్రతిపక్షాలకు ఉందా లేదా అన్నది చర్చించాలి. దేశంలో గత పదేళ్ల కాలం నాటి ధరలను బేరీజు వేసుకుని చర్చ చేయాలి. స్టీల్, సిమెంట్ ధరలు కూడా అదుపు లేకుండా పోయాయి. సామాన్యులకు గృహం అన్నది ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడ్డ విషయంగా మారింది. మధ్య తరగతి ప్రజలు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేకుండా చేశారు. పెరుగుతున్న నిర్మాణ రంగం వ్యయంతో పాటు రిజిస్ట్రేషన్, జిఎస్టీ ఛార్జీలు మోత మోగిస్తున్నాయి. హైదరాబాద్ లాంటి నగరాల్లో ఓ ఫ్లాట్ కొనుక్కోవడం కూడా దుర్లభంగా మారింది. రిజిస్ట్రేషన్, జిఎస్టీల ఛార్జీలే కనీసం 20 లక్ష వరకు చెల్లించాల్సి వస్తోంది. వీటిని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. కేవలం ఆదాయం పెరిగిందని చంకలు గుద్దుకుంటున్నాయి. ఎన్నికల ముందు తాయిలాలు ప్రకటించడం, తరవాత స్వారీ చేయడం అలవాటు చేసుకున్న నేతలను దూరం పెట్టి నిజాయితీగా పనిచేసే వారినే ఎన్నుకోవాలి.

### డా.లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు

# ఐఎస్ఓ గుర్తింపు




**మైలవరం, మార్చి 23: (ఆంధ్రపత్రిక)** : మైలవరంలోని డా.లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాటిస్తున్న అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను గుర్తిస్తూ కళాశాలకు ఐఎస్ఓ ధ్రువపత్రాలు ఇవ్వడం జరిగింది. కళాశాల నిర్వహణ వ్యవస్థకు సంబంధించి ఐఎస్ఓ 21001బీ2018, కళాశాలలో పర్యావరణ పరిరక్షణ వ్యవస్థ నిర్వహిస్తున్నందుకు ఐ ఎస్ ఓ 14001:2015, విద్యుత్ శక్తి వనరులను పొదుపుగా నిర్వహిస్తున్నందుకు ఐఎస్ఓ 50001:2018, మరియు నీటి వనరులు, వర్షపు నీరు పరిసరాల పరిశుభ్రతకు గాను గ్రీన్ అండ్ ఎన్విరాన్మెంట్ అవార్డును ప్రదానం చేశారు. కళాశాలలో ఐఎస్ ఓ మేనేజ్మెంట్ ఆడిట్ మరియు గ్రీన్ ఆడిట్ నిర్వహించిన హెచ్వైఎమ్ ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ సంస్థ కళాశాలలో గల సదుపాయాలను క్యాంపస్ నిర్వహణలో పాటిస్తున్న ప్రమాణాలను ప్రశంసించింది.ఆ సంస్థ అధినేత ఎ.శివయ్య మాట్లాడుతూ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాష్ట్రంలో ఉన్నత ప్రమాణాలను అందుకున్న కళాశాలలో ఒకటిగా కొనియాడారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇళ్ళ రవి మాట్లాడుతూ కళాశాల అభ్యున్నతికి నిరంతరం సహాయం అందజేస్తున్న డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డికి, సిపిడిసి సభ్యులకు,కళాశాల క్యాంపస్‌ను నిరంతరం పరిశుభ్రంగా ఉంచడంలోనూ ఉన్నత ప్రమాణాలను సాధించడంలోనూ కృషి చేస్తున్న కళాశాల అధ్యాపకులకు,ఆఫీసు సిబ్బందికి మరియు ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.గత నాలుగు సంవత్సరాలుగా ఐఎస్ఓ సర్టిఫికేషన్ సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు.

## గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



**నూజివీడు మార్చి 23 (ఆంధ్రపత్రిక) :** ఏపీ ఆర్ ఈఐ (ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ, గుంటూరులోనే కొరిటిపాడు కేంద్రంగా) గురు కులాల్లో ప్రవేశం పొందేందుకు దర ఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ముసునూరు పాఠశాల ప్రిన్సిపాల్ కొండబత్తుల ప్రవీణ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ మార్చి 31వ తేదీ లోపు గా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న బాల బాలికలు ఐదో తరగతిలో ప్రవేశం పొందేందుకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఏపీ . ఆర్. జెసి కళాశాలలో ప్రవేశం పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా ముసునూరు, నిమ్మకూరు, పులిగడ్డ, ఏలూరు జిల్లాలోని నాగిరెడ్డి గూడెం, అప్పలరాజు గూడెం పాఠశాలల్లో నిబంధన మేరకు ప్రవేశం పొందవచ్చు అన్నారు. వివరాల కొరకు సెల్ నెంబర్ 8712625032 కు సంప్రదించాలన్నారు. ఏప్రిల్ 25వ తేదీన ఐదో తరగతి విద్యార్థులకు జిల్లా కేంద్రాలలో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, ఇంటర్మీడియట్లో చేరే విద్యార్థులకు మధ్యాహ్నం 2. 30 నుంచి సాయంత్రం 5. గంటల వరకు నిర్వహించబడతాయని పేర్కొన్నారు.

### టిడిపి 48వ డివిజన్ సెక్రటరీగా

## పిళ్ళా వెంకన్న నియామకం



**విజయవాడ పశ్చిమ, మార్చి 23, (ఆంధ్రపత్రిక):** తెలుగుదేశం 48వ డివిజన్ సెక్రెటరీగా పిళ్ళా వెంకన్న నియమితులయ్యారు. ఈ సందర్భంగా 48వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పేరాబత్తుల రమణ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పిళ్ళా వెంకన్నను పలువురు తెలుగుదేశం నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా పేరాబత్తుల రమణ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు తామంతా సంసిద్ధంగా ఉన్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయాలని ప్రజలంతా ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పిళ్ళా అచ్యుతరావు, ఈది పార్వతి, దాసరి నాగమణి, వరికుప్పల విజయ్, పిళ్ళా బంగారయ్య, రాళ్లపూడి మాధవ, మద్దినేని చెంచయ్య, ఎస్.కె. నాగూర్, ముచ్చిపల్లి శ్రీను, పిళ్ళా సాయి, నెర్జి పోలయ్య, వీర్ల వెంకట రమణమ్మ ,రాయన రాజా, పేరా బత్తుల వీరకుమార్ తదితరులు పాల్గొని నూతన డివిజన్ సెక్రెటరీ పిళ్ళా వెంకన్నను అభినందించారు.

## మంచినీరు రెండు రోజులకు ఒకసారి సరఫరా

**మచిలీపట్నం మార్చి 23 (ఆంధ్రపత్రిక) ;** నగర ప్రజలకు యధావిధిగా ఈ నెల 25వ తేదీ సోమవారం త్రాగునీరు యధావిధిగా సరఫరా చేయబడును. తరకటూరు సమ్మర్ స్టోరేజీలో నీటి నిల్వలు అడుగంటి నందువల్ల తిరిగి వర్షాకాలము ప్రారంభమయ్యే వరకు ఈ నెల 25వ తేదీ తర్వాత 28వ తేదీ , ఆ ప్రకారం ప్రతి రెండు రోజులకు మంచినీటి సరఫరా కేవలం రెండు గంటలు మాత్రమే సరఫరా చేయబడును. నగర ప్రజలు కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే మంచినీరు వాడుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. తీవ్ర మంచినీటి ఎద్దడి దృష్ట్యా వేసవికాలం ఈ నిర్ణయము తీసుకోవడం జరిగిందన్నారు. తిరిగి నదుల నుండి కాలువలకు నీరు విడుదల అయ్యేవరకు ఇక నుండి ప్రతి రెండు రోజులకు ఒక్కసారి మాత్రమే నగర ప్రజలకు మంచినీరు సరఫరా చేయబడును అని నగరపాలక సంస్థ కమిషనర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ అసౌకర్యాన్ని నగర ప్రజలు సహృదయంతో అర్థం చేసుకొని నగరపాలక సంస్థకి సహకరించవలసిందిగా ఒక ప్రకటనలో కమీషనర్ తెలియజేశారు.

### బందరు డివిజన్లో పలు సమస్యాత్మక గ్రామాలలో

### కేంద్ర సాయుధ బలగాలతో

## పోలీసుల కవాతు..!




**మచిలీపట్నం మార్చి 23 (ఆంధ్రపత్రిక) ;** జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశాల మేరకు బందరు సబ్ డివిజన్ , మచిలీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల కోన, పల్లె తుమ్మలపాలెం, పోలాటితిప్ప గ్రామాలలో బందరు డి.ఎస్.పి మహమ్మద్ అబ్దుల్ సుభాన్ పర్యవేక్షణలో రూరల్ ఇన్స్పెక్టర్ నాగేంద్ర ప్రసాద్ గారి ఆధ్వర్యంలో, రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ చాణక్య, పద్మ సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది.ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు-2024 ను నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు. అలాగే గ్రామ పరిధిలో ఎలాంటి గొడవలు ,అల్లర్లు జరిగిన వెంటనే పోలీసు వారి దృష్టికి తీసుకురావచ్చని వివరాలు తెలిపిన వారి సమాచారం గోప్యంగా నిష్పక్షపాతంగా పారదర్శకమైన ఎన్నికలను నిర్వహించడానికి ప్రజలందరూ సహకరించాలని , ప్రజల్లో అవగాహన కల్పించారు.

# పశ్చిమ సీటు పవన్ ఇస్తారన్న నమ్మకం వుంది

### జనసేన పశ్చిమ ఇన్‌ఛార్జి పోతిన మహేష్




**విజయవాడ పశ్చిమ, మార్చి 23, (ఆంధ్రపత్రిక) :** పశ్చిమ సీటు కేటాయించాలని తమ పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేశానని, ఆయనపై నాకు నమ్మకం ఉందని జనసేన పశ్చిమ ఇన్‌ఛార్జి పోతిన మహేష్ చెప్పారు. శనివారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతు న్యాయం ధర్మం నావైపే ఉందన్నారు. రాజధానిలో అధికార వైసిపికి దడ పుట్టించానని, జనసేన పోరాటం వల్లే ఇక్కడ మంత్రిగా పనిచేసిన వ్యక్తిని నియోజకవర్గం మార్చారని మహేష్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీలో ఉండాలని ఆశపడుతున్నానని, తనకు పోటీచేసే అర్హత కూడా ఉందని అన్నారు. పార్టీ తరుపున ప్రజల కోసం నిలబడి సేవ చేయాలనే ఉద్దేశంతో పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ సీటు అడుగుతున్నానని అన్నారు. తనది దురాశ కాదని, కొంతమంది నాయకుల మాదిరి రాత్రికి రాత్రి ఇక్కడకు ఊడిపడలేదని అన్నారు. ఇక్కడే పుట్టానని, పెరిగానని, జనసేన జెండా పట్టుకుని నిలబడ్డానని, కలబడ్డానని అన్నారు. విజయవాడ నగరంలో జనసేన లేకుండా చేయాలని చేసిన వారినే ఇక్కడ లేకుండా చేసిన చరిత్ర తమకుందని అన్నారు. 2019 ఎన్నికల్లో గెలవకపోయినా ప్రజల తరుపున, వారి సమస్యలపైనా అలుపెరుగని పోరాటం చేశానని అన్నారు. ఇతర పార్టీ నాయకులు, సొంత పార్టీ నాయకులు ఇబ్బంది పెట్టినా ఒక్కరోజు కూడా విమర్శించలేదని, పదవిని బాధ్యతగా స్వీకరించానని అన్నారు. పార్టీ తరుపున అధికార ప్రతినిధిగా 350 డిబేట్లు, ప్రెస్‌మీట్‌లలో మాట్లాడానని, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేశానని, నగర కమిటీ, ఐటి, లీగల్సెల్ తదితర అన్ని కమిటీలూ వేశానని తెలిపారు. పవన్ కల్యాణ్ స్ఫూర్తితో కొత్త నాయకత్వాన్ని తీసుకొచ్చానని, వారికి పదవులు అందించానని అన్నారు. ఐదేళ్లలో 1650 రోజులకుపైగా రోడ్లమీదే ఉన్నానని, కరోనాలోనూ సేవలందించామని పేర్కొన్నారు. ఎదుటి వ్యక్తి ఎంతటివారైనా పార్టీ తరుపున ఎదుర్కొన్నానని పేర్కొన్నారు. పార్టీని బలోపేతం చేసేలా కృషి చేశానని చెప్పారు. కార్యకర్తలను జైళ్లలో పెట్టినా అండగా నిలబడ్డానని వివరించారు. పశ్చిమ నియోజకవర్గ ఇన్ఛార్జిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 15 డివిజన్లలో కార్పొరేట్ల స్థానాల్లో నిలబెట్టి మొదటిసారే 11 స్థానాల్లో బలమైన ఓట్లు సాధించి ప్రజల మద్దతు కూడగట్టానని అన్నారు. కోట్ల రూపాయల విలువైన సేవా కార్యక్రమాలు చేశానని అన్నారు. సాయం కోసం వస్తే చేతనైనా సాయం అందించానన్నారు. రాజధాని ప్రాంతంలో అధికారపార్టీ మదం అణిచింది కూడా జనసేన తరుపున పోతిన మహేష్ అన్నారు. ప్రతిసారీ ఇంట్లో నుండి బయటకు రాకుండా నిర్బంధించినా, పనికిమాలిన వ్యక్తులు కేసులు కట్టినా భరించానని చెప్పారు. సమావేశంలో పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

### కేశినేని చిన్ని విజయానికై 48వ డివిజన్‌లో

## పేరాబత్తుల రమణ



**విజయవాడ పశ్చిమ, మార్చి 23, (ఆంధ్రపత్రిక) :** రానున్న ఎన్నికల్లో విజయవాడ ఎంపీగా పోటీ చేస్తున్న తెలుగుదేశం అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం 48వ డివిజన్ లోని ప్రాంతాల్లో ఇంటింటికి తిరుగుతూ కేశినేని శివనాథ్ ను గెలిపించాలని, అలాగే తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పేరాబత్తుల రమణ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా చంద్రబాబు నాయుడుకి మాత్రమే ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజల జీవనం కష్టాలమయంగా మారిందని విమర్శించారు. రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని ఆయన చెప్పారు. తెలుగుదేశం నాయకులు బుద్ధ వెంకన్న, నాగుల్ మీరా ఆధ్వర్యంలో తామంతా తెలుగుదేశం కూటమి అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ కార్యదర్శి పిళ్ళా వెంకన్న,బూత్ కన్వీనర్లు మద్దినేని చెంచయ్య, పిళ్ళా బంగారయ్య, బోయళ్ళ కృష్ణ , బెవర జోగేష్ ,లొల్ల కరుణకుమార్, రాయన రాజా, ఎస్ కే. నాగూర్, పిళ్ళా అచ్యుతరావు, ఇలిపిళ్ల లక్ష్మి, నాగోతి శ్రీనివాసరావు, సగురు పిళ్ల సింహాచలం, వరికుప్పల విజయ్, దాసరి నాగమణి, యూనిట్ ఇన్చార్జీలు రాళ్లపూడి మాధవ, పేరాబత్తుల వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రరత్న భవనంలో భగత్ సింగ్ వర్ధంతి



**విజయవాడ, మార్చి 23, (ఆంధ్రపత్రిక) :** విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఎ.పి.సి.సి. జనరల్ సెక్రటరీ పి.వై. కిరణ్ మరియు అల్లం రాజేష్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. భారత స్వాతంత్రోద్యమంలో ఈయన చేసిన సేవలను కొనియాడారు.

### దేశ స్వాతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసి

### ఊరి కొయ్యను ముద్దాడిన మహనీయులు భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురులు



**అమరావతి, మార్చి 23 (ఆంధ్రపత్రిక) :** దేశం కోసం అలుపెరగని పోరాటం చేసి చిన్న వయసులోనే ఉరికొయ్యను ముద్దాడిన మహనీయులు భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురులులని ఎల్ఐసి ఏజెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మంచాల రమేష్ అన్నారు.ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలోని జన చైతన్య సమితి నైపుణ్య శిక్షణ కేంద్రంలో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు నూనూగు మీసాల వయసులోనే దేశ స్వాతంత్రం కోసం ఉరితాడును ముద్దాడి తృణప్రాయంగా ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్ను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్ల అసోసియేషన్ శాశ్వత కమిటీ చైర్మన్ నల్లమోతు వెంకటేశ్వర్లు,జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు, గొట్టం చంద్రశేఖర్, కొనతం హర్షవర్ధన్, వెలగలేటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## కేశినేని శివనాథ్‌ను సత్కరించిన రాజు సోలంకి



**విజయవాడ పశ్చిమ, మార్చి 23, (ఆంధ్రపత్రిక):** విజయవాడ పార్లమెంట్ స్థానానికి జనసేన బిజెపి బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి గా కేశినేని శివనాథ్ (చిన్ని)అభ్యర్థిత్వం ఖరారైన సందర్భంగా విజయవాడ ఎన్టీఆర్ భవన్‌లో చిన్నిని దుశ్శాలువతో సత్కరించి ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు సోలంకి రాజేంద్ర కుమార్ జైన్ అభినందించారు. ఈ సందర్భంగా రాజు సోలంకి మాట్లాడుతు రానున్న ఎన్నికల్లో ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడ పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం మరియు ఉమ్మడి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి తామంతా కృషి చేస్తామని కేశినేని శివనాథ్‌కి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేయాలని రాష్ట్ర ప్రజానీకం, వాణిజ్యవర్గాల వారు కోరుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి దనేకుల వెంకట సుబ్బారావు, రాష్ట్ర వాణిజ్య విభాగం మాజీ ఉపాధ్యక్షులు వెనిగళ్ళ రాజేంద్రప్రసాద్, 52 డివిజన్ క్లస్టర్ నందన్ భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు ప్రాధాన్యత ప్రాతిపదికన

### జర్నలిస్ట్‌లు సమస్యలు పరిష్కరించాలి - చందు జనార్ధన్ విజ్ఞప్తి



**విజయవాడ, మార్చి 23, (ఆంధ్రపత్రిక) :** కేంద్రంలో రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా జర్నలిస్టుల సమస్యలను ప్రాధాన్యత ప్రాతిపదికన పరిష్కరించాలని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూ.జే ) ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ విజ్ఞప్తి చేశారు. యువకిశోరం షాహిద్ భగత్ సింగ్ అమరత్వం పొందిన రోజును జర్నలిస్ట్‌ల కోర్కెల దినంగా పాటించాలని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) యిచ్చిన పిలుపుమేరకు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల కోర్కెల దినం నిర్వహించడం జరిగింది. విజయవాడ ప్రెస్ క్లబ్ ఎదుట జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని వారి కోర్కెలను ను అమలు చేయాలని నినదించారు. కేంద్ర ప్రభుత్వం మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల భద్రతకు. ప్రత్యేక చట్టం చేయాలని, నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శ్రీ చందు జనార్ధన్ మాట్లాడుతూ శనివారం ఏ.పీ.యూ.డబ్ల్యూ.జే ఆధ్వర్యంలో అన్ని జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల్లో శాసనసభ్యులకు వివిధ రాజకీయ పార్టీలు తరపున ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. విజయవాడలో జిల్లా రెవెన్యూ అధికారి (డిఆరోవో) శ్రీ.వి.శ్రీనివాసరావుకు జనార్ధన్ నాయకత్వంలో జర్నలిస్టుల బృందం వినతిపత్రం సమర్పించారు, వినతి పత్రం సమర్పించిన వారిలో ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు కంచెల జయరాజ్ , ఐజేయు కౌన్సిల్ సభ్యులు ఎస్.కే బాబు, ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ అధ్యక్షులు చావా రవి, విజయవాడ ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, పి.సురేంద్ర కుమార్ తదితరులు వున్నారు .ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ చిత్రపటానికి చందు జనార్ధన్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రెస్ క్లబ్ ఎదుట జరిగిన కార్యక్రమంలో పైన పేర్కొన్న ఏపీయూడబ్ల్యూజే నాయకులతో పాటు సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.రమణారెడ్డి, ఏపీయూడబ్ల్యూజే కౌన్సిల్ సభ్యులు దారం వెంకటేశ్వరరావు, జి.రామారావు, ఎం.మురళీకృష్ణ, ఎన్.సాంబశివరావు, పి.రత్నాకర్ రావు ,సయ్యద్ హుస్సేన్ ,జీవన్ కుమార్ ,టీ.వీ ప్రసాద్,ఎం.వి సుబ్బారావు, శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...

### భారత దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన

# వీరుడు సర్దార్ భగత్ సింగ్

### భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని నేటి యువత అలవర్చుకోవాలి



**నూజివీడు మార్చి 23 (ఆంధ్రపత్రిక) :** భగత్ సింగ్ 93 వర్ధంతి కార్యక్రమం ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద గాంధీ బొమ్మ సెంటర్లో జరిగింది, భగత్ సింగ్ చిత్రపటానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల వెంకటేశ్వరరావు, ముఠా యూనియన్ ప్రెసిడెంట్ ఎం శ్రీనివాసరావు పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చాట్ల. పుల్లారావు మాట్లాడుతూ స్వాతంత్రం సాధించిన విజయాలను,రాజ్యాంగాన్ని లౌకిక ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్న మత తత్వ పార్టీలను వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓడించడమే విప్లవీరులు భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్, ఇచ్చే నిజమైన నివాళి అని,దేశ ముద్దుబిడ్డలు భగత్ సింగ్, రాజ్ గురు ,సుఖదేవ్ ,ల 93వ వర్ధంతి సందర్భంగా ఈ దేశ స్వతంత్రం కోసం ఉరితాడు ను ముద్దాడిన విప్లవ వీర కిశోరాలు భగత్ సింగ్ చరిత్రను నేడు విద్యార్థి యువత అధ్యయనం చేయాలని వారి ఆశయాలను అమలు చేయాలని వారు పోరాట స్ఫూర్తిని అలవర్చుకోవాలి,భగత్ సింగ్ ఏ లక్ష్యం కోసం అయితే పోరాడారో ఆ లక్ష్యం ఇంకా నెరవేరలేదని ఆ స్వతంత్ర ఫలాలు పేద ప్రజలకు అందలేదని ఆయన విమర్శించారు, భగత్ సింగ్ కలలగన్న భారతదేశం నేడు బడా కార్పొరేట్ చేతుల్లో బందీగా మారిపోయిందని అన్నారు. భారతదేశానికి మూలమైన లౌకిక రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారని మరొకసారి మోడీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చివేస్తారని అన్నారు ఇప్పటికే భారతదేశ చరిత్రను మార్చి వేస్తున్నారని భగత్ సింగ్ లాంటి స్వాతంత్ర పోరాటాల చరిత్రను పాఠ్యాంశాల నుంచి తొలగించారని, తిరిగి వెంటనే పాఠ్యాంశాల్లోకి తీసుకోవాలి, పంజాబ్ ఉన్న లాయల్ జిల్లా బంగా అనే గ్రామంలో కిషన్ సింగ్ విద్యావతి దంపతులకు భగత్ సింగ్ జన్మించాడని వారు తెలియజేశారు. రిపబ్లిక్ పార్టీ లో ఒక సభ్యుడుగా ఉండేవాడని వారన్నారు ఢిల్లీ వీధుల్లో బ్రిటిష్ వారిని గడగడలాడించిన మహోన్నత వ్యక్తి అని వారన్నారు స్వాతంత్రం మా జన్మ హక్కు అంటూ బ్రిటిష్ పార్లమెంటుపై బాంబు విసిరిన ధైర్యశాలి భగత్ సింగ్ అని తెలియజేశారు భగత్ సింగ్ ఆశయాలను అందరూ ముందుకు తీసుకువెళ్లాలని వారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ముఠా యూనియన్ నాయకులు చంద్రారావు, కృష్ణ అప్పలనాయుడు, సత్తిబాబు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

### ఘనంగా ప్రారంభమైన నున్న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వార్ల దేవస్థానం

# వార్షిక బ్రహ్మోత్సవాలు

*ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి పీఠాధిపతి మునీంద్ర మహారాజ్, ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ మామిళ్లపల్లి ఫణికుమార్*





**విజయవాడ రూరల్, మార్చి 23, (ఆంధ్రపత్రిక) :** విజయవాడ రూరల్ మండలం నున్నలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో మూడు రోజులపాటు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలు సంప్రదాయబద్ధంగా శనివారం ప్రారంభమయ్యాయి. 121 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు నున్న, పాతపాడు, కేవీ కండ్రిక, విజయవాడ నగరంలోని పలు ప్రాంతాల నుంచి, చుట్టుపక్కల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. 'గోపూజ', 'గణపతి పూజ', 'పుణ్యాహవచనం', 'పంచగవ్య ప్రార్ధన', 'రక్షా బంధన', 'అఖండ స్థాపన', తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. సూళ్లూరుపేటలోని శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి పీఠాధిపతి మునీంద్ర మహారాజ్, జ్యోతిష్య పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు, జ్యోతిష్ట పండితుడు డాక్టర్ మామిళ్లపల్లి ఫణి కుమార్ ఆధ్వర్యంలో రుత్వికుల బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం రుత్వికులచే నిత్యార్చన, యాగశాల ప్రవేశం, వాస్తు పూజ, వాస్తు హెూమం, అంకురార్పణ, ధ్వజారోహణం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు ధ్వజారోహణంలో పాల్గొనేందుకు పోటీ పడ్డారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా తొలిరోజు ప్రారంభ పూజల్లో పలువురు దంపతులు పాల్గొన్నారు. అయితే యాగశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 'అష్ట మంగళాలు' భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రెండో రోజైన ఆదివారం 'దివ్య కల్యాణ మహోత్సవం' నిర్వహించనున్నట్లు ప్రధాన అర్చకుడు డాక్టర్ మామిళ్లపల్లి ఫణికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ గ్రేడ్-1 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్ అరుణ, ఆలయ అధికారి బివి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

### లీ హెల్త్ డొమైన్,లీ ఫార్మా అద్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

*- ఆరోగ్యంపై ప్రతిఒక్కరు శ్రద్ధ వహించండి*
*- ఆహార నియమాలు పాటించండి*
*- లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి*





**వైజాగ్ (దువ్వాడ) మార్చి 23, (ఆంధ్రపత్రిక) :** నేటి అధునిక యుగంలో పతిఒక్కరు ఆరోగ్య విషయంలో తప్పనిసరిగా శ్రద్ధ వహించాలని, ఆహారపు అలవాట్లపై దృష్టి సారించాలని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి పేర్కొన్నారు. జెసిఐ వైజాగ్ స్టీల్ సిటీ, లీ హెల్త్ డొమైన్, లీ ఫార్మా లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం స్టీల్ ప్లాంట్ జనరల్ హాస్పిటల్లో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని స్టీల్ ప్లాంట్ హాస్పిటల్ చీఫ్ జనరల్ మేనేజర్ డాక్టర్ ప్రకాష్ కోడూర్ లీ హెల్త్ డొమైన్, లీ ఫార్మ లిమిటెడ్ సంస్థల డైరెక్టర్ ఆళ్ల లీలారాణి, జెసిఐ వైజాగ్ స్టీల్ సిటీ ప్రెసిడెంట్ ధనుంజయ్ లు జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిర నిర్వాహకురాలు ఆళ్ల లీలారాణి మాట్లాడుతూ ఈ వైద్య శిబిరాన్ని ప్రాజెక్ట్ స్మూత్ వాక్ అనే పేరుతో మోకాలి, భుజం, నడుము, కీళ్ల నొప్పులకు సంబంధించి తగు ఉచిత పరీక్షలు, డాక్టర్ సంప్రదింపులు, ఆహార సమతుల్యతల గురించి న్యూట్రిషన్ వివరణలు ఉంటాయని.. ఇది శనివారం, ఆదివారం రెండు రోజులు పాటు ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం 6 వరకు నిర్వహించడం జరుగుతుందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వివరించడం జరిగింది. మొదటిరోజు ఉచిత వైద్య శిబిరాన్ని 500 మందికి పైగా వినియోగించుకున్నారు. ఈ శిబిరంలో జేసిఎస్ స్టీల్ సిటీ సిబ్బంది సరోజినీ, న్యూట్రిషనిస్ట్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా గెలుపే నా అభిమతం

*- మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి*



**పెదకూరపాడు మార్చ్ 23 (ఆంధ్రపత్రిక) :** రావణ కాష్టంలా ఉన్న రాష్ట్రంలో తెదేపా గెలుపు ఎంతో అవసరం అని చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని తెదేపా గెలవడమే నా అభిమతం అని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శనివారం గుంటూరులోని తన నివాసంలో పార్టీ నాయకులతో ఆయన మాట్లాడారు. కొన్ని పత్రికలు, కొంతమంది సామాజిక మాధ్యమాలలో కావాలని తప్పుడు కథనాలతో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని వాటిని ఖండిస్తున్నట్లు తెలిపారు. గతంలోని తెలిపానని చంద్రబాబు నిర్ణయాన్ని శిరసా వహిస్తానని గుర్తు చేశారు. ఇప్పటికీ చంద్రబాబు ఆశీస్సులతోనే తను నడుచుకుంటానని అందులో ఎటువంటి సందేహం లేదన్నారు. తెదేపా నేతలు కూడా రాష్ట్ర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. గత ఐదేళ్లలో పడిన కష్టాలను నష్టాలను గుర్తుకు తెచ్చుకొని కసిగా పనిచేయాలన్నారు. ఈ సమయంలో ఏమాత్రం ఏమరు పాటుగా ఉన్నా మరోసారి తప్పు జరిగి వైకాపా అధికారంలోకి వస్తే దానికి మనమే బాధ్యులు అవుతామ న్నారు. ఆ తర్వాత జరిగే ప్రజల కష్టనష్టాలను ఎవరు తీర్చలేరని కనుక రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం చంద్రబాబు ముఖ్యమంత్రి ని చేయాలని అందుకోసం అందరూ కృషి చేయాలని తెలిపారు.

### ఆగిరిపల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు

# నిర్వహించిన స్వతంత్ర అభ్యర్ధి



**ఆగిరిపల్లి ,మార్చి 23 (ఆంధ్రపత్రిక) ;** ఆగిరిపల్లిలో వెలసిన ఉన్న శ్రీ వ్యాఘ్రు లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో మాజీ శాసనసభ్యులు ముద్దరబోన వెంకటేశ్వరరావు స్వామివారిని దర్శించుకుని అభిమానుల మధ్య తన 64 వ జన్మదినోత్సవాన్ని పురస్కరిం చుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆశీర్వచనం అందుకని అనంతరం ఆలయంలో ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు . ముద్రబోయిన మాట్లాడుతూ పది సంవత్సరములు నూజివీడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవ చేశానని అయినను తనకు నూజివీడు తెలుగుదేశం అభ్యర్థిగా సీటు ఇవ్వకపోవడం వల్ల స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, తనకు ఏమాత్రం ప్రజాబలం తగ్గలేదని, సానుభూతి ఉందని, ఎక్కడ సభ నిర్వహించిన భారీ సంఖ్యలో ప్రజల హాజరవుతున్నారని, కనుక స్వతంత్ర అభ్యర్థిగానైనా కచ్చితంగా గెలుస్తానన్న నమ్మకం నాకు ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో ముద్రబోయిన సానుభూతిపరులు ,నాయకులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

### ఎన్నికల వ్యయ పరిమితి

# హద్దు దాటితే వేటు పడాలి

*- పి.కె.డాష్*




**విజయవాడ, మార్చి 23, (ఆంధ్రపత్రిక):** ఎన్నికల కమిషన్ నిర్దేశించిన వ్యయ పరిమితి కి మించి అభ్యర్థులు ఎన్నికల వ్యయం చేస్తే వారిపై వేటు పడేటట్లు కేంద్ర ఎన్నికల కమిషన్ సత్వర చర్యలు చేపట్టాలని కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల వ్యయాల పూర్వ డైరెక్టర్ జనరల్ పి.కె.డాష్ పేర్కొన్నారు. ఈనెల 23న విజయవాడలోని బాలోత్సవ్ భవన్ లో స్వేచ్ఛాయుత ఎన్నికలు - అవినీతికి అడ్డుకట్ట పై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై పి.కె డాష్ ప్రసంగించారు. గతంలో కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికలలో గెలిచిన మధుకుడ,(జారండ్), అశోక్ చౌహన్(మహారాష్ట్ర), నరోత్తం మిశ్రా (మధ్యప్రదేశ్), ఊర్మిళ జాదెబ్ లను కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన వ్యయ పరిమితి కన్నా అధికంగా ఖర్చు చేసినట్లు రుజువు కావడంతో వారి సభ్యత్వాలను రద్దుచేసినట్లు గుర్తు చేశారు. నేడు ఎన్నికల కమిషన్ పేర్కొన్న వ్యయానికి కన్నా 100 రెట్లు ఖర్చు పెడుతున్నా ఏ ఒక్కరిని తొలగించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పౌర సంస్థలు ముందుకు వచ్చి అభ్యర్థుల వ్యయాల పై కన్ను వేసి రుజువులతో ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకురావాలన్నారు. రాజకీయ పార్టీల వ్యయాల పై ఎలాంటి సీలింగ్ లేకపోవడంతో ఎలక్షన్ బాండ్ల రూపంలో వేలాది కోట్ల రూపాయలు పొంది ప్రజాస్వామ్యాన్ని ధనస్వా మ్యాంగా మారుస్తున్నారన్నా రు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కార్యదర్శి డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్లో నేడు కొనసాగుతున్న దాదాపు 3 లక్షల మంది వాలంటీర్లు అధికార పార్టీకి లబ్ధి చేకూర్చే విధంగా వ్యవహరిస్తు నారని ఇలాంటి వారిపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికలు పూర్తి అయ్యేవరకు వాలంటీర్లకు పెన్షన్, రేషన్ బియ్యం లాంటి పథకాలకు దూరంగా ఉంచాలని కోరారు. ప్రధానమంత్రి పాల్గొన్న సభలో పోలీస్ వైఫల్యం కనిపించిందని ఆ అనంతరం జరిగిన రాజకీయ ప్రత్యర్థుల హత్యలను పోలీస్ యంత్రాంగం నివారించలేక పోయిందని దీనిపై కేంద్ర ఎన్నికల కమిషన్ పరిశీలించాలని కోరారు. మండల స్థాయి, జిల్లా స్థాయి ఎన్నికల అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని సక్రమంగా అమలు చేయాలన్నారు. సి విజిల్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదు చేస్తే 100 నిమిషాలు లోపే చర్యలు ఉంటాయని తెలిపారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ వాలంటీర్లు మరియు బూత్ లెవెల్ ఆఫీసర్ల అక్రమాల ఫలితంగా ఓటర్ల జాబితా లోప భూయిష్టంగా మారిందన్నారు. అర్హత కలిగి ఓటు పొందని వారు ఏప్రిల్ 15 వరకు ఓటర్లుగా నమోదు అయ్యే అవకాశం ఉందని దీనిని ఉపయోగించుకోవాలని కోరారు. అసెంబ్లీ అభ్యర్థి ఎన్నికల పరిమితి వ్యయం 40 లక్షలకు మించకూడదని ఎన్నికల కమిషన్ పేర్కొంటే దాదాపు 40 కోట్ల ఖర్చు పెడుతున్నారని లోక్ సభ ఎన్నికల అభ్యర్థి ఎన్నికల వ్యయ పరిమితి 90 లక్షల ఉంటే 100 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారని తెలిపారు. మాజీ పార్లమెంట్ సభ్యులు వడ్డే శోభనాధీశ్వరరావు ప్రసంగిస్తూ టీఎన్ శేషన్ ఎన్నికల చీఫ్ కమిషనర్ గా ఉన్నప్పుడు ఎన్నికల ప్రవర్తన నియమావళి సక్రమంగా అమలయిందని గుర్తు చేశారు. నాడు 63 కోట్ల రూపాయల బోఫోర్స్ కుంభకోణం జరిగితే నేడు వేలాది కోట్ల రూపాయల కుంభకోణాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ నగర మేయర్ డాక్టర్ జంధ్యాల శంకర్, ఆదాయపు పన్ను పూర్వ కమిషనర్ పి.రఘు, పౌర సంస్థల నేతలు గోళ్ళ నారాయణరావు, సి.భాస్కర్ రావు, కొలనుకొండ శివాజీ, రావి శారద, పి మల్లికార్జున్ రావు, పద్మ శేఖర్, సీనియర్ జర్నలిస్ట్ డానీ, మరియు కేఎల్ విశ్వవిద్యాలయాల "లా" విద్యార్థులు పాల్గొని ప్రసంగించారు.

# వైఎస్సార్సీపీలో చేరిన పాటిబండ్ల టీడీపీ కార్యకర్త

*కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు*



**పెదకూరపాడు మార్చి 23 (ఆంధ్రపత్రిక) :** పెదకూరపాడు నియోజకవర్గంలో వైఎస్సార్సీపీలో చేరిక లు పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథ కాలు, చేస్తున్న అభివృద్ధి నచ్చి.. ఎంతోమంది వైఎస్సార్సీ పీలో చేరుతున్నారు. పెదకూరపాడు మండలం పాటిబం డ్ల గ్రామానికి చెందిన టీడీపీ సయ్యద్ కాజా వైఎస్సార్సీ పీలో చేరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# విశ్రాంత ఉద్యోగులందరూ తప్పక ఓటు హక్కు వినియోగించుకోవాలి



**మచిలీపట్నం మార్చి 23 (ఆంధ్రపత్రిక) ;** విశ్రాంత ఉద్యోగులందరూ తప్పనిసరిగా తమ విలువైన ఓటు హక్కును వినియోగిం చుకోవాలని ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు కారుమూ రి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక సం ఘ భవనంలో శనివారం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ సమావేశంలో విశ్రాంత ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు అందించాలని, కమ్యూటేషన్ కాలాన్ని 15 సంవత్సరాల నుండి 12 సంవత్సరాలకు తగ్గించాలని, వైద్య ఖర్చుల పరిమితిని రెండు లక్షల నుండి అయిదు లక్షలకు పెంచాలని తీర్మానాలు చేశారు. సంఘంలో ఎక్కువమంది సభ్యులను చేర్చిన మొవ్వ మండల యూనిట్ అధ్యక్షుడు వి.వి. కృష్ణారావు, కార్యదర్శి పరాంకుశం సీతారామాచార్యులు, కోశాధికారి వి.వి. రఘురామ శర్మ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చేబ్రోలు ఆశీర్వాదం, జిల్లా కోశాధికారి ఏ. శంకరరావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కె .ఆదినారాయణ రావు, సిహెచ్ గంగాజలరావు, వివిధ మండల యూనిట్ల బాధ్యులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీలో చేరిన పెదకూరపాడు టీడీపీ కార్యకర్తలు

*కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు*



**పెదకూరపాడు మార్చి 23 (ఆంధ్రపత్రిక) :** పెదకూరపాడు నియోజకవర్గంలో వైఎస్సార్సీపీలో చేరికలు పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి నచ్చి.. ఎంతోమంది వైఎస్సార్సీపీలోచేరికలు పెదకూరపాడు చేరుతున్నారు. పెదకూరపాడు మండలం పెదకూరపాడు గ్రామానికి చెందిన టీడీపీ షేక్ రియాజ్, సయ్యద్ నాగుల్, షరీఫ్,కాశిమ్ షరీఫ్,పఠాన్ గాలి సైదా తదితరులు వైఎస్సార్సీపీలో చేరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపు కోసం అందరూ కలసి పనిచేయాలని సూచించారు. వైఎస్సార్సీపీ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికి తాను అండగా ఉంటానని.. ఎవరికి ఏ అవసరమొచ్చినా.. తాను ఉన్నాననే విషయం గుర్తుంచుకోవాలని సూచించారు.

# మద్యం తరలిస్తున్న ముగ్గురి అరెస్టు



**తిరువూరు, మార్చి 23 (ఆంధ్ర పత్రిక) :** తెలంగాణ రాష్ట్రం నుంచి అక్రమంగా మద్యం తరలిస్తూ తిరువూరు స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో అధికారులకు శనివారం ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారు. ఎస్ ఈబీ సీఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం విసన్నపేట మండలం కొండపురంలో తెలంగాణ నుంచి తెచ్చిన మద్యం విక్రయిస్తున్న అన్నం చెట్టి సాంబశివరావును అదుపులోకి తీసుకొని అతని నుంచి 87 తెలంగాణ మద్యం సీసాలను స్వాధీనపరుచుకున్నారు. పుట్రేల లో కొచ్చెర్ల అన్నమ్మ నుంచి 33, సత్యాల కోడలు నాగబోయిన కొండలు నుంచి 30 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో ఎస్ఈబీ ఎస్ ఐలు రఘు, జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

### పెన్షన్ ఉత్పత్తిలో పెట్టుబడి పెట్టడానికి

# ఇదే సరైన సమయం

ICICI PRUDENTIAL
LIFE INSURANCE

**విజయవాడ, మార్చి 23, (ఆంధ్రపత్రిక):** భారతదేశంలో వడ్డీ రేట్లు ప్రస్తుత స్థాయిల నుండి రాబోయే కొద్ది నెలల్లో తగ్గుతాయని పలువురు మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కస్టమర్లకు ప్రస్తుత 7 శాతం వడ్డీ రేటు, యాన్యుటీ ప్రొడక్ట్లో తమ పెట్టుబడిని లాక్-ఇన్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. కాబట్టి ఇప్పుడు యాన్యుటీ ప్రోడక్ట్లో ఇన్వెస్ట్ చేయడం కస్టమర్లకు ఎలా ప్రయోజనం చేకూరుస్తుంది? ఐసిఐసిఐ ప్రూ గ్యారెంటీడ్ పెన్షన్ ప్లాన్ ఫ్లెక్సీ యాన్యుటీ ఉత్పత్తులలో ప్రత్యేకంగా నిలుస్తుంది. ఇది క్రమబద్ధమైన పెట్టుబడులు చేయడం ద్వారా రిటైర్మెంట్ ఫండ్ను నిర్మించడంలో వినియోగదారులకు సహాయపడుతుంది. ఇది పదవీ విరమణ తర్వాత ఖచ్చితంగా, స్థిరమైన ఆదాయాన్ని నిర్ధారిస్తుంది. వడ్డీ రేట్లు తగ్గుతాయని అంచనా వేయబడిన తరుణంలో మార్కెట్లో ఇది ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది. అదనంగా, ఈ ప్లాన్ యొక్క వేరియంట్ ఒక ప్రత్యేకమైన ఫీచర్ను అందిస్తుంది. ఇది చెల్లించిన అన్ని ప్రీమియంలకు 100 శాతం వాపసును అందిస్తుంది. ఇది జీవిత బీమా పరిశ్రమ యొక్క మొదటి ఉత్పత్తిగా నిలిచింది.

### తెలుగు భాషకు సారస్వత స్థాయి కల్పించిన

# మహాకవి నన్నయ్య

*పద్మభూషణ్ అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్*

*ఖాజీపాలెం కెవిఆర్, కెవిఆర్, ఎంకెఆర్ కళాశాలో ఘనంగా నన్నయ్య విగ్రహావిష్కరణ*



**బాపట్ల, మార్చి 23, (ఆంధ్రపత్రిక) :** తెలుగు భాషకు సారస్వత స్థాయి కల్పించిన ఘనత మహాకవి నన్నయ్యకే దక్కుతుందని పద్మభూషణ్ అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ అన్నారు. వెయ్యి సంవత్సరాల క్రితమే తెలుగు భాషకు నన్నయ్య సాహితీ గౌరవాన్ని కల్పించారన్నారు. బాపట్ల జిల్లా ఖాజీపాలెంలోని కెవిఆర్, కెవిఆర్, ఎంకెఆర్, కళాశాల 43వ వార్షికోత్స వాన్ని పురస్కరించుకుని శనివారం కళా శాల ఆవరణలో ఏర్పాటు చేసిన అదికవి నన్నయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి యార్లగడ్డ ముఖ్య అతిధిగా హాజర య్యారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ తెలుగు పద్య సౌందర్యాన్ని తొలుత ప్రపంచానికి చాటింది నన్నయ్య మాత్రమేనన్నారు. సంస్కృతీ పదాలతో పాటు దేశీయ పదాలను సైతం పద్యంలో అంతర్భాగం చేసే అక్షరాన్ని ననయ్య రమ్యంగా మార్చారన్నారు. రాజమండ్రి అదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం తదుపరి ఆంధ్రప్రదేశ్ లో నన్నయ్య విగ్రహావిష్కరణకు బాపట్ల జిల్లా వేదిక కావటం గొప్పవిషయమన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు డాక్టర్ ఎం నరసరాజు, సెక్రటరీ, కరస్పాండెంట్ ఎం. శ్రీనివాస కుమార్, ప్రిన్సిపల్ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న భాష్యం ప్రవీణ్

## ఘన స్వాగతం పలికిన టిడిపి శ్రేణులు

పెదకూరపాడు
**అమరావతి మార్చి 23 (ఆంధ్రపత్రిక) ;** తెలుగుదేశం పార్టీ పెద్దకూరపాడు నియోజకవర్గ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ ఎన్నికల ప్రచారా న్ని ముమ్మరం చేశారు. అమరావతి మండ లంలోని మండెపూడి గ్రామంలో శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వ హించారు. గడపగడపకు తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు అవసరం రాష్ట్రానికి ఉందని ప్రవీణ్ అన్నారు. వైసిపి పాలన లో రాష్ట్రం అంధకారంలో ఉందని తెలుగుదేశం అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి వెలుగు వస్తుందని ఆయన అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే పెదకూరపాడు టిడిపి విజయం అవసరమని అందుకు అందరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముందుగా మండిపూడి టిడిపి నాయకులు కార్యకర్తలు భాష్యం ప్రవీణ్‌కు తీన్మార్ వాయిద్యాలతో బాణసంచాకాలపులతో ఘనంగా స్వాగతం పలికారు.





# కృష్ణానది తీరాన వసంతోత్సవ వేడుకలు



**రెంటచింతల మార్చి 23 (ఆంధ్రపత్రిక) :** మండలంలోని సత్రశాల వద్ద నున్న పవిత్ర కృష్ణానది తీరాన వేంచేసిన అతి పురాతన మైన శైవక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి దేవస్థానం నందు శనివారం వసంతోత్సవ వేడుకలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వ హించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు చిట్యాల శివశర్మ, మల్లిఖార్జున శర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలు, వివిధ రకాల అభిషేకాలను జరిపించారు. మహాశివరాత్రి వెళ్లిన 16 రోజుల తరువాత ఈ వసం తోత్సవ పండుగను దేవస్థానం నందు జరపడం. ఆనవాయితీ. ఈ వేడుకలో మహిళలు కుంకుమార్చనలో పాల్గొని అమ్మ వారి దీవెనలను పొందారు. దేవస్థానంలోని భ్రమరాంభికాదేవి అమ్మవారు. మల్లిఖార్జున స్వామివార్లను, స్పర్శస్పటిక శివలింగం, దేవస్థానం నందు ప్రతిష్టించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి, గంగా పార్వతీ సమేత చంద్రశేఖరస్వామి, సువర్చల సమేత శ్రీ ఆంజనేయస్వామి తదితర పంచలోహ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు. దేవతామూర్తులకు దేవస్థానం చైర్మన్ బద్దూరి బ్రహ్మారెడ్డి దంపతులు పంచామృతా భిషేకాలు నిర్వహించారు. స్వామివారి తీర్థప్రసాదాలను దేవస్థానం వారు పంపిణీ చేశారు. మధ్యాహ్నం 12 గం. వేలాదిమంది భక్తులకు మహాన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ బద్దూరి బ్రహ్మారెడ్డి, ఈవో బుర్రి నెమిలిరెడ్డి, దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు ఎ. నర్సింహారెడ్డి, జి. పేరమ్మ, ఎం. కొండా నాయక్, జి. పెద్ద సైదులు, యు. పద్మావతి. డి. కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కి వినతిపత్రాన్ని అందజేసిన

# ఏపీయూడబ్ల్యూజే



**మైలవరం, మార్చి 24: (ఆంధ్రపత్రిక):** పాత్రికేయ కుటుంబీకులుగా,దేశ స్వాతంత్ర్య పోరాట యోధులుగా చరిత్ర పుటల్లో స్థానం పొంది సమాజంలో ప్రస్తుత జర్నలిస్ట్ లకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన భగత్ సింగ్ వర్థంతి సంధర్భంగా ఐజేయూ మరియు ఏపీయూడబ్ల్యూజే పిలుపు మేరకు జర్నలి స్టుల దేశవ్యాప్త కోరికల దినం కార్యక్రమాన్ని శనివారం ఆంద్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ మైలవరం శాఖ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మైలవరం తహశీల్దార్ కార్యాలయం లో తహశీల్దార్ రాజేశ్వరరావు కి అందజేశారు.తన ద్వారా జర్నలిస్టుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. తహశీల్దార్.అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద జర్నలిస్ట్ మిత్రులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంద్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ యు.వెంకట్రావు, ఉమ్మడి కృష్ణాజిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు చండీనాగప్రసాద్,కార్యవర్గ సభ్యులు పగడాల శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు, ఏపీయూడబ్ల్యూజే సభ్యులు మైలవరం టైమ్స్ ఎడిటర్ మన్నే సాంబశివరావు, షేక్ జబ్బార్, బుద్దారపు వెంకట్రావు, వైవీ కృష్ణ ప్రసాద్,రాజారెడ్డి, యర్రంశెట్టి రామకృష్ణ, వైడీపీ రెడ్డి, కె.నరేష్, వంకా సాంబశివరావు,కోయ శివరామకృష్ణ, కేఎన్వీడీ ప్రసాద్, షేక్ సమీర్, ఎన్.శ్రీనివాస్,వై.నరేష్, కె.బాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడకుండా

# చర్యలు తీసుకోండి

## ల్లా అధికారుల ఆదేశించిన కలెక్టర్ పి.రాజాబాబు



మచిలీపట్నం మార్చి 23 (ఆంధ్రపత్రిక) ; వేసవిలో జిల్లాలో గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడకుండా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. ఎస్. జవహర్ రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తాగునీటి సరఫరా, భూగర్భ జలాలు, ఉపాధి హామీ అంశాలపై సమీక్షించారు.స్థానిక క్యాంపు కార్యాలయం (కలెక్టర్ బంగ్లా)నుండి జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీసీలో పాల్గొన్నారు.ఉపాధి హామీ పథకం కింద జిల్లా ప్రగతి కలెక్టర్ సి ఎస్ గారికి వివరిస్తూ జిల్లాలో 73 లక్షల పని దినాల కల్పన లక్ష్యంకాగా, 72.07 లక్షల పని దినాలు కల్పించి 98.72 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు, సరాసరి ఒక్కో కుటుంబానికి 47.68 పని దినాలు కల్పించినట్లు, 17,428 కుటుంబాలకు వంద రోజుల పని దినాల కల్పన పూర్తి చేసినట్లు తెలిపారు.జిల్లాలో తాగునీటి చెరువులు నింపుటకు గ్రామాల నీటి అవసరాలు తీర్చుటకు వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా ఈసారి 5000 క్యూసెక్కుల నీటిని కాలువల ద్వారా విడుదల చేయాలని, తద్వారా బంటుమిల్లి, కృత్తివెన్ను వంటి తాగునీటి ఎద్దడి గల మండలాల్లో కాలువ శివారు ప్రాంతాలకు కూడా నీరు చేరుతుందని సిఎస్ కు కలెక్టర్ వివరించారు.అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వాటర్ కన్జర్వేషన్, చెరువుల పునరుద్ధరణ పనులపై దృష్టి పెట్టాలన్నారు. అమృత్ సరోవర్ పథకం అమలు, ఫామ్ పాండ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.వేసవిలో జిల్లాలో గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి పథకాలన్నీ సక్రమంగా పనిచేసేలా చూడాలని అవసరమైన ఫిల్టర్ బెడ్లు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. జిల్లాలో ఫిబ్రవరిలో చెరువులు నీటితో నింపినట్లు, ప్రస్తుతం తాగునీటి నీటిమట్టాలు నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పీడీ జీవి సూర్య నారాయణ, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి టి. శివ ప్రసాద్ పాల్గొన్నారు.

# ఇద్దరు ఆఫీసర్లకు షోకాజ్ నోటీసు



**కోడూరు, మార్చి 23 (ఆంధ్రపత్రిక) :** కోడూరులో శివారు స్వతంత్రపురం జిల్లా పరిషత్ పాఠశాల పద వ తరగతి పరీక్షల పర్యవేక్షణ చేస్తున్న చీఫ్ సూప ర్డెంట్ కుమార్, డిపార్ట్ మెంట్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రావులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు విద్యా శాఖ పర్యవేక్షణ అధికారి లక్ష్మీనా రాయణ శనివా రం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ, పదో తరగతి పరీక్షల్లో కాపీయిం గ్‌కు సహకరించారన్న ఆరోపణల పై వీరిరువురికి షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలు



**బంటుమిల్లి 23 మార్చి 2024 ఆంధ్ర పత్రిక :** బంటుమిల్లి మండల సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ గురు సుఖదేవ్ వర్ధంతి కార్యక్రమం 93వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగింది ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు ఆయన మాట్లాడు తూ భారత దేశ స్వతంత్రం కోసం భగత్ సింగ్ సుఖదేవ్ రాజు గురువులు అతి చిన్న వయసులోనే ప్రాణాలర్పించారని క్షమాభిక్షను సైతం వాళ్లు వద్దనుకునే ప్రజలు చూస్తా ఉండంగా పూరికోయలకు వేలాడేరని వాళ్ళ స్ఫూర్తిని ఇప్పుడు ఉన్న పాలకులు భ్రష్టు పట్టిస్తున్నా రని ఏ ఉద్దేశంతో అయితే స్వతంత్ర పోరాటంలో అన్ని కులాలు అన్ని మతాలు అన్ని వర్గాలు ప్రజలు పాల్గొని స్వతంత్రం కోసం పనిచే శారు మన రాజ్యాంగం లౌకికవాదం ఫెడరలిజం దెబ్బతీసే విధంగా ఈ నాటి పాలకులు పనిచేస్తున్నారని సిపిఎం పార్టీగా భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందని భారత రాజ్యాంగాన్ని కాపాడినప్పుడే ఈ అమరులకు నిజమైన నివాళి అవుతుందని ఆయన అన్నారు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆనాడు బ్రిటిష్ వాళ్ళు చేస్తున్నా అరాచకాలకు నిరసనగా బ్రిటిష్ పార్లమెంట్లో పొగ బాంబు వేసి పారిపోకుండా స్వచ్ఛందంగా అరెస్టయ్యారని మీ బ్రిటిష్ వాళ్ళ దోపిడీ దౌర్జన్యాల నిరసనగా మేము ఈ పని చేశామని చెప్పారు బిజెపి ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని ఈ బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థకు మచ్చ తెచ్చే విధంగా ఉందని ప్రజాస్వామ్య వ్యవస్థను రూపుమాపి అధ్యక్ష పాలన తీసుకురావాలని చూస్తుందని అందుకనే జమిలి ఎన్నికలు అని చెబుతుందని ఇది మనం తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు లంకదాసు అజయ్ గోష్ బొడ్డు నాగరాజు మాజేటి పద్మ పొదిలి వెంకన్న నావిశెట్టి కృష్ణ కరాటా బాబు తదితరులు పాల్గొన్నారు

# క్షయ వ్యాధి నివారణ అవగాహన కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ, మార్చి 23 (ఆంధ్రపత్రిక) :** నేడు (ఆదివారం) ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనికొత్తపేట షేక్ రాజు సోహెబ్ ప్రసూతి వైద్యశాల (మినీ జనరల్) లో సి హెచ్ సి పరిధిలో ఆసుపత్రి సూపరింటెండె,డాక్టర్ లందురు మరియు స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్ కొత్తపేట లో క్షయ నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టరు ఏ. శివాజీ రావు ఆధ్వర్యంలో స్థానిక ప్రజలకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా క్షయ వ్యాధి, దాని చికిత్స, పరీక్షలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సమావేశానికి వచ్చిన ప్రజలకు వివరించారు. క్షయ వ్యాధిని అంతమొందించాడానికి భారతదేశం 2025 కల్లా క్షయ రహిత భారత దేశం అనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నదని వైద్యులు ప్రకటించారు. క్షయ వ్యాధి పీడితులకు పూర్తికాలం చికిత్సతో పాటు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు. దగ్గు, జ్వరం, వంటి లక్షణాలు ఉంటే దగ్గరలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రలతో (ఉచితంగా) తెమడ పరీక్షలు చేయించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది, క్షయవ్యాధి విభాగంలోని సిబ్బంది, భవ్య ప్రోజెక్టు, జీత్ ప్రోజెక్టు సిబ్బంది పాల్గోన్నారు.

# తిరువూరు ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందచేస్తున్న జర్నలిస్టులు



**తిరువూరు మార్చ్ 23 (ఆంధ్రపత్రిక)** : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మన పాత్రికేయ కుటుంబీకులుగా భారత దేశ స్వాతంత్ర్య పోరాట యోధులుగా చరిత్ర పుటల్లో స్థానం పొంది సమాజంలో ప్రస్తుత జర్నలి స్టులకు స్ఫూర్తి ప్రధాతగా నిలిచిన విప్లవ యోధులు కామ్రేడ్ భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా శనివారంఐజేయూ మరియు ఏపీయూడబ్ల్యూజే పిలుపుమేరకు జర్నలిస్టుల దేశవ్యాప్త కోరికల దినం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఎన్టీఆర్ జిల్లా తిరువూరు శాఖ ఈ కార్యక్రమంలోభాగంగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తిరువూరు ఆర్డీవో కొత్త మాధవి కి అందజేశారు. తన ద్వారా జర్నలిస్టుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు . అంతకుముందు తిరువూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి నల్లగట్ల స్వామి దాస్ కార్యాలయంలో జర్నలిస్ట్ ల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ ఏపీయూడబ్ల్యూజే ఉభయ జిల్లాల జాయింట్ సెక్రెటరీ శీలం కృష్ణారెడ్డి తిరువూరు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు గద్దల బద్రి షేక్ సైదులు ఆమీదపురం మురళి జెట్టి విజయ్ బలుసు పాటి వెంకటేశ్వరరావు పసుమర్తి రామకృష్ణ కొప్పుల రవి మేడిపల్లి ఇస్సాక్ జంగం కిరణ్ నంద్రు రాజేష్ మేకల కిరణ్ నాళ్ళకిషోర్ మడిపల్లి ప్రసన్న పత్రా రామకోటి మద్ది బోయిన నరేష్ మల్లాది సూర్యప్రకాశరావు మడిపల్లి రాంబాబు మారేపోగు ప్రదీప్ దాసం అమర్నాథ్ తోట శికామణి బండి వేణు సత్యనారాయణ బంక యోహాను మామిడి నాని షేక్ చాంద్ బాషా గడిపర్తి లక్ష్మణరావు ఎండి గౌస్ సందాని కొత్తపల్లి వెంకట్ రాయపూడి నాగముత్యం

## గారపాడులో గంగమ్మ తల్లి గుడిలో పూజలు నిర్వహిస్తున్న

# టిడిపి అభ్యర్థి భాష్యం ప్రవీణ్



**పెదకూరపాడు: మార్చి 23 (ఆంధ్రపత్రిక) :** మండల పరిధిలోని గారపాడు గ్రామంలో టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ శుక్రవారం రాత్రి గారపాడు గ్రామంలోని గంగమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న టిడిపి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ అనంతరం ఇంటి ఆవరణలో కూర్చున్న వృద్ధుని చూసి ఏం తాత ఆరోగ్యం ఎలా ఉంది అంటూ ఆప్యాయంగా పెదకూరపాడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ పలకరించారు గడపగడపకి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు మండల తెలుగు యువత అధ్యక్షులు మక్కెన సాగర్ ఆధ్వర్యంలో భాష్యం ప్రవీణ్ కి ఘన స్వాగతం లభించింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మొట్టమొదటి కార్యక్రమం గారపాడు నుంచి ప్రారంభించామని ఆయన అన్నారు. ఇక్కడి ప్రజల ఆదరణ చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు ఎంపీ అభ్యర్థిగా లావు శ్రీకృష్ణదేవరాల కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఘనవిజయాన్ని తీసుకురావాలని ఆయన కోరారు ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించండి రానున్న ఐదు సంవత్సరాలు మీ సేవకుడిగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటా అని ఆయన అన్నారు ఈకార్యక్రమంలో అధికారులు రాష్ట్ర నాయకులు గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ వెన్న సాంబశివారెడ్డి రాష్ట్ర మైనార్టీ నాయకురాలు నూర్జహాన్ టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ ముంతాజ్ టిడిపి నాయకులు పెనుమచ్చు రామారావు మక్కెన సాగర్ రామారావు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ఈవో బదిలీ



**ఆగిరిపల్లి, మార్చి 23 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి గ్రామంలోని వెలసి ఉన్న శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ కార్యనిర్వాహణ అధికారిణిగా రెండు సంవత్సరములుగా పనిచేస్తున్న నాగినేని భవాని బదిలీ అయ్యారు. ఆలయ నూతన కార్య నిర్వహణ అధికారిగా రాజమండ్రి నుంచి బదిలీపై వచ్చిన ఈవో గా సురేష్ బాబు నియమితులయ్యారు.సోమవారం ఈవోగా బాధ్యతలు తీసుకోనున్నట్లు తెలియనున్నది.

### వేసవి కాలంలో ఎటువంటి

## త్రాగునీరు ఇబ్బందులు లేకుండా చర్యలు




**రాజమహేంద్రవరం, మార్చి 23 (ఆంధ్ర పత్రిక):** శనివారం ఉదయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యస్ జవహర్ రెడ్డి విజయవాడ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ లతో ఉపాధి హామీ, వేసవి దృష్ట్యా త్రాగునీరు సరఫరా ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరం కింద 52 లక్షల పని దినాలకు గానూ సుమారు 49 లక్షల పని దినాలు లక్ష్యం సాధించినట్లు తెలిపారు. అందులో భాగంగా 5955 కుటుంబాలకి 100 రోజులు పైబడి ఉపాధి కల్పన కల్పించడం జరిగిందని, 81 నుంచి 99 రోజుల పనిదినాలు కల్పించినా కుటుంబాలు 15613 ఉన్నట్లు వాటిలో 8,674 కుటుంబాలకు 90 నుంచి 99 రోజులు ఉపాధి దినాలు కల్పించినట్లు తెలియ చేశారు. జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కోతలు ప్రారంభం అయినట్లు, ఇవి మే రెండో వారం వరకు జరుగుతాయని తెలియ చేశారు. జిల్లాలో ఉపాధిహామీ పథకం కింద నిర్దేశించిన పనిదినాలు లక్ష్యాలను సాధించడానికి అనుగుణంగా రూట్ మ్యాప్ అమలు చేయడం జరుగుతోందని అన్నారు. రానున్న వేసవి కాలం దృష్ట్యా జిల్లాలో ఎటువంటి త్రాగునీటి సరఫరా కి ఇబ్బందులు లేవని కలెక్టర్ మాధవీలత తెలియ చేశారు. జిల్లాలో కోరుకొండ, గోకవరం, సీతానగరం మెరక ప్రాంతాలు కాగా , రాజానగరం , గోపాలపురం, రంగంపేట లో కొన్ని ప్రాంతాలు అప్ ల్యాండ్ కిందకు వస్తాయని వివరించారు. జిల్లాల్లో త్రాగునీటి సరఫరా కి ఎటువంటి ఇబ్బందులకు తావు లేకుండా 51 హ్యాబిటేషన్స్ పరిధిలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని మాధవీలత పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యూ ఎస్ ఏస్ ఈ - డి. బాలశంకర్ రావు, డ్వామా పీడీ ఏ. ముఖలింగం లు పాల్గొన్నారు.

## అధినేత ఆదేశాలు, సూచనలు పాటిస్తాం

**- టీడీపీ అమలాపురం ఎంపీ అభ్యర్థి హరీష్ బాలయోగి**

**- విజయవాడలో ఎన్నికల శిక్షణ శిబిరానికి హాజరు**



**అమలాపురం,మార్చి 23 (ఆంధ్ర పత్రిక):** రాథ సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించేందుకు ప్రత్యేక ప్రణాళికతో సంసిద్ధం అవుతామని అమలాపురం ఎంపీ అభ్యర్థి హరీష్ బాలయోగి తెలిపారు. దీనికి సంబంధించి పార్టీ తెలుగుదేశం అధినేత చంద్రబాబు చేసిన సూచనలు, ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేస్తామని వెల్లడించారు. విజయవాడలో శనివా రం జరిగిన పార్టీ ఎన్నికల శిక్షణ శిబిరానికి టీడీపీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులు దాట్ల బుచ్చిబాబు (ముమ్మి డివరం), వేగుల జోగేశ్వరరావు(మండపేట), అయితాబత్తుల ఆనందరావు (అమలాపురం), బండారు సత్యానంద రావు(కొత్తపేట) లతో కలిసి హాజరయ్యారు. ఈ మేరకు ఆయన కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అమలాపురం ఎంపీతో పాటు పార్లమెంటు పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

**లోకేష్‌తో నవ్వులు..**

క్షేత్రస్థాయిలో మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకు వెళ్లడంతో పాటు వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొడతామని హరీష్ బాలయోగి స్పష్టం చేశారు. టీడీపీ-జనసేన-బీజేపీ నాయకుల సమన్వయంతో ముందడుగు వేస్తామని తెలిపారు. అమలాపురం పార్లమెంటులో తిరిగి టీడీపీ జెండా ఎగుర వేస్తామని ప్రకటించారు. సమావేశం అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు మధ్య ఆత్మీయత విరబూసింది. ఒకరిపై ఒకరు ఛలోక్తులు విసురుతూ నవ్వులు పూయించారు.

## తులసిపాక గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం



**చింతూరు, మార్చి 23(ఆంధ్ర పత్రిక):** రానున్న ఎన్నికల్లో బిజెపి కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య పేర్కొన్నారు. తులసిపాక గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త సైనికులు లాగా పని చేయాలని బిజెపి కూటమి అభ్యర్థులు గెలుపుకై కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి బుల్లి కొండలు దొర, మండల అధ్యక్షుడు డివిఎస్ రమణారెడ్డి (చిట్టిబాబు) మండల కో కన్వీనర్ కట్టం మత్తయ్య, బిజెపి నాయకులు మడుగు కన్నారావు, ఇరకం శ్రీరాములు, కట్టం బుజ్జి, ఇరకం వెంకటేష్, ముత్తయ్య, కట్టం భాస్కర్, కట్టం. నవీన్,మడివి.రవి, కట్టం, దారయ్య, రాము, సురేష్, కట్టం రాధ, ఇరకం బుచ్చమ్మ, రాములమ్మ, కట్టం సీతమ్మ, బుచ్చమ్మలు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత హక్కుల పరిరక్షణ సిపిఎంతోనే సాధ్యం



**చింతూరు, మార్చి 23(ఆంధ్రపత్రిక):** కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చాక ఏజెన్సీ ప్రాంత ఆదివాసీల హక్కులపై దాడి పెరిగిందని ఏజెన్సీలో హక్కుల పరిరక్షణకు సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం చింతూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా విస్తృత సమావేశాలు నిర్వహించడం జరిగినది. శనివారం నాడు చింతూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఎర్రంపేట, కల్లేరు, మదుగురు, తుమ్మల, పిడుగురాళ్లపల్లి తులసిపాక, గూడూరు గ్రామ శాఖ పరిధిలో ముఖ్య కార్యకర్తలు సమావేశాలు నిర్వహించడం జరిగినది ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, సిపిఎం చింతూరు మండల కమిటీ నాయకులు కార్యదర్శి సీసం సురేష్, నాయకులు పల్లపు వెంకట్, ఎర్రంశెట్టి శ్రీనివాసరావులుముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించడం జరిగినది ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు గిరిజనేతర పేదలు అభివృద్ధి హక్కులు పరిరక్షణ కొరకై సిపిఎం పార్టీ అభ్యర్థులను బలపరచాలని వారి గెలుపు కోసం ప్రతి శాఖ సభ్యుడు సానుభూతిపరుడు కృషి చేయాలని ఏజెన్సీ ప్రాంతాలలో కనీస సౌకర్యాలు ఉన్నాయి అంటే అది సిపిఎం ప్రజాప్రతినిధులు చేసిన కృషి అని ఆదివాసులు చట్టాలు పరిరక్షణ జరగాలంటే సిపిఎం ప్రజా ప్రతినిధులు చట్టసభల్లో కచ్చితంగా ఉండాలని అన్నారు. చింతూరు డివిజన్ వ్యాప్తంగా విద్య వైద్యం రవాణా సౌకర్యాలు విద్యుత్ సౌకర్యాలు ప్రతి గిరిజన గ్రామానికి ప్రజానీకానికి అందుబాటులోకి వచ్చాయి అంటే సిపిఎం పార్టీ ప్రజా ప్రతినిధుల కృషి వాళ్లనే రాబోయే ఎన్నికలలో సిపిఎం అభ్యర్థులను బలపరిచి గెలిపించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పొడియం లక్ష్మణ్, మల్లం సుబ్బమ్మ, రాజ్ కుమార్, ముట్టం రాజయ్య, కారం సుబ్బారావు, కలముల మల్లేష్ సోడా రాములమ్మ, సోడే కమలమ్మ, సోయం భారతి తదితరులు పాల్గొన్నారు.

## బాలికల సంరక్షణ అందరి బాధ్యత



**తిరువూరు, మార్చి 23 (ఆంధ్రపత్రిక):** మహిళలు, ఆడపిల్లలపై రోజు రోజుకి పెరుగుతున్న హింసాత్మక ధోరణి నేపథ్యంలో బాలికల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసిడిఎస్ తిరువూరు సిడిపిఓ జి సత్యవతి సూచించారు. మండలంలోని చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం లు, వైద్యారోగ్య సిబ్బందికి బేటి బచావో- బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సత్యవతి, ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ కే పూజిత మాట్లాడుతూ ఆడపిల్లలకు సమాన అవకాశాలు హక్కులు కల్పించాలన్నారు. లైంగిక వేధింపులు భ్రూణ హత్యలు, బాల్యవివాహాల నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కిశోర బాలికల్లో రక్తహీనత, శారీరిక మానసిక రుగ్మతలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ జి ఝాన్సీ, సూపర్వైజర్లు మధుసూదన్ రెడ్డి, శివకుమారి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

### సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో

# కమిటీ కీలక బాధ్యతలు

**జాతీయ, రాష్ట్ర స్థాయి గుర్తింపు పార్టీలతో కమిటీ ఏర్పాటు..**

**ఫిర్యాదుల నమోదు కోసం జిల్లాలో టోల్ ఫ్రీ నెంబర్ 1800- 425 - 2540 ఏర్పాటు**

**జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీ లత**



**రాజమహేంద్రవరం, మార్చి 23 (ఆంధ్ర పత్రిక):** అన్ని రాజకీయ పార్టీలు మరియు పోటీ చేసే అభ్యర్థులు మోడల్ కోడ్‌కు కట్టుబడి ఉండేలా చూడటం, అలాగే జిల్లాలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణను సులభతరం చేయడం కమిటీ యొక్క ప్రాథమిక బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీ లత పేర్కొన్నారు. శనివారం ఉదయం కలెక్టర్ ఛాంబర్‌లో జాతీయ / రాష్ట్ర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో మోడల్ ప్రవర్తనా నియమావళి ఫిర్యాదులపై జిల్లా స్థాయి ప్రామాణిక కమిటీ తొలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కమిటీ ఛైర్మన్, జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత మాట్లాడుతూ, సహృద వాతావరణం లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించు కోవడం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబందించిన అంశాలపై ఆశావహ దృక్పథం తో చర్చించి వాటికి పరిష్కారం కోసం కమిటీ సభ్యులు సూచనలనీ చెయ్యాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో కమిటి సభ్యులుగా ఏడు జాతీయ) రాష్ట్ర రాజకీయ పార్టీలకు చెందిన వారిని నియమించడం జరిగిందన్నారు.

కమిటీలో రాజకియ పార్టీల ప్రతినిధులు :

బీఎస్పి - పట్నాల విజయ్ కుమార్, బిజెపి - బొమ్ముల దత్తు, ఆమ్ ఆద్మీ పార్టీ - మన్నవ రఘురాం, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎం) - పి. అరుణ్ కిరణ్ ,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ - అరిగెల అరుణ , టిడిపి - కెఎస్ జవహర్ , వైయస్ఆర్ సీపీ జక్కంపూడి రాజాలని కమిటీలో నియమించడం జరిగిందన్నారు.

కమిటి ఛైర్మన్‌గా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాధవీలత, మెంబర్-కన్వీనర్‌గా రుడా విసి బి. బాలస్వామి వ్యవహరిస్తారని మాధవీలత తెలియ చేశారు. ఎన్నికలు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా సజావుగా సాగేందుకు, వివిధ దశల్లో రాజకీయ పార్టీలు, పోటీల్లో పాల్గొనే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి గుర్తించిన వాటిపై కమిటి లో చర్చించి అభిప్రాయాలు పరిగణన లోకి తీసుకుని ఆ మేరకు కమిటి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఏ ఒక్క రాజకీయ పార్టీకానీ అభ్యర్థులు గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఎమ్ సీ సి ఉల్లంఘన చెయ్యకుండా కమిటి సమావేశంలో ఎమ్ సి సి ఉల్లంఘనకి చెందిన అంశాలను చర్చించి అభిప్రాయాలు పరిగణన లోకి తీసుకుని తదుపరి కార్య చరణ రూపొందించడం జరుగుతుందనీ మాధవీలత అన్నారు. స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో అటువంటి వాటిపై చర్చించి సూచనలు అభిప్రాయాలు మేరకు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి లో భాగంగా ఎటువంటి ప్రచారము నిర్వర్తించిన "ఎన్ కోర్" యాప్ ద్వారా అనుమతులకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ర్యాలీల నిర్వహణా సమయంలో కనీస దూరం పాటించడం, గోడలపై ఎటువంటి రాతలు రాయకూడదు అని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రకృతి విపత్తులు, తదితర అత్యవసర పరిస్థితుల్లో కమిటి సమావేశం నిర్వహించి, కమిటీ సభ్యుల అభిప్రాయాలు మేరకు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మాధవీలత అన్నారు. ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ఫిర్యాదుల నమోదు కోసం జిల్లాలో టోల్ ఫ్రీ నెంబర్ 1800- 425 - 2540 కలెక్టరేట్ లో ఏర్పాటు చెయ్యడం జరిగిందనీ , 24 %ఇ% 7 మూడు షిఫ్ట్ లలో ప్రజలకి, రాజకీయా పార్టీలకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. అదే విధంగా ఎన్నికల కమీషన్ టోల్ ఫ్రీ నెంబర్ 1950 కూడా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సి విజిల్ యాప్ ద్వారా ద్వారా వొచ్చే ఫిర్యాదుల విషయంలో 100 నిమిషాల్లో స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతోందని వివరించారు. రాష్ట్రంలో ఎన్నికల షెడ్యుల్ 4 వ విడత లో నిర్వహిస్తున్న మేరకు ఎమ్ సి సి నియమావళిని అనుసరించి ప్రవర్తించాల్సిన నియమ నిబంధనలు పై మరింతగా దృష్టి పెట్టాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న దృష్ట్యా 24 అంశాలకు సంబంధించిన అనుమతులు తప్పనిసరి అని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని, వాటి వివరాలు అందచేశా మన్నారు. ఉల్లంఘనలకు సంబందించి తెలిసి తెలియక చేసినా వాటిపై వివరణ కోరడం జరుగుతుందని, వాటిపై కమిటి సభ్యులు సమక్షంలో చర్చించి అభిప్రాయాలు మేరకు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవ్వరూ ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడ వద్దని విజ్ఞప్తి చేశారు. ఎటువంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసేందుకు సిద్ధంగా అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.జిల్లా స్థాయి ఎమ్ సీ సి స్టాండింగ్ కమిటీ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు , సభ్యులు - కన్వినియర్ బి. బాల స్వామి, సభ్యులు పి. ప్రదీప్ కుమార్

రాజకీయా పార్టీల ప్రతినిధులు - బి.ఎస్.పి. - పి.విజయ్ కుమార్ , టిడిపి - సి హెచ్. మణి కృష్ణ , బి జె పి - బి. రామచంద్ర రావు ,

ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఏ. అరుణ కుమారి , గెడ్డం సాయి బాబా , అప్ - వై . శ్రీనివాస రావు , వై ఎస్ అర్ సిపి - కే . రాజశేఖర్ లు పాల్గొన్నారు.

### పవన్ కళ్యాణ్‌ను విమర్శించే అర్హత

## మార్గాని భరత్‌కు లేదు..



**రాజమహేంద్రవరం, మార్చి 23( ఆంధ్ర పత్రిక):** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ కు లేదని జనసేన పార్టీ రాజమండ్రి సమన్వయకర్త అత్తి (అనుశ్రీ) సత్యనారాయణ మండిప డ్డారు. శనివారం స్థానిక సాయికృష్ణ థియేటర్ వద్ద ఉన్న ఆయన కార్యాల యంలో ఏర్పాటుచేసిన మీడియా సమా వేశంలో మాట్లాడుతూ పిఠాపురంలో పవన్ కళ్యాణ్‌కు డిపాజిట్లు రావంటూ భరత్ రామ్ చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా బదులిచ్చారు. 25% కమిషన్ కోసం ప్రజల సొమ్మును ఇస్తానుసారం ఖర్చు చేసి నీతి కబుర్లు చెప్పడం భరత్ కే చెల్లిందన్నారు. నిత్యం భరత్ పక్కనే ఉండే కాంట్రాక్టర్ మార్గాని సురేష్ కనుసన్నల్లోనే మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి అన్ని పనులు జరగడం వెనుక ఉన్నది నువ్వు కాదా అని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత వాలంటీర్లను పిలువకూ డదని తెలిసి అహంకారంతో పిలిచి వారి ఉద్యోగాలను ఇరకాటంలో పెట్టారన్నారు. ఆధారాలు ఉన్నాయి కాబట్టే అధికారులు వారి పని వారు చేశారని తెలిపారు. ప్రజలకు చేసిన మేలు ఏమి లేదు కనుక టీడీపీ జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్‌పై ఇంటింటికీ వెళ్లి దుష్ప్రచారం చేయ మని భరత్ చవకబారు రాజకీయాలకు తెరలేపారని మండిపడ్డారు. ఓట్లు కోసం ప్రలోభపెట్టడానికి చీరలు పంచి మహిళ దినోత్సవం కానుక అని బుకాయింపు దేనికన్నారు. హడావుడిగా పనికిరాని పట్టాలు ఇచ్చి ప్రజల చేత చీవాట్లు తిన్న వైసిపినేతలు ఎన్నికల తర్వాత ఇంటికే పరిమితమవుతారన్నారు. రౌడీలకు, బ్లేడ్ బ్యాచిలకు పదవులిచ్చి నెత్తిన పెట్టుకునే మార్గాని భరత్ వంటి వారికి ప్రజా ప్రతినిధులుగా పోటీ చేసే హక్కులేదన్నారు. కందుకూరి వీరేశలింగం పార్కులో వీరేశలింగం విగ్రహం పెట్టడానికి ముందుకు వచ్చిన స్థానికులను అడ్డుకునే ప్రయత్నం చేసి ఛీ కొట్టించుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. వైసీపీ నాయకులు భరత్ ని నమ్మరని, భరత్ ఏమో వార్డు నాయకులను నమ్మరని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తున్న భరత్ కు ఈ ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రాకుండా ఓడించాలని జనసేన నాయకులు, వీరమహిళలు, కార్యకర్తలకు అనుశ్రీ పిలుపునిచ్చారు.

## గన్నవరం జనసేన అభ్యర్థిగా గిడ్డి



**అమలాపురం, మార్చి 23, ఆంధ్ర పత్రిక:** పి గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థిగా జనసేన నాయకుడు గిడ్డి సత్యనారాయణ ఆ పార్టీ అధిష్టానం ప్రకటించింది. గతంలో తెలుగుదేశం పార్టీ ఈ నియోజకవర్గం నుంచి మహాసేన రాజేష్ ను తొలిత అభ్యర్థి గా ప్రకటించారు. అయితే రాజేష్ అభ్యర్థిత్వంపై వ్యతిరేకిత వ్యక్తమవడంతో పాటు హిందూ సంఘాలు చేసిన ఆందోళన నేపథ్యంలో టిక్కెట్ మార్పు అనివార్యమైంది. దీంతో బీజేపీ చేరికత ఈ స్థానం బిజెపికి ఇస్తారని ప్రచారం జరిగింది. అయితే హైదరాబాద్లో పోలీస్ శాఖలో పనిచేసి స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన గిడ్డి సత్యనారాయణలో రెండు నెలల క్రితం జనసేనలో చేరారు. గన్నవరం నియోజకవర్గానికి చెందిన సత్యనారాయణని ఆ పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో కోనసీమ జిల్లాలో జనసేనకు రెండు స్థానాలు ప్రకటించినట్లు అయింది.

## 50వేల మెజారిటీతో బత్తుల గెలుపు ఖాయం



**కోరుకొండ, మార్చి 23 (ఆంధ్రపత్రిక) :** ఏ పదవి ఆశించకుండానే నియోజకవర్గంలో ఎన్నో సేవలు అందించిన జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అభ్యర్థి భక్తుల బత్తుల బలరామకృష్ణ 50 వేల మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం బత్తుల బలరామకృష్ణతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. వైయస్సార్ ప్రభుత్వ హయాంలో ఎంతో అవినీతి జరిగిందని ఆరోపించారు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించాలని విమర్శించారు. నియోజక వర్గంలో బలరామకృష్ణ ఎన్నో సేవలందించారని, ముంపు ప్రాంతాలలో పర్యటించి వారిని ఆదుకున్నారని తెలియజేశారు. అంబులెన్స్ ఏర్పాటు చేయడం, ఎంతోమంది బాధితులకు సహాయం అందించడం జరిగిందన్నారు. జనసేన తెలుగుదేశం బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు అందరి సహకారంతో భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ మండల శాఖ కోకన్వీనర్ ముక్క రాంబాబు, సీనియర్ నాయకులు తన్నీరు తాతాజీ, మట్ట నాగేశ్వరరావు, తెలగంశెట్టి శివ, వేమగిరి నాగభూషణం తదితరులు మాట్లాడారు.

## రెడ్డి పంతులు సత్రంలో విశేష అన్నదానం



**కోరుకొండ, మార్చి 23 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా స్థానిక విజయాల వెంకటరెడ్డి పంతులు సత్రంలో విశేష అన్నదాన కార్యక్రమం జరుగుతోంది. సత్రం కార్యనిర్వాహణాధికారి పాటి సత్యనారాయణ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారి అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు స్వామివారి దర్శనం తర్వాత, మధ్యాహ్నా, రాత్రి భోజనం సదుపాయం సత్రం అధికారులు కల్పిస్తున్నారు. ప్రతి ఏట ఎంతో ఘనంగా ఈఅన్నదాన కార్యక్రమం జరుగుతుంది. ఈకార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సమయ పాలన మత విశ్వాసానికి ముస్లింలు ప్రతీక

**మసీదులో నమాజ్ అనంతరం డా. పెమ్మసాని**

**గుంటూరు, మార్చి 23 (ఆంధ్రపత్రిక):** సమయ పాలన, మత విశ్వాసానికి ముస్లిం సోదరులు పెట్టింది పేరు అని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరులోని స్థానిక లాలాపేటలో గల ఎక్బాల్ మసీదులో శనివారం జరిగిన ఉపవాస విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెమ్మసాని పాల్గొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ప్రవక్త ఆదేశానుసారం ముస్లిం సోదరులు ప్రతిష్టాత్మకంగా నెలపాటు పాటించే కఠోర ఉపవాస దీక్షలలో భాగంగా 12వ రోజు జరిగిన రోజా విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కాగా మసీదులో ప్రత్యేక



పూజలు, నమాజ్ కార్యక్రమాల్లో పెమ్మసాని పాల్గొన్నారు. గుంటూరులోని స్థానిక ఎల్బీ మార్కెట్ మాయా బజార్ లో శనివారం జరిగిన ఇఫ్తార్ విందులో డా. పెమ్మసాని పాల్గొన్నారు. సుమారు 500 మంది ముస్లిం సోదరులు పాల్గొనగా పెమ్మసాని ఈ విందులో వడ్డన చేశారు. ఈ కార్యక్రమాల్లో పెమ్మసానితో పాటు గుంటూరు తూర్పు నియజకవర్గ టీడీపీ అభ్యర్థి మొహమ్మద్ నసీర్ అహ్మద్, టీడీపీ నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ తదితర ముస్లిం సోదరులు పాల్గోన్నారు. అలాగే గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని తారకరామ నగర్లో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలోనూ గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డా. పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు తూర్పు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి మహమ్మద్ నసీర్ అహ్మద్, నగర టీడీపీ అధ్యక్షుడు దేగల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్ కోసమే పొత్తులు..



(మొదటిపేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ.. కూనం వీరభద్రరావుకు వైసీపీ నాయకులతో సంబంధాలున్నాయన్నారు. సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఫెక్సీల్లో జగన్, వైసీపీ నేతల ఫోటోలు ఉన్నాయని.. దీనికి సమాధానం చెప్పకుండా తిరిగి తమపై దాడి చేసేందుకు వైసీపీ ప్రయత్నం చేస్తోందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చేశారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ క్యాపిటల్‌గా మార్చిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. గతంలో కాకినాడ ఎమ్మెల్యే డ్రగ్స్ కేసులో ఇరుక్కుంటే.. ఆ కేసులో ఇప్పటిరవకు ఎటువంటి పురోగతి లేదన్నారు. వైసీపీ నేతల అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని.. ఈ ఎన్నికల్లో ప్రజలు జగన్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. డ్రగ్స్ మాఫియా నుంచి ఆంధప్రదేశ్‌ను కాపాడుకోవల్సిన అవసరం ప్రజలపైనే ఉందన్నారు. ఇకపోతే ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకమని, ఎన్నికల యుద్ధంలో గెలిచి తీరాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చంద్రబాబు అధ్యక్షతన విజయ వాడలో జరిగిన టీడీపీ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల్లో పొత్తు పెట్టుకోలేదని.. రాష్ట్ర భవిష్యత్తు కోసం కలిసి ముందుకెళ్తున్నామన్నారు. వైసీపీ కుట్రలను రాష్ట్ర ప్రజలు తిప్పికొట్టాలన్నారు. గెలుపే ధ్యేయంగా ముందుకెళ్లాలని శ్రేణులకు పిలుపు నిచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తరపున ఏ అభ్యర్థి పోటీ చేసినా గెలిపించాలని, మూడు పార్టీల నాయకులు సమన్వయంతో ముందుకెళ్లాలని చంద్రబాబు సూచించారు. రాజకీయ పార్టీ ప్రయోజనం కోసమో.. గెలిచే అభ్యర్థుల ప్రయోజనాల కోసం తాను ఆలోచించడం లేదని రాష్ట్ర భవిష్యత్తు కోసమే ఆలోచిస్తున్నట్లు చెప్పారు. గాడి తప్పిన పాలనను గాడిలో పెట్టడమే తన ముందున్న లక్ష్యమని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. చాలా కసరత్తు తర్వాత అభ్యర్థులను ఎంపిక చేశామన్నారు. సర్వేల ఆధారంగా టికెట్లు కేటాయించినట్లు తెలిపారు. పార్టీలో ఎప్పటినుంచో ఉంటున్న కొందరికి టికెట్లు ఇవ్వలేకపోయామని.. వైసీపీని బలంగా ఎదుర్కొనేందుకు కొన్ని నిర్ణయాలు తీసుకోవల్సి వచ్చినట్లు చంద్రబాబు వివరించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రతి కార్యకర్త, ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఓట్లు చీలకూడదనే లక్ష్యంతో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ముందుకు వచ్చారని మన లక్ష్యం కూడా అదేనని చంద్రబాబు తెలిపారు. పొత్తులపై అసత్యాలు ప్రచారం చేస్తూ వైసీపీ కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. వైసీపీ అసత్య ప్రచారాలను నమ్మకుండా.. కూటమి అభ్యర్థులనే రాష్ట్ర వ్యాప్తంగా గెలిపించాలని కోరారు. తాను 160 నియోజకవర్గాల్లో 160 సభల్లో పాల్గొంటానని.. 160 నియోజకవర్గాల్లో కూటమిని గెలిపించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎన్నికల వేళ అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలని టిడిపి అధినేత చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో రౌడీయిజం, అధికార దుర్వినియోగం కనిపిస్తోందని చెప్పారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే తాము పొత్తు పెట్టుకున్నామని అదే అభిప్రాయంతో జనసేన ముందుకు వచ్చిందని తెలిపారు. పద్ధతి ప్రకారం రాజకీయం చేసిన వ్యక్తి పవన్ కల్యాణ్ అని అన్నారు. పొత్తులో భాగంగా 31 మందికి సీట్లు ఇవ్వలేకపోయామని సీట్లు రానివారు కష్టపడలేదని కాదు.. రాష్ట్రంకోసం త్యాగం చేస్తున్నారని చంద్రబాబు అన్నారు.

## వాస్తవాలు మాట్లాడాలి

(మొదటిపేజీ తరువాయి)

కృష్ణదేవరాయలు తప్పుబట్టారు. శనివారం సచివాలయానికి వచ్చిన ఆయన రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని కలిసి వైకాపా నేతలపై ఫిర్యాదు చేశారు. విశాఖ డ్రగ్స్ వ్యవహారంలో ఎలాంటి ఆధారాల్లేకుండా వైకాపా ఆరోపణలు చేస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. పార్టీ అధికారిక ఎక్స్ ఖాతాలో తనపై దుష్ప్రచారం చేస్తున్నా రని అందుకు సంబంధించిన ఆధారాలు సమర్పించారు. ఈ కేసులో సీబీఐ విచారణ కొనసాగుతోందని, నిజనిర్ధరణ కాకుండానే తన ప్రతిష్ఠకు భంగం కలిగేలా దుష్ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎలాంటి సంబంధం లేకపోయినా ఆరోపణలు చేయడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందని స్పష్టం చేశారు. తనపై దుష్ప్రచారం చేసిన వైకాపా నేతలపై చర్యలు తీసుకోవాలని ఈసీని కోరారు.

## కవితకు కస్టడీ పొడిగింపు..

(మొదటిపేజీ తరువాయి)

పొడిగించింది. అలాగే ఆమెకు మెడికల్ చెకప్ చేయిస్తున్నామని ఇడి కోర్టుకు వివరించింది. కస్టడీ ముగియడంతో శనివారం కోర్టులో కవితను మాజరు పర్చిన ఇడి, మరో ఐదు రోజుల కస్టడీ కోరింది. అయితే కోర్టు కేవలం మూడ్రోజులు మాత్రమే అనుమతించింది. అంతకుముందు తమ విచారణకు కవిత సహకరించడం లేదని ఈడీ ఆరోపించింది. సమీర్ మహీంద్రతో కలిపి కవితను ప్రశ్నించాలని తెలిపింది. లిక్కర్ స్కామ్ లో రూ.కోట్లలో కిక్ బ్యాక్‌లు అందాయని ఈడీ పేర్కొంది. సౌత్‌గ్రూప్‌కు రూ.100కోట్లు చేరాయని ఆరోపించింది. కవిత ఫోన్ డేటాను తొలిగించినట్లు తమ దర్యాప్తులో తేలిందని ఈడీ కోర్టుకు తెలియజేసింది. అలాగే ఆమె కుటుంబ సభ్యుల వివరాలను ఇవ్వడం లేదని ఈడీ తరఫు లాయర్ ఆరోపించారు. కవిత మేనల్లుడి వ్యాపారానికి సంబంధించిన వివరాలు అడినట్లు ఈడీ తెలిపింది. ప్రస్తుతం కవిత మేనల్లుడి ఇంట్లో సోదాలు జరుగుతున్నాయని ఈడీ పేర్కొంది. కవితను ఆమె మొబైల్ ఫోన్‌కు సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ నివేదికతో విచారిస్తున్నామని ఈడీ తరఫు లాయర్ తెలియజేశారు. సోదాల్లో మేనల్లుడి ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## విషమ పరిస్థితుల్లో ఎపి ప్రజాస్వామ్యం

(మొదటిపేజీ తరువాయి)

ఓట్లతో గెలిచి భారీ మెజార్టీ వచ్చిందని వైకాపా నేతలు గొప్పలు చెప్పారని విమర్శించారు. ఓటర్ పోల్ అనేది వాలంటీర్లు ఎప్పుడో సేకరించి పెట్టారన్నారు. పోలీసులు పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రధాని సభకు వెళ్లారని ఒక వ్యక్తిని చంపడం సరికాదన్నారు. ఏపీలో ప్రజాస్వామ్యం విషమ పరిస్థితుల్లో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియకు వాలంటీర్లను దూరంగా ఉంచాలని డిమాండ్ చేశారు.

## డిజిలాకర్‌లో మార్పులకు శ్రీకారం

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రం అందుబాటులోకి తీసుకువచ్చే ఆలో చనలో ఉంది. ఇందుకు అనుగుణంగా డిజిలాకర్‌లో మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. ఇది అందుబాటులోకి వస్తే ఒక్క ఆధార్‌లో మార్చుకుంటే సరిపోతుందని చెబుతున్నారు. మారిన చిరునామాను ఆధార్‌లో అప్‌డేట్ చేస్తే సరిపోతుంది. దీంతో పాన కార్డు, ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, బీమా పత్రాలు, ధ్రువీకరణ పత్రాలు వంటి అన్ని పత్రాల్లోనూ చిరునామా దానంతట అదే మారేలా డిజిలాకర్‌ను సులభతరం చేసేందుకు యుఐడిఎఐ యత్నిస్తోంది. ఆయా ప్రభుత్వ విభాగాల సహకా రంతో దీన్ని సాకారం చేయనుంది. ఆధార్ కార్డులో చిరునామా మారితే డిజిలాకర్‌లో స్టోర్ అయిన డ్రైవింగ్ లైసెన్స్‌లోనూ చిరునామా మారేలా ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖతో చర్చలు ఆరంభించింది. ఆదాయ పన్ను శాఖ సహకారంతో పాన్ కార్డులోనూ ఇలాంటి మార్పులకు వీలు కల్పించటంపై దృష్టి సారించింది. ప్రస్తుతం ఆధార్‌కార్డులో చిరునామా మారితే మిగతా పత్రాల్లో వివరాలను విడివిడిగా అప్‌డేట్ చేసుకోవాల్సి వస్తోంది. ఉదాహరణకు– డ్రైవింగ్ లైసెన్స్‌లో చిరునామాను మార్చుకోవాలంటే కేంద్రీకఅత పోర్టల్‌లో విడిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తును నింపి, రవాణా శాఖ కార్యాలయ అధికారులకు సమర్పించాల్సి వుంటుంది. అయితే ఈ కొత్త విధానం అందుబాటులోకి వస్తే ఇటువంటి ఇబ్బందులు వుండవని యుఐడిఎఐ వెల్లడిస్తోంది. దీంతో అన్ని పత్రాల్లోనూ మార్చేందుకు వేర్వేరు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది.

## విరాళాలు లేకుండా పార్టీని నడపలేం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల బాండ్ల స్కీమ్‌ను కేంద్రం ప్రవేశపెట్టిందని తెలిపారు. విరాళాలు లేకుండా ఏ రాజకీయ పార్టీని నడపడం సాధ్యం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు.గుజరాత్లోని గాంధీనగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల బాండ్ల అంశాన్ని ప్రస్తావించారు. "అరుణ్ జైట్లీ ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఈ పథకం గురించి జరిగిన చర్చల్లో నేను కూడా పాల్గొన్నా. ఆర్థిక వనరులు లేకుండా ఏ పార్టీ మనుగడ సాధించలేదు. కొన్ని దేశాల్లో రాజకీయ పార్టీలకు ప్రభుత్వమే నిధులు సమకూరుస్తుంది. మన దగ్గర అలాంటి వ్యవస్థ లేదు. అందుకే కేంద్రం ఈ స్కీమ్ను తీసుకొచ్చింది. దీని వెనుక ప్రధాన ఉద్దేశం.. పార్టీలు నేరుగా నిధులు పొందేందుకే. అయితే, అధికారంలో ఉన్న పార్టీ మారితే సమస్యలు తలెత్తుతాయన్న కారణంతో దాతల పేర్లను బయటపెట్టలేదు" అని గడ్కరీ వెల్లడించారు. ఇదీ చదవండి: దర్యాప్తును ఎదుర్కొంటున్న కంపెనీల భూరి విరాళం"క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలి. నిధుల్లేకుండా పార్టీలు ఎన్నికల్లో ఎలా పోరాడుతాయి? విరాళాల్లో పారదర్శకత ఉండాలన్న మంచి ఉద్దేశంతోనే మేం ఈ బాండ్ల పథకాన్ని ప్రవేశపెట్టాం. ఇందులో ఏవైనా లోటుపాట్లు ఉన్నట్లు సుప్రీంకోర్టు గుర్తిస్తే.. సరిదిద్దమని పార్టీలను కోరాల్సింది. అలాంటి ఆదేశాలు వస్తే... పార్టీలన్నీ కలిసి కూర్చుని దీనిపై చర్చించుకోవాలి" అని కేంద్రమంత్రి పేర్కొన్నారు. ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేస్తూ ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. అనంతరం కోర్టు ఆదేశాల ప్రకారం బాండ్ల వివరాలన్నింటినీ ఈసీకి ఎస్బీఐ సమర్పించగా.. కేంద్ర ఎన్నికల సంఘం వాటిని వెబ్సైట్లో ఉంచింది.

## అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలి..



(మొదటిపేజీ తరువాయి)

తెలిసిందే. మహాసేన రాజేశ్‌ను అభ్యర్థిగా ఖరారు చేశారు. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో ఆ సీటును జనసేనకు కేటాయించారు. పి.గన్నవరం నియోజకవర్గ నేతలతో శనివారం జనసేన కార్యాలయంలో పవన్ సమావేశం నిర్వహించారు. పి.గన్నవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గిడ్డి సత్యనారాయణకు ఎన్నికల నియమావళి, నిబంధనలతో కూడిన పత్రాలను అందజేశారు. అభ్యర్థులను ప్రకటించిన అనంతరం పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలు ఏపీ దశదిశను నిర్దేశించేవని.. ప్రతి స్థానం కీలకమేనని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ నేతలు దౌర్జన్యాలు, అక్రమాలకు పాల్పడి కనీసం నామినేషన్ వేసే పరిస్థితి కూడా లేకుండా చేశారని అన్నారు. వాటిని తట్టుకొని పి.గన్నవరం నియోజకవర్గంలో జనసేన నాయకులు అంతా ఒక మాట మీద నిలబడ్డారని చెప్పారు. స్థానిక రాజకీయ పరిణామాలకు అనుగుణంగా ఇతర పక్షాలతో కలసి సత్తా చాటారని తెలిపారు. ఇదే స్ఫూర్తిని సార్వత్రిక ఎన్నికల్లో కూడా కొనసాగించాలని చెప్పారు. పి.గన్నవరం నియోజకవర్గంలో ఖచ్చితంగా జనసేన గెలుస్తుందని పవన్ కళ్యాణ్ ధీమా వ్యక్తం చేశారు.

## డ్రగ్స్‌పై పారదర్శక విచారణ జరగాలి

(మొదటిపేజీ తరువాయి)

ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ వైపు ఉన్నాయని వివరించారు. గత 10 ఏళ్లలో రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాలకు కేరాఫ్ గా మార్చేశారని షర్మిల విరుచుకుపడ్డారు. డ్రగ్స్ రవాణా, వాడకంలో నంబర్ వన్ అనే ముద్ర పడిందన్నారు. '25 వేల కేజీల మాదక ద్రవ్యాలు బ్రెజిల్ నుంచి విశాఖ తీరం చేరాయి. తమ తప్పు లేదని ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్రాల నిఘా వ్యవస్థ సాయం లేకుండా వేల కోట్ల డ్రగ్స్ తీరానికి ఎలా చేరుతాయి? డ్రగ్స్ మాఫియాతో లింకులు లేకుంటే ఇది సాధ్యమయ్యే పనేనా? మీ అండ దండలతో డ్రగ్స్ రవాణాలో ఏపీ సేఫ్ హెవెన్‌గా మారింది. తెర వెనుక ఎవరున్నా నిజాలు నిగ్గు తేల్చాలని సీబీఐని కోరాం. ఆసియాలో అతి పెద్ద డ్రగ్ డీల్ మాఫియా వెనుక ఎవరున్నారో తేల్చాలి. పారదర్శక విచారణ కోసం సిట్టింగ్ జడ్జితో కమిటీ వేయాలి అని' కేంద్ర ప్రభుత్వాన్ని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

## మేమంతా సిద్ధం సభలు విజయవంతం చేద్దాం

(మొదటిపేజీ తరువాయి)

తిరుపతి పార్లమెంట్ పరిధిలో శ్రీకాళహస్తి, నాయుడుపేటలో బహిరంగ సభలు ఉంటాయని తెలిపారు. గతంలో సిద్ధం సభలు విజయవంతంగా జరిగాయన్నారు. ప్రొద్దుటూరు, ఎమ్మిగనూరు, నంద్యాలలో బహిరంగ సభలు నిర్వహిస్తామన్నారు. మార్చి 30 గుత్తిలో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఏప్రిల్ 1న కదిరిలో ఇఫ్తార్ విందు, ఏప్రిల్ 2న పీలేరులో బహిరంగ సభ ఏర్పాటు చేశామన్నారు. 3, 4 తేదీల్లో చిత్తూరు, తిరుపతి జిల్లాలో 'మేము సిద్ధం' సభలు నిర్వహిస్తామన్నారు. సభలు విజయవంతం చేసేందుకు అన్ని నియోజక వర్గాలు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు.

## అరెస్ట్,కస్టడీపై హైకోర్టుకు కేజ్రీవాల్

(మొదటిపేజీ తరువాయి)

రిమాండ్‌ను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. తన పిటిషన్‌ను అత్యవసరంగా ఆదివారం లోపు విచారించాలని విజ్ఞప్తి చేశారు. లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు గురువారం రాత్రి అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా ఏడు రోజులు ఈడీ కస్టడీకి కోర్టు అనుమతిచ్చింది. తాజాగా ఈ రిమాండ్‌ను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఎమర్జెనీగా 24 గంటల్లో విచారించాలని ఆయన కోరారు. లిక్కర్ స్కామ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌కు ఈడీ అధికారులు వరసగా తొమ్మిది సార్లు సమన్లు జారీచేశారు. 9 సార్లు ఆయన సమన్లను దాటవేశారు. అరెస్ట్ విషయంలో జోక్యం చేసుకోలేమని.. విచారణ నుంచి స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించడంతో గురువారం రాత్రి కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు. ఇక శుక్రవారం రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీవాల్‌ను 7 రోజుల ఈడీ కస్టడీకి ఇచ్చింది. తన అరెస్ట్, రిమాండ్ అక్రమం అని కేజ్రీవాల్ పిటిషన్‌లో ఆరోపించారు. తనను వెంటనే విడుదల చేయాలని పిటిషన్‌లో ఆయన కోరారు. ఇక లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్ ముఖ్య కుట్రదారు అని ఈడీ రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. కేజ్రీవాల్ మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవితతో సంప్రదింపులు జరిపారని ఆరోపించింది. ఢిల్లీలో న్యూ లిక్కర్ పాలసీ రూపకల్పనలో ముఖ్యమంత్రి ప్రమేయం ఉందని పేర్కొంది. ఇదిలా ఉంటే లిక్కర్ స్కామ్‌తో తనకేం సంబంధం లేదని అరవింద్ కేజ్రీవాల్ తోసిపుచ్చుతున్నారు. మరీ తాజా పిటిషన్‌పై హైకోర్టు ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

## భారీ ప్రచారానికి కాంగ్రెస్ నిర్ణయం..

**హైదరాబాద్,మార్చి 23 (ఆంధ్రపత్రిక):** లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధమవుతోంది. తెలంగాణ నుంచే దేశ వ్యాప్తంగా ప్రచారం ప్రారంభించనుంది. ఏప్రిల్ మొదటి వారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రచార సభకు రానున్నారు. ఈ సందర్భంగా తుక్కుగూడలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు కాంగ్రెస్ నేతలు కసరత్తు చేస్తున్నారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. సార్వత్రిక సమరంలో గెలుపే లక్ష్యంగా ఆరోజు మేనిఫెస్టో విడుదల చేయను న్నారు. లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత కాంగ్రెస్ ఏర్పాటు చేస్తున్న మొదటి సభ ఇదే కావడంతో ఆ పార్టీ ఎంతో ప్రతిష్టా త్మకంగా తీసుకుంది. సభ సక్సెస్ చేయడానికి నేతలు కష్టపడుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రులు తుక్కుగూడ మైదానాన్ని సందర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా తుక్కుగూడలో సోనియా తదితరులతో భారీ బహిరంగ సభ నిర్వహించి ఆరు గ్యారెంటీలను ప్రకటించారు. ఈ క్రమంలో అదే సెంటిమెంటుతో తెలంగాణ కాంగ్రెస్ ఏప్రిల్ మొదటి వారంలో తుక్కుగూడలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణ యించింది.

ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీతోపాటు పలువురు ఏఐసీసీ ముఖ్యనాయకులు హాజర వుతారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇటీవల ఏఐసీసీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోను తెలుగులో ఇక్కడ మల్లికార్జున ఖర్గే విడుదల చేస్తారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత ఏర్పాటు చేస్తున్న ఈ సభ నుంచే ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టనున్నట్టు కాంగ్రెస్ వర్గాలు వెల్లడిం చాయి. ఈ మేరకు ముఖ్యమంత్రి, రేవంత్‌రెడ్డి ఇతర ముఖ్య నాయకులు కలిసి నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

## ఇండియా కూటమిలో మరో చీలిక..

**బీహార్,మార్చి 23:** ఇండియా కూటమిలో మరో చీలిక వచ్చేటట్టు కనిపిస్తోంది. బీహార్‌లో కాంగ్రెస్ పార్టీతో ఆర్జేడీ సీట్ల లెక్క ఇంకా తేలలేదు. కానీ సంకీర్ణ ధర్మాన్ని మాత్రం రాష్ట్రీయ జనతా దళ్ పార్టీ విస్మరించింది. ఏకపక్షంగా 13 చోట్ల ఆర్జేడీ అభ్యర్థులను ఖరారు చేసింది. బీహార్ తొలి విడతలో ఉన్న 4 నాలుగు స్థానాలు ఇందులో ఉన్నాయి. ఆర్జేడీ ఏకపక్షంగా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం రుచించడం లేదు. సివాన్, కతిహార్, మధుబని నియోజకవర్గాలకు ఆర్జేడీ అభ్యర్థులను వెల్లడించింది. ఈ మూడు సీట్లను సీపీఎం ఎంఎల్ కూడా ఆశిస్తోంది. కతిహార్ స్థానం కోసం కాంగ్రెస్, సీపీఎం ఎంఎల్ మధ్య గట్టి పోటీ నెలకొంది. మధుబని సీటు కోసం ఆర్జేజీ, సీపీఐ, సీపీఎం పోటీ పడుతున్నాయి. కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీ సీట్ల కోసం చర్చలు జరుపుతుండగా ఆర్జేడీ అధినేత 13 మంది అభ్యర్థులను ప్రకటించారు. ముస్లిం, యాదవ్, కుష్వాహ్ ఓటు బ్యాంకును దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులను ప్రకటించారు.బంకా– జై ప్రకాశ్ యాదవ్, సరన్– రోహిణి ఆచార్య, ఉజియార్పూర్– అలోక్ మెహతా, పట్లిపుత్ర–మీసా భారతి, బక్సర్– సుధాకర్ సింగ్, జెహనాబాద్– సురేంద్ర యాదవ్, ముంగర్– అనిత్ మహతో, మధుబని– అష్రఫ్ అలి ఫాత్మీ, వైశాలి– రామా సింగ్‌తో 13 నియోజకవర్గాలకు ఆర్జేడీ అభ్యర్థులను ప్రకటించింది. మరోవైపు సీపీఎం ఎంఎల్, సీపీఐ, సీపీఎం కూడా మూడు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించాయి. అరాకు సుదామ ప్రసాద్, అవదేష్– రాయ్ బెగుసరాయ్, ఖగారియాకు సంజయ్ కుష్వాహాను ప్రకటించాయి. ఇదిలా ఉంటే ఇటీవలే ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌తో చర్చలు జరుపుతున్నామని.. కాంగ్రెస్‌కు సీట్లు ఇస్తామని చెప్పుకొచ్చారు. ఓ వైపు చర్చలు జరుగుతుండగానే.. ఇంకో వైపు అభ్యర్థులను ప్రకటించేసింది. దీనిపై కాంగ్రెస్ ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. బీహార్‌లో మొత్తం 40 పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. ఎన్డీఏ కూటమిలో కూడా ఇటీవల సీట్ల పంపకాలు పూర్తయ్యాయి. బీజేపీకి 17, జేడీయూకి 16, మిగతా స్థానాలు మిత్రపక్షాలకు కేటాయించారు. ఈసారి బీజేపీనే ఒక సీటు ఎక్కువ తీసుకుంది. ముఖ్యమంత్రి నీతీష్ కుమార్.. బీజేపీ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన ఐఈడీ పేలుడులో ఇద్దరు జవాన్లు గాయపడ్డారని పోలీసు అధికారి శనివారం తెలిపారు. గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీప్రాంతంలో శనివారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో వివిధ భద్రతా బలగాలకు చెందిన సిబ్బంది నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌లో ఉండగా కాల్పులు జరిగినట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. మావోయిస్టుల కంచుకోటగా భావించే బీజాపూర్, దంతేవాడ, సుక్మా జిల్లాల ట్రై జంక్షన్‌లో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ , 'బస్తర్ ఫైటర్స్', సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, దాని ఎలైట్ యూనిట్ కోబ్రా (కమాండో బెటాలియన్ ఫర్ రిజల్యూట్ యాక్షన్) మరియు మూడు జిల్లాల నుంచి ఒక స్పెషల్ టాస్క్ ఫోర్స్ కి చెందిన సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. శుక్రవారం సాయంత్రం ఈ ఆపరేషన్ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రాజధాని రాయ్‌పూర్‌కు 450 కిలోమీటర్ల దూరంలోని పిడియా గ్రామ సమీపంలోని అటవీప్రాంతాన్ని భద్రతా బలగాలు చుట్టుముట్టినప్పుడు నక్సలైట్లు కాల్పులు జరిపారని, దీంతో ఇరువర్గాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయని ఆయన చెప్పారు. కాల్పుల అనంతరం, ఇద్దరు నక్సలైట్ల మృతదేహాలతో పాటు ఆయుధాలు కూడా అక్కడి నుంచి స్వాధీనం చేసుకున్నామని అధికారి తెలిపారు. ఇద్దరు మావోయిస్టులు ఎవరనేది ఇంకా నిర్ధారణ కాలేదని, ఆ ప్రాంతంలో ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని ఐజీ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి అదే ఆపరేషన్‌లో భాగంగా దంతెవాడ–సుక్మా సరిహద్దులో మావోయిస్టులు అమర్చిన ప్రెజర్ ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్ (ఐఈడీ) పేలడంతో బస్తర్ ఫైటర్స్‌కు చెందిన ఇద్దరు జవాన్లు గాయపడ్డారని ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. సుక్మా జిల్లాలోని జాగర్‌గుండ పోలీస్ స్టేషన్ పరిధిలోని దొడితుమ్నార్ గ్రామ సమీపంలోని అటవీప్రాంతంలో అంతర్ జిల్లా సరిహద్దులో ఉన్న అటవీప్రాంతాన్ని చుట్టుముట్టినప్పుడు పేలుడు సంభవించిందని ఆయన చెప్పారు. గాయపడిన జవాన్లను బస్తర్ ఫైటర్స్–దంతెవాడకు చెందిన కానిస్టేబుళ్లు వికాస్ కుమార్ కర్మ, రాకేష్ కుమార్ మార్కంగా గుర్తించారు. తదుపరి చికిత్స కోసం రాయ్‌పూర్‌కు విమానంలో తరలించే ముందు ఇద్దరినీ స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.

## ఢిల్లీలో రౌడీయిజం మొదలయ్యింది..

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల్లోకి వెళ్లేందుకు అడ్డుకోవడం సరికాదని మండి పడ్డారు. 'ఢిల్లీలో రౌడీయిజం మొదలైంది. పోలీసుల చర్యలో అర్థమవుతోంది. ఇక్కడ శాంతి భద్రతలు అమల్లో లేవు. మీరు మమ్మల్ని పార్టీ ఆఫీసు వెళ్లేందుకు అడ్డుకుం టున్నారు. తమ పార్టీ అభ్యర్థులు లోక్ సభ ఎన్నికల్లో ఎలా పోటీ చేయాలి..? తమను నియంత్రించే అధికారం పోలీసులకు ఎక్కడి నుంచి వచ్చింది. తమ పార్టీ నేతలపై జరుగుతున్న వివక్ష గురించి కేంద్ర ఎన్నికల సంఘం కలుగజేసుకోవాలి. ఇదే అంశం గురించి మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని కోరాం. ఢిల్లీలో పోలీసుల దూకుడుపై ఈసీ చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాం అని' సౌరభ్ భరద్వాజ్ ట్వీట్ చేశారు. పార్టీ కార్యాలయానికి సీల్ వేయడం ఏంటీ అని మంత్రి అతిషి మండిపడ్డారు. ఇది రాజ్యాంగాన్ని విస్మరించడమేనని విరుచుకుపడ్డారు. ఓ జాతీయ పార్టీ కార్యాల యం వద్దకు వచ్చేందుకు ఆంక్షలు విధిస్తారా..? ఫిర్యాదు చేసేం దుకు ఎన్నికల సంఘాన్ని సమయం కోరామని సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## ఉగ్రవాదులను ఉపేక్షించేది లేదు

**పాక్‌పై విదేశాంగ మంత్రి జైశంకర్ మండిపాటు**

**న్యూఢిల్లీ,మార్చి 23 :** పాకిస్థాన్ ఒక పరిశ్రమగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని, ఉగ్రవాద సమస్యను విస్మరించడానికి భారత్ ఏమాత్రం అనుకూలంగా లేదని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ శనివారం అన్నారు. సింగపూర్‌లో మూడు రోజుల పర్యటనకు వెళ్లిన జైశంకర్ నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్‌కు చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సౌత్ ఏషియన్ స్టడీస్ (ఐఎస్ఏఎస్)లో తన పుస్తకం 'వై ఇండియా మేటర్స్'పై జరిగిన లెక్చర్ సెషన్ తర్వాత జరిగిన ప్రశ్నోత్తరాల సెషన్‌లో ఈ వ్యాఖ్యలు చేశారు. పాక్‌తో భారత్ సంబంధాలపై అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. ప్రతి దేశం సుస్థిరమైన పొరుగు దేశాన్ని కోరుకుంటుందని.. గత్యంతరం లేక కనీసం ఎలాంటి గొడవలకు దిగని దేశమైన ఉండాలి. దురదృష్టవశాత్తూ ఇది భారతదేశం విషయంలో అలా లేదన్నారు.విదేశాంగ మంత్రి జై శంకర్ మాట్లాడుతూ.. "ఒక పరిశ్రమ స్థాయిలో పాక్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోంది. అయితే ప్రస్తుతం ఉగ్రవాదాన్ని ఉపేక్షించే పరిస్థితిలో భారత్ లేదు. ఈ సమస్యకు పరిష్కార మార్గాలను కనుగొనాలి. దానినుంచి తప్పించుకోవడం వల్ల ఏ ప్రయోజనం లేకపోగా.. తిరిగి ఇబ్బందులు ఎదురవుతాయి. ప్రతి దేశమూ ఒక సుస్థిరమైన పొరుగు దేశాన్ని కోరుకుంటుంది. అదీ కాకపోతే, కనీసం ఎలాంటి గొడవలకు దిగని దేశమైనా ఉండాలని ఆశిస్తుంది. పాక్‌తో సంబంధాలు మెరుగుపర్చుకు నేందుకు ఉగ్రవాదాన్ని చూసీచూడనట్లు వదిలేయలేం" అని జైశంకర్ అన్నారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని.. ఉగ్రవాదులను ఉపేక్షించేది లేదని భారత్ వైఖరిని జైశంకర్ చెప్పుకొచ్చారు. అరుణాచల్ ప్రదేశ్‌పై చైనా పదే పదే చేస్తున్న వాదనలు అసంబద్ధం అని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కొట్టిపారేశారు. ఈ సరిహద్దు రాష్ట్రం భారతదేశంలో సహజ భాగమని ఆయన అన్నారు. అరుణాచల్‌పై చైనా తరచుగా చేస్తున్న వాదనలు, ఆ రాష్ట్రానికి భారత రాజకీయ నాయకులు సందర్శనలు చేయడంపై చైనా వ్యతిరేకతపై బహుశా తన మొదటి బహిరంగ వ్యాఖ్యలో జైశంకర్.. ఇది కొత్త విషయం కాదని అన్నారు. చైనా–భారత్ సరిహద్దులోని తవాంగ్‌కు సైనిక బలగాలను తరలించేందుకు ఉపయోగపడే సేలా సొరంగ మార్గాన్ని ప్రధాని మోడీ ఇటీవల ప్రారంభించగా.. అది తమ భూభాగమని చైనా నోరు పారేసుకుంది.

## కాంగ్రెస్‌కు మరో ఎదురుదెబ్బ

(మొదటిపేజీ తరువాయి)

కప్పుకున్నారు. ఆరుగురు రెబల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సుధీర్ శర్మ, రవితాకూర్, రాజిందర్ రాణా, ఇందర్ దత్ లఖన్ పాన్, చైతన్య శర్మ, దేవిందర్ కుమార్ భుట్టోలపై ఫిబ్రవరి 29 న అనర్హత వేటు పడింది. దీంతో ఎన్నికల సంఘం ఆయా నియోజకవర్గాలకు ఉప ఎన్నికలను ప్రకటించింది. ఈ తొమ్మిది మంది ఎమ్మెల్యేల మద్దతు కారణంగా రాష్ట్రంలోని ఏకైక రాజ్యసభ ఎన్ని కల్లో బీజేపీ విజయం సాధించడంతో ముఖ్యమంత్రి సుఖ్ విందర్ సింగ్ సుఖూ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఫిబ్రవరి నెలల సంక్షోభంలో పడింది. సుఖూ ధైర్యసాహసాలు ప్రదర్శిస్తున్నటికీ అతని ప్రభుత్వానికి తక్షణ ముప్పు లేనట్టు కనిపించినా.. ఆ స్థానాలకు ఉపఎన్నికల విజయాలతో, మరికొంత మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలను లాక్కోవడం ద్వారా సుఖూ సర్కార్ ను దించాలని చూస్తోంది. ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంతో ఇప్పు డు 62 మంది సభ్యులన్న అసెంబ్లీలో అధికార పార్టీ బలం 39 నుంచి 33కి పడిపోయింది.అసలు బలం 68.బీజేపీకి 25 మంది సభ్యులున్నారు. బలపరీక్షలో టై అయినప్పుడు మాత్రమే ఓటు వేయగల స్పీకర్ కాంగ్రెస్‌కు అనుబంధంగా ఉన్నారు. ముగ్గురు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు రాజీనామా చేయడంతో అసెంబ్లీ బలం మరింత తగ్గింది.

# క్షయ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన ఉండాలి

## సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్



**గుంటూరు సిటీ మార్చి 23 (ఆంధ్రపత్రిక):** ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు క్షయ వ్యాధి నివారణ కోసం పెద్ద ఎత్తున ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. గోరంట్ల సమీపం లోని ప్రభుత్వ ఛాతి, సాంక్రామిక వ్యాధుల వైద్యశాల లో వైద్య ఆరోగ్య శాఖ విభాగం ఆధ్వర్యం లో ప్రపంచ టిబి నిర్మూలన దినోత్సవం పురస్కరించుకుని శనివారం క్షయ వ్యాధి పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం కోసం ర్యాలీ నిర్వహించారు, ఈ ర్యాలీ ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఆసుపత్రి నుంచి సమీప ప్రాంతాల చుట్టూ తిరిగి టి బి ఆసుపత్రికి చేరుకున్నారు. ర్యాలీ లో విద్యార్థినులు ప్లే కార్డులు ధరించి నినాదాలు చేసారు. అనంతరం ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశం లో డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ వ్యాధి ని 2025 నాటికి అంతం చేయాలన్న లక్ష్యం తో వైద్య రంగం పని చేస్తోందన్నారు.

ఈ వ్యాధి న బారినపడ్డ వారు ప్రపంచ వ్యాప్తంగా పది మిలీనియం సంఖ్య లో ప్రజలు చనిపోతున్నారని .. ఈ వ్యాధిని నివారించడానికి ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు అయన చెప్పారు. వివిధ రకాల జబ్బులతో ఉన్న వారికి కూడా క్షయ వ్యాధి రాకుండా చర్యలు తీసుకోవాలని అయన సూచించారు .

చిన్న చిన్న గడ్డలు వచ్చిన.. కాళ్ళకు పుండ్లు పడిన..దగ్గు వచ్చిన వెంటనే పరీక్షలు చేయించుకోవాలని అయన సూచించారు. ఈ వ్యాధి నివారణ కోసం ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందని అయన చెప్పారు. అనేకమంది రోగులు నిర్లక్ష్యం తో వ్యవహరించడం వల్ల ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు.

ఒక్కొక్కసారి మందుల వాడకాన్ని తగ్గించడం వల్ల కూడా ప్రమాదం ఉంటుందని ఆయన చెప్పారు. టి బి లక్షణాలు ఉంటె సమీప ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యులను సంప్రదించాలని అయన సూచించారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణం లోని ల్యాబ్ లో లక్ష రూపాయల విలువ గల రక్త పరీక్షలు చేసే సెమి ఆటో ఎనలైజర్ పరికరాన్ని డాక్టర్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ రఘు, డాక్టర్ భాస్కర్, డాక్టర్ జె నాగేశ్వర రావో, డాక్టర్ కె సుగుణ , డాక్టర్ ఎస్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఆయూష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ లో ఎ బి డి ఎం లో వంద శాతం డిజిటల్ అభా నెంబర్లు చేసిన సిబ్బందిని ఆయన అభినందించారు ఉత్తమ సేవలు అందిస్తున్న పలువురు వైద్యులను శాలువా కప్పి సత్కరించారు.

# ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నంను కలిసిన ఎంపీ అభ్యర్థి కిలారి రోశయ్య



**గుంటూరు సిటీ మార్చి 23 (ఆంధ్రపత్రిక):** గుంటూరు నగరంలోని సిద్ధార్థ నగర్ లో ఉన్న ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నంని వారి కార్యాలయం నందు గుంటూరు పార్లమెంట్ వైసిపి అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. మారుతున్న రాజకీయ ప్రణామాల నేపథ్యంలో పొన్నూరు ఎమ్మెల్యే గా ఉన్న కిలారి వెంకట రోశయ్య గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న క్రమంలో శనివారం మర్యాదపూర్వం కలిశారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలు చర్చకు వచ్చాయని తెలిసింది. ఈ కార్యక్రమంలో మిర్చి యార్డ్ డైరెక్టర్ జి . ప్రభు ,34 వ వార్డు ప్రెసిడెంట్ పటాన్ సైదా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వివా ఐబి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**గుంటూరు : మార్చి 23( ఆంధ్రపత్రిక ):** ఆంధ్రప్రదేశ్ తోలి ఐబి పాఠ శాల వివా నందు అంతర్జాతీయ స్థాయి ఐబి ఇంటర్నేషనల్ బాక లారియేట్ విద్యావిధానంలో ప్రీ ప్రైమరి విద్యను ముగించుకుని ప్రైమరి విద్యకు, ప్రైమరి విద్యను ముగించుకొని మిడిల్ స్కూల్ కు ప్రవేశం పొందుతున్న విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేడ్ 1 మరియు గ్రేడ్ 6 తరగతులకు ప్రవేశించనున్న విద్యార్థులను అభినందిస్తూ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ సర్టిఫికేట్ ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమ ములో చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ, చదువులో గొప్ప గా రాణించాలంటే విద్యార్థులు సంతోషంగా ఉండాలని అన్నారు. విద్యాప్రమాణాలు మరియు క్రమశిక్షణతో వివా అందించు విద్య వారిని ఇష్టపడి చదువుకునే మార్గంగా నిలుస్తుందని తెలిపారు. చదువుతో పాటు ఇతర అంశాలకు ప్రాధాన్యతనిస్తూ, ఒత్తిడిలేని అత్యుత్తమ విద్యను వివా అందిస్తుందని అన్నారు. పిల్లలపై మానసిక ఒత్తిడిని తగ్గించి, విషయ పరిజ్ఞానం, ఇండిపెండెంట్ థింకింగ్, సెల్ఫ్ లెర్నింగ్ వంటి నైపుణ్యాలను ఐబి విద్యావిధానం అలవరుస్తుందని వివరించారు. వేడుకలో భాగంగా చిన్నారుల ప్రదర్శించిన సాంస్కృతిక, శాస్త్రీయ, అధునిక నృత్యాలు, గీతాలు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమములో వివా డైరెక్టర్ లెఫ్టినెంట్ కమాండర్ కె.ఎస్. రావు, ప్రిన్సిపల్ చదలవాడ సరళ, ఐబి ప్రోగ్రాం సంధానర్త కె.మాధవి, జూనియర్ క్యాంపస్ హెడ్ మామిళ్లపల్లి వేదవాణి, తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# నియమావళి ఉల్లంఘించిన పోలీసులపై, శాఖా పరమైన చర్యలు తప్పవు

## బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



**బాపట్ల ,మార్చి 23 (ఆంధ్రపత్రిక):** ఎన్నికల నియమావళిని దృష్టి లో ఉంచుకొని పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి.బల్లికురవ ఎస్సై నాగ శివారెడ్డి మీద వచ్చిన ఆరోపణల మీద దర్యాప్తు ప్రారంభం బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఎన్నికల నియమావళిని దృష్టిలో ఉంచుకొని పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, నియమావళిని ఉల్లంఘించిన పోలీసులను ఉపేక్షించబోమని, వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీసులను హెచ్చరించారు. మార్చి 23న శనివారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ గారు పోలీస్ శాఖ అనుసరించవలసిన ఎన్నికల నియమావళిని గురించి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం విడుదల చేసిన ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అనుసరించాలన్నారు. ఎన్నికలలో శాంతి భద్రతలను పరిరక్షిస్తూ క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ శాఖ దీనికి అతీతం కాదని, పోలీస్ శాఖలో విధులు నిర్వహించే వారే మరింత కచ్చితత్వంతో నియమావళిని అనుసరించాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల సంఘం నియమావళికి లోబడి విధులు నిర్వహించాలన్నారు. అప్పుడే ఇతరులకు కూడా మార్గదర్శకంగా ఉంటామన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే వారిని ఉపేక్షించబోమన్నారు. అటువంటి వారిపై ఎన్నికల సంఘం తీసుకునే చర్యలతో పాటుగా పోలీస్ శాఖపరమైన కఠిన చర్యలు కూడా తీసుకుంటామని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు, సిబ్బందిని హెచ్చరించారు. కనుక పోలీస్ శాఖలో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళిని క్షుణ్ణంగా తెలుసుకుని దానికి అనుగుణంగా విధులు నిర్వహించాలని ఎస్పీ గారు సూచించారు.బాపట్ల జిల్లా, సంతమాగులూరు సర్కిల్ పరిధిలోని బల్లికురవ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న పి.నాగ శివారెడ్డి పై ఇటీవల వచ్చిన ఆరోపణలపై స్పందిస్తూ కిరాణా షాపులో వ్యక్తి మీద దురుసుగా వ్యవహరించిన విషయంలో ఇప్పటికే శాఖాపరమైన చర్యలు తీసుకున్నామని, పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా రాజకీయ నాయకులు వచ్చి సదరు ఎస్ఐ కు శాలువాను కప్పినట్లు వచ్చిన ఆరోపణలపై కూడా విచారణ జరుపుతున్నామన్నారు. ఇప్పటికే ఎస్ఐకి షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. బాపట్ల డి.ఎస్.పి సిహెచ్ మురళీకృష్ణ ప్రత్యేక దర్యాప్తు అధికారిగా నియమించి విచారణ చేపట్టామన్నారు. విచారణ ముగిసిన అనంతరం విచారణ అధికారి ఇచ్చే నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. క్రమశిక్షణ, నియమ నిబంధనలు ఆచరించే విషయంలో పోలీస్ శాఖ ఇతరులకు ఎప్పుడు మార్గదర్శకంగా ఉండేలాగా చేస్తామని ఎస్పీ తెలిపారు.

# బేతపూడిలో 93వ భగత్ సింగ్ వర్ధంతి సంస్మరణ సభలో ఘన నివాళులు




**బాపట్ల ,మార్చి 23 (ఆంధ్రపత్రిక):** భగత్ సింగ్ అభ్యుదయ భావజాలం ఆనాడే కాదు దేశానికి ఈనాడు కూడా అవసరం . రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు ఒక వజ్రాయుధం. అభ్యుదయ భావాలు ప్రజాస్వామ్యం, ఎన్నికలు, ఓటరు చైతన్యం అవసరం భగత్ సింగ్ అభ్యుదయ భావజాలం ఆనాడే కాదు నేటి కూడా భారతదేశానికి అవసరమనిరానున్న 2024 సర్వసత్తాక ఎన్నికల ఎన్నికలు నేపథ్యంలో ఓటు హక్కు ఒక వజ్రాయుధం అని అభ్యుదయ భావాల వేదిక, జన విజ్ఞాన వేదిక, ఊరురా జన విజ్ఞానం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు. భగత్ సింగ్ 93వ వర్ధంతి సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బాపట్ల జిల్లా బేతపూడి గ్రామంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎక్కడ జరిగిన కార్యక్రమానికి మచ్చ సాహెబ్ రెడ్డి అధ్యక్ష వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో చరిత్రలో భగత్ సింగ్ అమరత్వం ఒక మహోజ్వల ఘట్టం అని అన్నారు. ప్రజాస్వామ్యం సెక్యులరిజం ,సోషలిస్టు భావన ప్రజల్లో పెరగాలని వెంకటేశ్వర రెడ్డి కోరారు. మాట్లాడుతూ భగత్ సింగ్ అభ్యుదయ భావజాలం స్ఫూర్తి నేటి సమాజానికి మార్గదర్శకం అని అన్నారు. భగత్ సింగ్ అభ్యుదయ భావాన్ని ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని ఆయన వ్రాసిన వీలునామాను అందరు చదవాలని కోట వెంకటేశ్వర రెడ్డి విజ్ఞప్తి చేశారు మతమౌఢ్యం పట్ల వ్యతిరేకత లౌకిక తత్వం సామ్రాజ్యవాద వ్యతిరేకత ప్రజాస్వామ్య దృక్పథం సమ సమాజ భావన నేటి యువత కలిగి ఉండాలని కోట వెంకటేశ్వర రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు శ్రీనివాసరావు, కోట వెంకన్న , వాసాల వెంకటేశ్వర్లు , నాయుడు సుబ్బారెడ్డి, ఏడుకొండలు శివరామ కృష్ణారెడ్డి, గెల్లి నాని, తుమ్మ ఏడుకొండలు, కోట ఎర్రంకిరెడ్డి, కుంచాల లక్ష్మారెడ్డి , ఆసోది తదితరులు పాల్గొన్నారు.

# విజయం మాదే వైసిపికి ప్రజా క్షేత్రంలో గోర ఓటమి తప్పదు

## టిడిపి ఎన్నికల వర్క్ షాపు వేదికలో గుంటూరు పశ్చిమ అభ్యర్ది గల్లా మాధవి



**గుంటూరు : మార్చి 23( ఆంధ్రపత్రిక ) :** టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో విజయవాడలోని ఏ – 1 కన్వెన్షన్ హాల్లో శనివారం ఏర్పాటుచేసిన ఎన్నికల వ్యూహం అభ్యర్థుల వర్క్ షాప్ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ అభ్యర్ది టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి హాజరయ్యారు. పార్లమెంటుల వారీగా ఏర్పాటు చేసిన సీటింగ్ లో గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ , మంగళగిరి అభ్యర్ది నారా లోకేష్ తో పాటు గుంటూరు పశ్చిమ అభ్యర్థి గల్లా మాధవి పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించిన శాసన సభ, లోక్ సభ ఉమ్మడి అభ్యర్దులు ఈ వర్క్ షాపుకు హాజరయ్యారు.

ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఎన్నికల వ్యూహం వర్క్ షాప్ లో టిడిపి అధినేత చంద్రబాబు అభ్యర్థులకు మార్గనిర్దేశం చేశారు. వర్క్ షాప్ లో వైసిపి తీరుపై చంద్రబాబు నిప్పులు చెరిగారు. మద్యాహ్నం 3గంటల వరకు జరిగిన ఈ వర్క్ షాప్ అనంతరం గల్లా మాధవి మీడియా తో మాట్లాడారు. ఈ వర్క్ షాప్ కు రాజకీయ ఉద్దండులతో పాటు రాజకీయాలకు కొత్త అయిన అభ్యర్థులు కూడా హాజరయ్యారని ఈ వర్క్ షాప్ తనకు రాజకీయాల్లో చాలా అనుభవాన్ని కలిగిస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో మెళకువలు తెలుసుకోవటానికి ఉపయోగపడుతుం దన్నారు. చంద్రబాబు హితోపదేశం రాజకీయంగా తనకు ఎంతో ఉపయుక్తమన్నారు. చంద్రబాబు మాటలు వింటే చాలా స్ఫూర్తి కలిగిందని అన్నారు.

ప్రజా క్షేత్రం లో వైసిపికి గోర ఓటమి తప్పదని, గుంటూరు పశ్చిమలో వైసిపి ఖంగుతినేలా అత్యధిక మెజారిటీ సాధించటమే తన లక్ష్యం అన్నారు. చంద్రబాబు తనకు పశ్చిమ నియోజకవర్గం సీటు తనకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అత్యంత బారీ మెజారిటీతో గెలిచి చంద్రబాబుని మళ్లీ సిఎంగా చూడాలన్నదే తన ధ్యేయం అన్నారు.గుంటూరు పశ్చిమ ప్రజలు జగన్ ప్రభుత్వ తీరు పై ఆగ్రహంగా ఉన్నారన్నారు.

నియోజకవర్గం ప్రజలు తన పై చూపుతున్న అభిమానానికి గెలిచి ప్రజా సమస్యలు పరిష్కరించి రుణం తీర్చుకుంటానన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నే ఒక అబద్ధం

## బిజెపి జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర



**గుంటూరు: మార్చి 23( ఆంధ్రపత్రిక ) :** నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ అవసరాలకి వైఎస్ఆర్ సిపి వాలంటీర్లని వాడుకుంటోందని బిజెపి జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్ అన్నారు. ఎన్నికల కోడ్ ని పోలీసులు పట్టించుకోవటం లేదని, సిఎం వైఎస్ జగన్ అధికారం చేపట్టినప్పటి నుంచి అవినీ తి పెరిగిపోయిందనీ, ఆయన నాయకులు భ్రష్టాచార్ నాయకులు. అవినీతిలో కూరుకుపోయి పోటీపడుతున్నారనీ వనమా అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ పెరిగిపోతోందని బిజెపి ఎప్పటి నుంచో ఆందోళన చేస్తోందని, విచ్చలవిడి డ్రగ్స్, మద్యం వల్ల ఆడవారిపై అఘాయిత్యాలు పెరిగిపోయాయని వనమా ఆందోళన వ్యక్తం చేశారు. విశాఖ పోర్టులో 25 వేల డ్రగ్స్ పట్టుకోవడం సంచలనం కలిగిస్తోందని రాష్ట్ర పోలీసులు, నార్కోటిక్స్ నిద్రపోతున్నారా అని వనమా అన్నారు. సిబిఐ, ఇంటర్ పోల్ ఇన్ ఫర్మేషన్ వచ్చేంత వరకు రాష్ట్ర పోలీసులు ఏం చేస్తున్నారు? సిబిఐ పట్టుకోకపోతే ఎంతమంది యువత, విద్యార్థులకి ఈ డ్రగ్స్ చేరేవి? వాళ్ళ భవిష్యత్తు ఏమయ్యేది? ఇలాంటి సంఘటనలపై ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని వనమా అన్నారు. సంధ్యా ఆక్వా లిమిటెడ్ కూనం వీరభద్రరావు పేరుతో ఆ డ్రగ్ కంటైనర్ వచ్చిందని, సంక్రాంతి సంబరాలలో వైసీపీ నాయకులతో కలిసి కూనం వీరభద్రరావు, ఆయన భార్య పెద్ద పెద్ద కటౌట్లు వేయించు కున్నారనీ, బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరికి, వారి కుటుంబ సభ్యులకు అంటగట్టే ప్రయత్నం వైసీపీ చేస్తున్న దానిని ఖండిస్తున్నాం అని వనమా అన్నారు. ఆయన సోదరుడు కూనం పూర్ణచంద్రరావు సంతనూతలపాడు నియోజకవర్గంలో వైవి సుబ్బారెడ్డికి సన్నిహితుడని, ఇప్పుడు వైవీ సుబ్బారెడ్డి విశాఖ ఇంచార్జి అందుకే కూనం కుటుంబ సభ్యులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సంధ్య మెరైన్ సంస్థ 1992 లో ప్రసాదరావు స్థాపించగా డైరెక్టర్ గా కూనం వీరభద్రరావు ఉన్నారు. 2005 లో అవకతవకలు కారణంగా ఆయనని బయటకి పంపించారని, అప్పటినుండి సంధ్య మెరైన్ సంస్థకి , సభ్యులకు కూనం వీరభద్రరావు తో ఎటువంటి సంబంధం లేదని, పురందరేశ్వరి కొడుకు డైరెక్టర్ గా ఉన్న సంస్థ అక్వాటిక సంస్థ. దానికి కూడా కూనం వీరభద్రరావు తో అతని సంధ్య ఆక్వా సంస్థతో సంబంధం లేదని వనమా అన్నారు. పురందేశ్వరి కుటుంబ పరువు తీయదానికే ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఎన్డిఏ కూటమిని చూసి వైసీపీ భయపడుతోందని, అందుకే ఇలాంటి అసత్య, అబద్దపు ప్రచారాలు చేస్తోందనీ, ప్రజలు దీనిని గమనిస్తున్నారనీ బిజెపి జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్ అన్నారు.

# డాక్టర్ షమ సుల్తానకు ఉమెన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు



**గుంటూరు : మార్చి 23 ( ఆంధ్రపత్రిక ):** డాక్టర్ రంజన్ బాబు, డాక్టర్ స్వర్ణలతాదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుమారుడు డాక్టర్ పి ఫ్రాంక్ విశ్వనాథ్ ప్రతి సంవత్సరం సామాజిక సేవలు చేసినవారికి దళిత మహిళా వికాసానికి విశిష్ట కృషి చేసిన మహిళలకు అవార్డులు ఇస్తున్న సంగతి విధితమే. డాక్టర్ స్వర్ణలతాదేవి పుట్టినరోజు సందర్భంగా గుంటూరు కార్డ్స్ ప్రాంగణం ఆర్నాల్డ్ పౌలస్ ఆడిటోరియం నందు మహిళా అవార్డుల కార్యక్రమం శనివారం ఉదయం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పి. ఫ్రాంక్ విశ్వనాథ్ 'డాక్టర్ రంజన్ బాబు, డాక్టర్ స్వర్ణలతాదేవి ఫౌండేషన్ పేరుపై 'ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డును ప్రముఖ గైనకాలజిస్ట్, హోప్ విన్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ షమ సుల్తానకు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వారు డాక్టర్ షమ సుల్తానను పూల బొకేలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అవార్డును అందజేశారు. దీంతో పట్టణంలోనీ ప్రముఖ వైద్యులందరూ డాక్టర్ షమ సుల్తానకు అభినందనలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ పి. ఫ్రాంక్ విశ్వనాథ్ మాట్లాడుతూ దళిత బడుగు బలహీన ప్రజల సామాజిక, విద్యా, ఆర్థిక, సాంఘిక, అభ్యున్నతియే లక్ష్యంగా రెవరెండ్ డాక్టర్ పుల్లగూర రంజన్ బాబు 'కార్డ్స్' అనే స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించినట్లు తెలిపారు.

# విజయవంతముగా ముగిసిన సర్వేయింగ్ పై వర్క్ షాపు



**వేటపాలెం, మార్చి 23 (ఆంధ్రపత్రిక):** యస్.డి.వి.వి.యల్ సర్వే అండ్ కన్స్ట్రక్షన్ ప్రవేట్ లిమిటెడ్ ఆధ్వర్యములో గత వారం రోజులుగా సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాలలో సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు నిర్వహిస్తున్న వర్క్ షాపు విజయవంతముగా ముగిసినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ మొయిద వేణుగోపాలరావు మాట్లాడుతూ యస్.డి.వి.వి.యల్ సర్వే అండ్ కన్స్ట్రక్షన్ ప్రవేట్ లిమిటెడ్, కాకినాడ గత 7 రోజులగా తమ కలశాలలోని అత్యాధునిక ల్యాబ్స్, పరికరాలతో సివిల్ ఇంజనీరింగ్ 2,3వ సంవత్సర విద్యార్థులకు ప్రాక్టికల్ వర్క్ షాపును నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులకు సర్వేయింగ్ పై అవగాహన కల్పించి, టోటల్ స్టేషన్, ఆటోకాడ్, రివిట్ సాఫ్ట్వేర్లను నేర్పించారు. ఆధునిక సర్వేయింగ్ పరికరాల ద్వారా ప్రాక్టికల్స్ నిర్వహించి సాఫ్ట్వేర్ ల ద్వారా మదింపు చేయటంపై శిక్షణ ఇచ్చారు. అనంతరం సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి సిహెచ్ పవన్ కుమార్ మాట్లాడుతూ ఈ వర్క్ షాపు నందు యస్.డి.వి.వి.యల్ సర్వే అండ్ కన్స్ట్రక్షన్ ప్రవేట్ లిమిడెట్ కు చెందిన వి.డి ప్రసాద్, వి. పవన్ సాయి, ఆర్. సాయి రామకృష్ణ పర్యవేక్షణలో విద్యార్థులకు ప్రాక్టికల్స్ గా సర్వేయింగ్ పై అవహగన కలిగిందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# టిడిపిలో పోటీ చేసే వారు యాత్రికులు మాత్రమే సేవకులు మాత్రం కాదు.

## గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నూరిఫాతిమా

**గుంటూరు : మార్చి 23( ఆంధ్రపత్రిక ):** తెలుగుదేశం పార్టీ అంటే ఒక రాజకీయ ట్రావెల్స్ పార్టీ అని అందులో పోటీ చేసే వారు యాత్రికులు మాత్రమే " కానీ " సేవకులు మాత్రం కాదని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నూరిఫాతిమా ఎద్దేవా చేశారు, నియోజకవర్గ పరిధిలోని 57వ డివిజన్ మద్దిరాల కాలనీలో గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య తో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూరిఫాతిమా మాట్లాడుతు మద్దిరలకాలనీ లోని స్థానికులు నుంచి సమస్యలు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కరించాలని కోరినట్లు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు నియోజకవర్గ ప్రజలకు గత టీడీపీ ఎంపీ ఒరిగించిందేమి లేదని సంక్షేమఅభివృద్ధి జరగలేదు కాబట్టే 2019 ఎన్నికల్లో వైసీపీకి 151 సీట్లు గెలిపించారని వెల్లడించారు. కిలారి రోశయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే ముస్తఫా కుటుంబం అంటే మంచికి మారుపేరు అని అటువంటి కుటుంబనికి 2సార్లు అవకాశం ఇచ్చారని ముచ్చటగా మూడోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గంలో ఇంకా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.



స్థానికులు ఉంటున్న ఇళ్ళకు పట్టాలు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవి ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలో "నూరిఫాతిమను ఎంపీ ఓటును తనకి వేసి ఇరువురుని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పఠాన్ రిహానా ,వార్డు ప్రెసిడెంట్ నూర్ ఖాన్, మహిళా వార్డు ప్రెసిడెంట్ ఉషా, రాష్ట్ర SC సెల్ జనరల్ సెక్రటరీ మేరీ కుమారి, స్థానిక వైసీపీ నేతలు అమర్ ,అక్బర్ ,బషీ ,శ్రీనివాస్ రెడ్డి సాగర్, సురేంద్ర దుర్గారావు వంశీ ,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### ఎంపీడీవో నిశ్చల,తహాశీల్దార్ సత్యం.



**వేపాడ,మార్చి,23(ఆంధ్రపత్రిక):**ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారులు ఒకరికొకరు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో నిశ్చల,తహాశీల్దార్ సత్యం పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు, వీఆర్వోలకు మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్ట్ పై అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ అధికారుల అనుమతి లేకుండా గ్రామాల్లో లేదా పట్టణాల్లో సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించేందుకు వీలు లేదని తెలిపారు. ఓటర్లను ప్రలోభపెట్టే కార్యక్రమాలపై అధికారులు గట్టి నిఘా ఉంచాలని కోరారు. ఎన్నికలు పూర్తయ్యేంతవరకు అధికారులకు సెలవులు ఉండవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ సన్యాసి నాయుడు,ఆర్.ఐ రామ లక్ష్మి,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పేరుపాలెంలో సొసైటీ మహాజన సభ



**మొగల్తూరు మార్చి 23 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం నందు సొసైటీ చైర్ పర్సన్ బర్రె సీతారామరాజు అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. సమావేశంలో 2024 2025 సంవత్సరమునకు వార్షిక అంచనా బడ్జెట్ సభ్యులు సమక్షంలో, సంగం యొక్క 11-9-23 నుండి 29- 2-24 తేదీ వరకు జరిగిన సంఘ జమా ఖర్చులను, కొత్తగా చేర్చుకున్న సభ్యుల సభ్యత్వం సభ్యులకు తిరిగి ఇచ్చిన చేరుదనం ను, వాయిదా మీరు నా బకాయి దారుల జాబితా పై చర్చించి బకాయి దారులపై చర్యలు తీసుకొనుట, సంఘ చైర్ పర్సన్ అనుమతితో ప్రవేశపెట్టబడిన ఇతర అంశాలపై సభ్యులు ఆమోదించడమైనది. ఈ మహాజన సమావేశంలో పర్సన్ అందే గోపాలకృష్ణ, పర్సన్ పాల జయలక్ష్మి, రైతులు పాల లక్ష్మణరావు, తిరుమణి బాబురావు, సంఘ సీఈవో మేలం వెంకట సుబ్రహ్మణ్యం ,అధిక సంఖ్యలో రైతులు పెద్దలు పాల్గొన్నారు.

## మార్కెట్లోకి శాంసంగ్ గెలాక్సీ ఏ35, ఏ55, 5Gలను మొబైల్ విడుదల

**విశాఖపట్నం, మార్చి 23 (ఆంధ్రపత్రిక):** వినియోగదారులకు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ గెలాక్సీ ఏ55 5జి గెలాక్సీ ఏ35 5జిలను విడుదల చేస్తున్నట్టు, ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఆదిత్య బబ్బర్ తెలిపారు. నూతన ఏ సిరీస్ మొబైల్ పరికరాలు గొరిల్లా గ్లాస్ విక్టస్ం రక్షణ, ఏఐ ద్వారా మెరుగుపరచబడిన కెమెరా ఫీచర్లు, అనేక ఇతర కొత్త ఫీచర్లతో పాటు ట్యాంపర్-రెసిస్టెంట్ సెక్యూరిటీ సొల్యూషన్, శాంసంగ్ నాక్స్ వాల్ట్తో సహా బహుళ ప్రతిష్టాత్మక ఫీచర్స్ తో సహా మరెన్నో నూతన ఫీచర్స్ ను కలిగి ఉంటాయన్నారు. హెచ్డీఎఫ్సీ , వన్ కార్డు , ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ కార్డు లపై రూ 3000 బ్యాంక్ క్యాష్బ్యాక్తో పాటు 6 నెలల నో కాస్ట్ ఈఎంఐ ఆప్షన్లతో సహా అన్ని ధరలు. ప్రత్యామ్నాయంగా వర్తిస్తాయన్నారు. శాంసంగ్ ఫైనాన్స్ం అన్ని ప్రముఖ ఎన్బీఎఫ్సీ భాగస్వాముల ద్వారా కస్టమర్లు గెలాక్సీ ఏ 55 5Gని, నెలకు కేవలం రూ. 1792 కి గెలాక్సీ ఏ 35ని నెలకు కేవలం రూ. 1723 కి సొంతం చేసుకోవచ్చు. ఏ55 5జి గెలాక్సీ ఏ35 5జికొనుగోలు దారులు శాంసంగ్ ప్రత్యేకమైన భాగస్వామి స్టోర్లు, సామ్సంగ్. కామ్ ఇతర ఆన్లైన్ ప్లాట్ఫారమ్లలో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉన్నాయన్నారు . శాంసంగ్ వైస్ ప్రెసిడెంట్, ఆదిత్య బబ్బర్ అన్నారు

## స్వామివారికి గరుడోత్సవం వాహన సేవ



**అనకాపల్లి,మార్చి 23 (ఆంధ్రపత్రిక):** దేవుని గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి కల్యాణ మహోత్సవ భాగంగా శనివారం స్వామివారికి గరుడోత్సవం వాహన సేవ ఊరేగింపులు ఆలయం నుండి ప్రారంభమై పట్టణ పురవీధుల గుండా ప్రయాణించి ఆలయాన్ని చేరుకుంటుంది. శ్రీ వెంకటేశ్వర భక్తి బంధ సమర్పించిన గజ మాలను స్వామివారికి అలంకరణ చేశారు. ఈ ఊరేగింపులో అన్నమాచార్య వాగ్గేయ వరదయ్య బృంద సభ్యులచే సంకీర్తనలు కోలాటము, కాగడాలు చిడతలు తప్పెడు గుళ్ళు గోవింద నామ సంకీర్తన స్వరంతో ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయంఈవో టి రాజ సులోచన, ఆలయ అర్చకులు పుల ఖండం విజయ్ బాబు, పులఖండం గిరిబాబు, ప్రసాదబాబు ,రాజేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వస్త్రనగర్ వెంకటాచల స్వామి 9వ వార్షికోత్సవంలో ధ్వజారోహణ

**గుంటూరు : మార్చి 23( ఆంధ్రపత్రిక ):** గుంటూరు వస్త్రనగర్ లో



వేంచేసియున్న పద్మావతి గోదాదేవి సమేత కామ్యసిద్ధి వెంక టాచల స్వామి దేవస్థానము నవమి వార్షికోత్సవంలో బాగంగా శనివారం ఉదయం నుంచి సాయత్రం వరకు అనేక పూజా కార్యక్రమాలు జరిగాయి. దేవస్తానం కమిటి అధ్యక్షులు బూసిరెడ్డి మల్లేశ్వరరెడ్డి కార్య దర్శి ఎం.వి.శేషగిరి రావు ఇతర కమిటి సభ్యులతో పాటు వస్త్రనగర్ నాయకులు పాత గుంటూరు భక్తుల సమక్షంలో ఉదయం సుప్రబాత సేవ, ప్రాత కాలార్చన విష్వక్షేన పూజ, పుణ్యాహవాచన, పపంచగవ్య ప్రాసన, అగ్నిధ్యానములు, నిత్యహో మం బలిహరణ, ధ్వపారోహన, సంతనారులకు గరుడ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం కుంభార్చన, అబిమంత్రలు, హారతి, కార్యక్రమాలు జరిగాయి.

సాయంత్రం ఆరున్నర గంటలకు వేదపారాయణం, నవగ్రహా ఆరాధన, అగ్నిధ్యానములు నిత్యహోమం, బలిహరణ, నవగ్రహహో మం, కుంభార్చన, హారతి తదితర పూజాకార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదం అందజేయడం జరిగింది.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**విశాఖపట్నం, మార్చి 23 (ఆంధ్రపత్రిక) :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగర పరిధిలోని చినగదిలి వద్ద గల ఈవీఎం గోదాములను, జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున శనివారం తనిఖీ చేశారు. ప్రతి మూడు మాసాలకు చేసే తనిఖీలో భాగంగా గోదాములను సందర్శించి అక్కడ పరిస్థితిని నిశితంగా పరిశీలించారు. వివిధ పార్టీల ప్రతినిధులతో కలిసి గోదాముల లోపల గల వీవీ ప్యాట్లను,ఇతర సామగ్రిని స్వయంగా పరిశీలించారు.

సీసీ కెమెరాల పనితీరును గమనించిన ఆయన సిబ్బందికి, అధికా రులకు పలు సూచనలు చేశారు. భద్రతా ప్రమాణాల్లో ఎటువంటి లోపం ఉండరాదని, అందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటన కార్యక్రమంలో వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధు లు, భీమిలి ఆర్.డి.ఓ ఎస్.భాస్కర్ రెడ్డి, రూరల్ మండల తహశీల్దార్ ఎం.శివన్నా రాయణ, ఈవిఎం మేనేజ్ మెంట్ నోడల్ అధికారి జిల్లా సహకార అధికారి టి.ప్రవీణ, ఎన్నికల విభాగం అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ నాయకులతో ఎన్నికల వ్యూహంపై చర్చిస్తున్న కొణతాల రామకృష్ణ



**అనకాపల్లి,మార్చి 23 (ఆంధ్రపత్రిక):** తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కమిటీ సభ్యులు అనకాపల్లి పట్టణ శాఖ ముఖ్య నాయకులతో ఈరోజు ఉదయం జనసేన పార్టీ కార్యాలయంలో కొణతాల రామకృష్ణ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కే కే వి ఏ నారాయణ రావు ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణంలో ఎన్నికల వ్యూహంపై చర్చించారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. గతంలో మున్సిపల్ వార్డుల తెలుగుదేశం జనసేన బిజెపి సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసి వాటి ద్వారా ఇంటింటి ప్రచార కార్యక్రమాలు సభలు సమావేశాలు ఈ ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనికి జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ తెలుగుదేశం పార్టీ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్ ఆయా వార్డు పరిధిలో మూడు పార్టీల ముఖ్య నాయకులు కస్టర్ల ఇన్చార్జి బూత్ కన్వీనర్లు పాత వార్డ్ కమిటీల సభ్యులు తెలుగుదేశం అనుబంధ సంస్థలు మహిళా సంఘాలు ఎన్టీఆర్ బాలకృష్ణ అభిమానులు మూడు పార్టీల సానుభూతిపరులు అందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని రామకృష్ణ నాగ జగదీష్ నారాయణరావు నిర్ణయించారని దానికి తగిన విధంగా సమాచారాన్ని జనసేన పార్టీ కార్యాలయం నుండి వార్డులో ఉన్న అందరి నాయకులకు సమాచారము అందిస్తారని వెంకటరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ ఉపాధ్యక్షులు కుప్పిలి జగన్ బోడి వెంకటరావు కాండ్రేగుల సత్యనారాయణ బొడ్డేడ మురళి గుడాల సత్యనారాయణ 8మల్ల గణేష్ డివివి అప్పారావు దొడ్డి జగదీశ్వరరావు కొరిబిల్లి మహాలక్ష్మి న న నాయుడు సాలపు నాయుడు కొమ్మర్తి నారాయణరావు కోయిలాడ గణేష్ విల్లూరి రమణబాబు జంప మల్లికార్జునరావు బుద్ధ శ్రీనివాసరావు పొలిమేర నాయుడు దూలం ప్రసాద్ పెంటకోట వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్టల వద్ద విధులు నిర్వహించే జిల్లా పోలీసులు మరియు కేంద్ర పోలీస్ బలగాలు సంయుక్తంగా తనిఖీలు ముమ్మరం చేయాలి

### జిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మురళీక్రిష్ణ



**అనకాపల్లి,మార్చి 23 (ఆంధ్రపత్రిక):** రౌడీ షీటర్లు చెడు నడత కలిగిన వారిపై బైండోవర్లు చేయాలని ఎస్పి కెవి మురళీకృష్ణ అన్నారు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ శ్రీ కె.వి.మురళీక్రిష్ణ శనివారము నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించి, దర్యాప్తు లో ఉన్న సాధారణ, తీవ్రమైన మరియు ముఖ్యమైన కేసులు, ప్రాపర్టీ కేసులు, పోక్సో యాక్ట్ కేసులు, 174 సి.ఆర్.పి.సి. కేసులు, గంజాయి కేసులు మరియు మిస్సింగ్ కేసులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి, ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగులో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా నందు ఎంపీ అనకాపల్లి మరియు 7 ఎమ్మెల్యే నియోజకవర్గాలు అనగా అనకాపల్లి, చోడవరం, మాడుగుల, నర్సీపట్నం, యలమంచిలి, పాయకరావుపేట మరియు పెందుర్తి(పాక్షికం) లకు జిల్లాలో జరిగే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతం వాతావరణంలో జరిగేందుకు అధికారులు, సిబ్బంది నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, ఎస్పీ ప్రత్యేక కార్యచరణతో అమలు చేయాల్సిన ప్రణాళికలను దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల నిబంధనలను ఏమాత్రం ఉల్లంఘించిన కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. పోలీస్ సిబ్బంది ఎలాంటి అలసత్వం వ్యవహరించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా అనకాపల్లి జిల్లాలో 9 చెక్ పోస్ట్ లను జిల్లా పోలీసులతో పాటు కేంద్ర పోలీస్ దళాలు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించి మాదకద్రవ్యాలు, నాటు సారా, మద్యం అక్రమ రవాణా నిరోధించడం మరియు నగదు, ఉచిత కానుకలు తదితర వస్తువులను అరికట్టాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలన్నారు. రౌడీ షీటర్ లు, చెడు నడత కలిగిన వారి పై బైండోవర్ లు చేయించాలన్నారు. ఈ సమావేశంలో ప్రతిభ కనబరిచిన 6గురు అధికారులు , సిబ్బందికి ప్రశంసా పత్రాలతో జిల్లా ఎస్పీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శ్రీ బి.విజయ భాస్కర్, శ్రీ పి.సత్యనారాయణ రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ ఎస్.అప్పలరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీశ్రీ కె.వి.సత్యనారాయణ, ఎస్.బి డీఎస్పీ శ్రీ బి.అప్పారావు, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీ పి.నాగేశ్వరరావు,ట్రైనీ డీఎస్పీ భవ్య, ఇనస్పెక్టర్ లు లక్ష్మణ మూర్తి, చంద్ర శేఖర్, అప్పలనాయుడు, గణేష్ మరియు కుమారస్వామి ఎస్సైలు రామారావు, రఘువర్మ మరియు జిల్లాలోని ఇతర సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొవ్వలికి సముచిత స్థానం ఇస్తాం

### - టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు



**నరసాపురం, మొగల్తూరు మార్చి 23(ఆంధ్రపత్రిక):** నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్ఆర్ఐ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడుకి తెలుగుదేశం, బిజెపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తామని టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపు మేరకు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు శనివారం ఉండవల్లిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.

ఈ సందర్భంగా నారా చంద్ర బాబు నాయుడు మాట్లాడుతూ పొత్తు ధర్మంలో భాగంగా నరసా పురం అసెంబ్లీ సీటును జనసేన పార్టీకి కేటాయించామని వివరిం చారు. అయితే పార్టీ కష్ట కాలంలో తన విలువైన సేవలను అందిం చిన కొవ్వలికి తెలుగుదేశం పార్టీలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుం దన్నారు. ఈ ఎన్నికల్లో టిడిపి బిజెపి జనసేన పార్టీల విజయం తధ్యమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడుకి సముచిత స్థానం కల్పించి తగిన రీతిలో గౌరవిస్తామని చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

## మసీదు నిర్మాణంలో నేను ఒక కూలీనే...

### - పుట్టిన ఊరికి రుణం తీర్చుకోవడం నా బాధ్యత

### - 39వార్డు కోటవీధిలో కుల పెద్దలను కలిసిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

**విశాఖపట్నం, మార్చి 23 (ఆంధ్రపత్రిక):** దక్షిణ నియోజకవర్గంలో 39 వ వార్డు కోటవీధిలో పుట్టి పెరిగానని, అక్కడి మసీదు నిర్మాణం లో ఇటుక పేర్చిన వాడిలో నేను ఒక కూలీనేనని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ గుర్తుచేసుకున్నారు. 39 వ వార్డులో ముస్లిం, జాలరి కుల పెద్దలను ఆత్మీయ కలయిక కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రతి ఇంటికి వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించారు. సాదరంగా ఆహ్వానించి మిమ్మల్ని గెలిపించు కుంటామని హామీ ఇచ్చారు. అభివృద్ధి, ప్రజాసేవలో గణేష్ కుమార్ ను మించిన వారు లేరని దక్షిణలో వాసుపల్లి గెలుపు అంటే ప్రజల గెలుపు అని విశ్వసించారు.



అనంతరం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, తాత, నాన్న తో తిరిగిన వారిని కూడా పలకరించడం జరిగిందని, వారి చూపిస్తున్న ఆదరణ రుణం తీర్చుకోలేనిదన్నారు. పుట్టి పెరిగిన ఊరిలో తనకి ఇంతటి స్థాయినిచ్చిన ప్రజలకు సేవ చేసుకోవడం తన బాధ్యత అన్నారు. ఈ రాష్ట్రానికి మరో పాతికేళ్లు జగన్మోహన్ రెడ్డి నాయకత్వం అవసరమన్నారు. ఓటమి ఒప్పుకున్న పవన్, మోడీలతో జతకట్టిన చంద్రబాబు చేస్తున్న కుళ్ళి రాజకీయాలను మనమంతా తిప్ప కొట్టాలని కోరారు. మరో పాతికేళ్లు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుంటునే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. మసీదు తో పాటు ఇంటి అమ్మవార్లను దర్శించుకుని పెద్దలు ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో 39వార్డు వైసీపీ నాయకులు, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గౌరీ పరమేశ్వరి పంచలోహ ఉత్సవ విగ్రహం ప్రతిష్ట మహోత్సవ కరపత్రం విడుదల



**అనకాపల్లి ,మార్చి 23 (ఆంధ్రపత్రిక) :** ప్రసిద్ధి చెందిన శ్రీ కుంచా వారి గౌరీ పరమేశ్వరుల పంచలోహ ఉత్సవ విగ్రహప్రతిష్ట మహోత్సవం ఈనెల 27 28 తేదీల్లో జరుగుతుందని ఉత్సవ కమిటీ చైర్మన్ ఎం వీరభద్రరావు (అబ్బులు) తెలియ జేశారు. శనివారం టౌన్ పోలీస్ స్టేషన్లో ప్రతిష్ట మహోత్సవం కరపత్రాన్ని పట్టణ సీఐ జి శంకర్రావు ఆవిష్కరించారు. శ్రీ గౌరీ పరమేశ్వరుల పంచ లోహ ఉత్సవ విగ్రహ విరాలదాత, ప్రముఖ వ్యాపారవేత్త మావూరి వెంకటరమణ పద్మావతి ఆర్థిక సహకారంతో 250 కేజీల పంచలోహ విగ్రహం తయారు చేయించామని ఉచ్చ కమిటీ సభ్యులు తెలి యజేశారు. 27వ తారీకు పంచలోహ ఉత్సవ విగ్రహం ఊరేగింపు, 28వ తారీకు 108 కలస సుగంధ ద్రవ్యాలతో అభిషే కం, మధ్యాహ్నం ప్రముఖ బిల్డర్ కాండ్రేగుల నాయుడు భాగ్యలక్ష్మి దంపతులు ఆర్థిక సహకారంతో భారీ అన్న సమారాధన నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు. పాండ్రంకి సత్యారావు, కోరుకొండ సాంబశివరావు, కొమ్మోజి రామకృష్ణ, పాలూరి శ్రీనివాసరావు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు తల్లిదండ్రుల ఫ్రేమ్ ఫోటోను బహుకరించిన బుద్ధ నాగ జగదీష్



**అనకాపల్లి,మార్చి 23 (ఆంధ్రపత్రిక):** తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయం విజయ వాడ ఏ కన్వెన్షన్ సెంటర్లో ఈరోజు వర్క్ షాప్ లో తెలుగు దేశ ం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొని సమావేశం అనంతరం జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తల్లిదండ్రులు కీర్తిశేషులు నార ఖ ర్జూర నాయుడు అమనమ్మ దంపతులు ఫోటో ఫ్రేమ్ ను నాగ జగదీష్ బహుకరిం చా రు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వంరావు రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ మల్ల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్ యు ఇన్నోవేషన్ హబ్ కు రూ .2కోట్లు ప్రకటించిన తులసి సీడ్స్ అధినేత

### సామాజిక బాధ్యతగా విద్యారంగానికి ప్రాణమున్నంతవరకు సహకారమందిస్తా

### తులసి సీడ్స్ అధినేత తులసీ రామచంద్ర ప్రభుకు ఏ ఎన్ యు విశిష్ట ప్రతిభ పురస్కారం ప్రధానం.






**గుంటూరు : మార్చి 23( ఆంధ్రపత్రిక ):** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లో నూతనంగా ప్రారంభించనున్న ఇన్నోవేషన్ హబ్ కు గుంటూరుకు చెందిన తులసి సీడ్స్ అధినేత తులసి రామచంద్ర ప్రభు రూ. 2కోట్లు భూరి విరాళం ప్రకటించారు. విశ్వవిద్యాలయం తులసి రామచంద్ర ప్రభు కు శనివారం విశిష్ట ప్రతిభ పురస్కార్ ను ప్రధానం చేసింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పురస్కార గ్రహీత తులసి రామచంద్ర ప్రభు మోటివేషనల్ టాక్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పట్ల అభిమానంతో తన సేవలను గుర్తించి ప్రతిభా పురస్కారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి ప్రోత్సాహకాలు తనను ఎక్కువ సేవా కార్యక్రమాలు చేసేందుకు ప్రోత్సహించేవిగా ఉన్నాయన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ పర్యవేక్షణలో దిన దినాభివృద్ధి చెందుతుందని, కార్పొరేట్ విశ్వవిద్యాలయ స్థాయికి ఏఎన్ యూ ను తీసుకెళ్లారని కితాబిచ్చారు. విశ్వవిద్యాలయం నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇన్నోవేషన్ హబ్ కు తులసి సంస్థల నుంచి రెండు కోట్ల రూపాయలను ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. నాకు నూతన ఆవిష్కరణలు అంటే ఎంతో ఇష్టమని దాని పట్ల ముద్దిడినై వర్సిటీకి ఆర్థిక సహకారం అందిస్తానని పేర్కొన్నారు. తనకు కులం, మతం, మన అనే భేదాభిప్రాయాలు లేవన్నారు. దేశంలో ఉన్న 144 కోట్ల మంది మనవారు అని సంబోధించారు. చిన్నతనం నుంచి ఎంతో కష్టపడి ఈ స్థాయికి చేరుకున్నానని 16 రూపాయలు పరీక్ష ఫీజు చెల్లించటానికి లేని సమయంలో సమాజం నాకు తోడ్పాటు అందించింది అన్నారు. తాను ఎదిగిన తర్వాత సమాజానికి తిరిగి ఇచ్చేందుకు నిర్ణయించుకున్నానని అందులో భాగంగా ఇప్పటివరకు 22 కోట్ల రూపాయలు ఉపకార వేతనాల కింద ఖర్చు చేశానని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ సమాజాభివృద్ధికి రుణపడి ఉండాలన్నారు. విద్యార్థులు ఏదైనా నూతన ఆవిష్కరణలు చేసేటట్లయితే పోటీలేని అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందన్నారు. దేశం కోసం ఎందాకైనా పోరాడే వారిగా నేటి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మనది అనే భావన నుంచి నాది అనే భావనకు రావాలని సూచించారు. మోసపోయిన రైతుగా తులసి సీడ్స్ ప్రారంభించామని నాణ్యమైన విత్తనాలతో ప్రజల్లో ఒక గుర్తింపు తెచ్చుకొని సంస్థ ఎదుగుదలకు కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఏదైనా సాధించాలంటే అందులో 100% ప్రయత్నం ఉండాలని విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా ప్రకృతిని మనం కాపాడుకోవాలని అన్నారు. ప్రకృతి నుండి పొందుతున్న వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వీసి ఆచార్య పి. రాజశేఖర్ మాట్లాడుతూ చాలావరకు పారిశ్రామికవేత్తలు వ్యాపారాత్మక ధోరణిని అవలంబిస్తుంటారని కానీ తులసీ రామచంద్ర ప్రభు మాత్రం సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించటం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. అందులో ముఖ్యంగా విద్యార్థుల చదువుకు ఉపకార వేతనాల ద్వారా ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమని కొనియాడారు. గుంటూరు జిల్లా వాసిగా తులసి రామచంద్ర ప్రభు చేస్తున్న సేవలు చరిత్రలో నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఇటువంటి మహోన్నతమైన వ్యక్తిత్వం గల వారిని విశ్వవిద్యాలయం విశిష్ట ప్రతిభ పురస్కారం తో సత్కరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో రెక్టార్ ఆచార్య పి. సిద్దయ్య, రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ, ప్రిన్సిపాల్ ఆచార్య పి. సిద్దయ్య, ఆచార్య శ్రీనివాసరెడ్డి, ఆచార్య గంగాధర్ రావు, ఆచార్య ప్రమీలరాణి అధికారులు పాల్గొన్నారు. ప్రతిభ పురస్కార వేడుక కార్యక్రమం ప్రారంభానికి ముందు వర్సిటీలోని డిపార్ట్మెంట్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ చేసిన ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది తులసి సీడ్స్ ప్రారంభం తులసి సీడ్స్ ఎదుగుదల తులసి రామచంద్ర ప్రభు జీవితాన్ని కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించిన సాంస్కృతిక విభాగం విద్యార్థులను వీసీ రాజశేఖర్ తులసి సీడ్స్ అధినేత తులసి రామచంద్ర ప్రభు అభినందించారు.

## ట్రాఫిక్ నిబంధనలను పాటించని వారిపై కఠిన చర్యలు

### ఎస్ఐ నారాయణరెడ్డి...



**రెంటచింతల,మార్చి 23(ఆంధ్రపత్రిక):**ప్రభుత్వం నిర్దేశించిన ట్రాఫిక్ నిబంధనలను వాహనదారులు తప్పనిసరిగా పాటిం చాలని లేనిచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కె. వెంకట నారాయణరెడ్డి అన్నారు. శనివారం రెంటచింతల లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలను పాటించని 15 మంది వాహనదారులపై కేసులు నమోదుచేసి రూ.2,025 అపరాధ రుసుం వసూలు చే యడం జరిగిందన్నారు. ప్రతి వాహన దారుడు డ్రైవింగ్ చేసే సమయంలో డ్రైవిం గ్ లైసెన్స్ తోపాటు ఆ వాహనాలకు సంబంధించిన దృవీకరణ పత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండా లన్నారు. ద్విచక్రవాహనం నడుపుతున్న సమయంలో హెల్మెట్ ధరించి ఉండాలని, కారును డ్రైవింగ్ చేసే సమయంలో సీట్ బెల్ట్ పెట్టుకోవాలన్నారు. పరిమితికి మిం చి ప్రయాణికులను ఎక్కించుకున్న ఆటోవాలాలపై కేసులు నమోదు చేస్తామన్నారు. 18 సం.ల లోపు వయస్సు కల్గిన మైనర్లు (పిల్లలు) వాహనాలు నడిపినట్లు అయితే వారి తల్లిదండ్రులపై, మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదుచేసి కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

### ప్రారంభమైన పెరవలి

## శ్రీశ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు



**పత్తికొండ,మార్చి 23(ఆంధ్ర పత్రిక):** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం మద్దికేర మండలంలోని పెరివలి గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు శని వారం ఘనంగా ప్రారం భమయ్యాయి. బ్రహ్మో త్సవాల వేడుకలను ఈనెల 30వ తేదీ వరకు నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వాహక కార్య దర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్, దస్తగిరి గౌడు తెలిపారు. కర్నూలు జిల్లా, కర్ణాటక జిల్లాతో పాటు బళ్ళారి ప్రాంతం నుండి పెరివలి రంగనాథ స్వామి ఉత్సవాలకు వేలాదిమంది భక్తులు తరలివస్తారని ఆలయ కమిటీ చైర్మన్,దస్తగిరి గౌడ్ తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని చెప్పారు.

## చంద్రన్నతోనే రాష్ట్రాభివృద్ధి



**గూడూరు,మార్చి 23, ఆంధ్ర పత్రిక:** చిల్లకూరు మండలంలోని హెూటల్ నందు మహిళలతో మాట మంతి కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారా భువనేశ్వరి పాల్గొన్నారు. నియోజక వర్గంలో మహిళలు బ్రతుకు సాగు జీవనం కోసం ఇక్కడ ఉన్న అనేక కంపెనీ లలో పనులకు వెళుతున్న వారితో మాట్లాడి వారి కష్టాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ బ్రతుకు సాగించలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రజలు ఎవరు ఆకలితో ఇబ్బందులు పడకూడదని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తే. వైసిపి ప్రభుత్వం వచ్చి వాటిని తీసి వేసిందని గుర్తు చేశారు.కుటుంభ ఆర్థిక పరిస్థితులు సరిగా లేక చదువుకోవాలన్న ఆశ ఉన్న ఆడపిల్లల కోసం ఉమ్మడి ప్రభుత్వం కలలకు రెక్కలు కార్యక్రమం ద్వారా, వారు ఎంతవరకు అయినా చదువుకోవచ్చని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలన్న మన బిడ్డల భవిష్యత్తు బాగుండాలన్న రాబోయే ఎన్నికల్లో మీరంతా సరైన నిర్ణయం తీసుకుని ఓటు వేయాలని సూచించారు.రాబోయే ప్రభుత్వంలో మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని టిడిపి అధికారంలోకి వస్తే ఇంట్లో ఎంతమంది బిడ్డలు చదువుతున్న వారికి ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు వంతన నగదు ఇస్తుందని, మూడు సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు, మహిళలు, తది తరులు పాల్గొన్నారు.

## బర్డ్ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం



**తిరుమల, మార్చి23(ఆంధ్రపత్రిక):** ముంబాయికి చెందిన కమల్ ఝుంఝున్వాలా, బాల సుదర్శన్ రెడ్డి శనివారం బర్డ్ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం ఇచ్చారు. తిరుపతి బర్డ్ ఆసుపత్రిలో శనివారం ఉదయం దాతలు ఈ విరాళం చెక్కును బర్డ్ ఆసుపత్రి ప్రత్యేకాధికారి డాక్టర్ రెడప్పరెడ్డికి అందచేశారు.

## అగ్ని ప్రమాదానికి పంట పొలాలు ఆహుతి

**- సకాలంలో స్పందించిన అగ్నిమాపక సిబ్బంది**



**చౌడేపల్లి,మార్చి23(ఆంధ్రపత్రిక) :** పుంగనూరు అగ్నిమాపక కేంద్ర పరిధిలో చౌడేపల్లి మండలం బిర్జేపల్లి నందు శనివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది.సమాచారం అందిన వెంటనే స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎన్.సుబ్బరాజు తమ సిబ్బందితో ప్రమాద స్థలానికి వెళ్లి ఏ.పెద్దిరెడ్డప్ప కుమారుడు ఏ.అశోక్కు చెందిన వ్యవసాయ పొలంలోని డ్రిప్పు పైపులు,టమోటా,మిరప,మామిడి పంటలు అగ్నికి అహుతయ్యాయి.ఈ అగ్ని ప్రమాదము నందు 25 వేల రూపాయలు నష్టము జరిగినట్లు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎన్.సుబ్బరాజు తెలిపారు.గుర్తు తెలియని వ్యక్తులు బోదకు నిప్పు పెట్టుట వలన ప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఇంకా ఈ ప్రాంతంలో వ్యవసాయ పంటలు కలవని,సకాలంలో తాము స్పందించడం వల్ల చుట్టుపక్కలకి వ్యాపించకుండా నిరోధించడం జరిగిందన్నారు.ఈ అగ్ని ప్రమాదము నందు పుంగనూరు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నట్లు ఆయన వెల్లడించారు.మండలంలో ఎక్కడైనా అగ్నిప్రమాదాలు సంభవిస్తే అగ్నిమా పక శాఖకు వీలైనంత త్వరగా సమాచారం అందించాలని ప్రజలకు ఆయన సూచించారు.

## ఖాళీ బిందెలతో వినూత్న నిరసన



**గూడూరు,మార్చి 23, ఆంధ్ర పత్రిక:** గత వారం రోజు లుగా గూడూరు పట్టణంలో నీటి సర ఫరా సక్రమంగా జరగడంలేదని ప్రజలు బిందెలు పట్టుకొని నీటి కొరకు పరుగులు తీస్తున్నా రని గూడూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ సతీమణి సంధ్యారాణి వెల్లడించారు. గూడూరు పట్ట ణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో మహిళలు నాయకులు నిరసన ధర్నా నిర్వహించారు. నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ సతీమణి సంధ్యారాణి మాట్లాడుతూ గత వారం రోజులుగా పట్టణంలో నీరు సక్రమంగా రావడం లేదని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక వార్డుల్లో కాలువల శుభ్రం చేయడం లేదని వీధిలైట్లు సంవత్సరాల తరబడి వెలగకపోయినా పట్టించుకోలేదని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి రేపటిలోగా నిటి సరఫరాను పునరుద్ధరించాలని కోరారు. ఈ నిరసనలో లీలావతి ,మట్టం శ్రావణి ,భారతి, సుబ్బమ్మ, శ్రీదేవి ,తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తి యువతకు ఆదర్శం

**- సి.పి.ఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్**



**గూడూరు,మార్చి 23, ఆంధ్ర పత్రిక:** భగత్ సింగ్ స్ఫూర్తి యువతకు ఆదర్శం అని, ఆయన ఆశయాలు కొనసాగిం చాలని గూడూరు సి.పి.ఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి, జోగి శివకుమార్ పేర్కొన్నారు. గురువారం గూడూరు పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సీ.పి. ఎం పార్టీ సీనియర్ నాయకు లు వెంకట రామి రెడ్డి , పుట్టాశం. కరయ్యలు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ భగత్ సింగ్ ఉరికంబాన్ని కూడా లెక్క చేయకుండా దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు అని కొనియాడారు. భారతమాతకు దాస్య విముక్తి కలిగించే పోరాటంలో తెల్ల వాడి గుండెలను చీల్చి చెండాడిన వీరుడని కొనియాడారు. యువత ఆయనను తీసుకోవాలన్నారు.ఈ కార్యక్ర మంలో సి. ఐ. టి.యు నాయకులు సురేష్, పా మంజి మణీ, బి.చంద్రయ్య, చంద్ర మోహన్ , తదితరులు పాల్గొన్నారు.

# యాదమరిలో క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ



**యాదమరి,మార్చి23(ఆంధ్రపత్రిక):** ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన యాదమరిలో అవగాహన ర్యాలీ డాక్టర్ అనిల్ కుమార్ నాయక్, సిహెచ్ఓ లక్ష్మీనారాయణ సిబ్బందితో కలిసి ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ క్షయవ్యాధి ఎలా వస్తుంది దాని నివారణ మార్గాలు గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. గతంలో రెండు వారాలకు మించి దగ్గు సాయంత్రం వేళల్లో జ్వరం వచ్చే వారికి ఈ వ్యాధి సోకి ఉండవచ్చానే అనుమానంతో గల్ల పరీక్షకు పంపేవారని అన్నారు. అయితే ప్రస్తుతం రెండు రోజులు దగ్గు సాయంత్రం వేళల్లో జ్వరం రావడం బరువు తగ్గడం లాంటి లక్షణాలు గల వారికి గల్ల పరీక్షలు చేయిస్తున్నామని అన్నారు. సకాలంలో వ్యాధిని గుర్తించి వైద్యం పొందితే వ్యాధి భారీ నుండి బయటపడి మామూలుగా తిరగవచ్చు అన్నారు. అలా లేకుంటే అదే వ్యాధి ప్రాణాంతకం అవుతుంద ని ఈ విషయం ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ వివరించారు. సిహెచ్ఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యాద మరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా గల పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని ఎవరికైనా అనుమానం ఉంటే ఇక్కడ పరీక్ష చేయించు కోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ పీరు సాబ్, హెల్త్ సూపర్వైజర్ అనసూయమ్మ, యాద మరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాలకు పార్టీ స్టిక్కర్స్ ఉంటే కేసులు నమోదు

**నందికొట్కూరు, మార్చ్ 23, ఆంధ్ర పత్రిక:** ఎన్నికల నేపథ్యంలో పార్టీలకు సంబంధించిన స్టిక్కర్లు వాహనాలకు వుంటే కేసులు నమోదు చేస్తామని.పార్టీ అభ్యర్థులు సైతం వారి వాహనాలకు స్టిక్కర్లు పెట్టుకోవాలన్న ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్ రెడ్డి శనివారం తెలిపారు, ఎన్నికల కమిషన్ వీటిపై సీరియస్ గావ్యవహరిస్తుందని,నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు, రాష్ట్రవ్యాప్తంగా వాహనాలకు స్టిక్కర్లు వుంటే కేసులు నమోదు చేస్తామ న్నారు చేస్తున్నారు. అభ్యర్థులతో పాటు వారి అనుచరులు,అభిమానులు మోటారు సైకిల్,జిపు, కారు, ఆటోలు పార్టీలకు సంభందించిన ఎలాంటి స్లొగన్స్ కూడా వుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరిం చారు.ఆటోలకు వెనుకవైపు పార్టీలకు సంబంధించిన ఎలాంటి ప్రచారాలు ఉన్నా కేసులు నమోదుతో పాటు అభ్యర్థుల ఖర్చులో జమ చేస్తామని అధికారులు చెప్పుకొస్తున్నారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తప్పనిసరిగా ప్రభుత్వ నిభందనలు పాటించాలని అధికారులు కోరుతున్నారు.నిభందనలు పాటించకపోతే కేసులు నమోదు చేస్తామని .వాహనదారులు అధికారులకు సహకరించాలని కోరారు,

## ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



**హిందూపురం, మార్చి 23, ఆంధ్ర పత్రిక:** పట్టణ పరిధిలోని సడ్లపల్లిలో నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి అనురాధ భర్త టీచర్ ప్రహల్లాద రెడ్డి రూ. 10,016లు, కోడప్ప గారి హనుమంతప్ప ఫ్యామిలీ రూ.33,333లు విరాళంగా అందజేశారు. శనివారం ఆలయ కమిటీ సభ్యులకు వారు విరాళాలను అందజేశారు. గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయాన్ని పునరుద్ధరిస్తూ నూతనంగా నిర్మించడం ఆనందదాయకంగా ఉందని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో శివా రెడ్డి, వెంకటేష్ రెడ్డి,హనుమంతరాయప్ప,అప్పి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి!



**నందవరం, మార్చి 23( ఆంధ్రపత్రిక):** ఉమ్మడి పార్టీ అభ్యర్థి బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నందవరంలో బూత్ కన్వీనర్లు బాబుసూరికి- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ కన్వీనర్లు 38 వ బూత్ నందు ప్రజలకు ఉమ్మడి ప్రభుత్వం ప్రవేశపెట్టే ఆరు పథకాలను వివరిస్తు,కరపత్రాలను అందించడం జరిగింది. రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమికి ఓటు వేసి ఉమ్మడి పార్టీని గెలిపించాలని రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడు ద్వారానే సాధ్యం అని 38వ బుత్ ప్రజలను బూత్ కన్వీనర్ శీను అభ్యర్థించారు. ఉమ్మడి ప్రభుత్వం ప్రవేశపెట్టే ఆరు పథకాలు ద్వారా ప్రజలు, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు ఈరన్న, వెంకటేష్ పాల్గొన్నారు.

## బిజెపి సీనియర్ నాయకుడు తండ్రి మృతి



**హిందూపురం, మార్చి 23 (ఆంధ్ర పత్రిక) :** పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు మేడకుర్తి హరి తండ్రి మేడకుర్తి ఓబులేష్(82) శనివారం మృతి చెందాడు. ఈ సందర్భంగా ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ మాజీ చైర్మన్ బీఎస్ విద్యాసాగర్, పట్టణ బిజెపి అధ్యక్షుడు కరణం నగేష్, ఇతర బిజెపి నాయకులు మేడకుర్తి ఓబులేష్ మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తూ తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మేడకుర్తి ఓబులేష్ అందరితో ఆప్యాయత అనురాగాలతో పలకరిస్తూ ఉత్సాహం గా ఉండేవాడని ఇలాంటి వ్యక్తి మరణించడం చాలా బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూ రాలని దేవుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని బీజేపీ నాయకులు వ్యక్తం చేశారు. అదేవిదంగా బిఎస్ హరినాథ్, ఆదర్శ్, వేణుగోపాల్, చంద్ర వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

## మెగా రక్తదాన శిబిరం



**గూడూరు,మార్చి 23, ఆంధ్ర పత్రిక:** గూడూరు పట్టణంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలలో భాగంగా మెగాబ్రదర్స్ సేవాసమితి, అఖిలభారత చిరంజీవి యువత సభ్యులు తీగల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో శనివారం గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరంనిర్వహించడం జరిగింది. రెడ్ క్రాస్ సౌజన్యంతో నిర్వహించిన శిబిరంలో పెద్ద సంఖ్యలో రామ్ చరణ్ అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు. రామ్ చరణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 27వ తేదీ వరకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెగా ఫ్యామిలీ అభిమా నులు పేటేటి చంద్రనీల్,ఓంకార్, భాస్కర్,సాయి కిరణ్, సూర్య, మోహన్, వసంత్, శివ, సాయి, తిరుపాల్, మెగాభిమానులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అభివృద్ధే లక్ష్యంగా మేనిఫెస్టోలో చేర్చాలి



**ఎమ్మిగనూరు, మార్చి 23 (ఆంధ్ర పత్రిక):** జర్నలిస్టుల అభివృద్ధే లక్ష్యంగా సమస్యల పరిష్కారానికి రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టో లో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ఎమ్మిగనూరు తాలూకా అధ్యక్షుడు బీ శ్రీనివాస నాయుడు,ప్రధాన కార్యదర్శి చిన్నా కుల నాగరాజు పేర్కొ న్నారు. శనివారం భగత్ సింగ్ వర్ధంతి పురస్కరించుకుని జాతీయ జర్నలిస్టుల కోరికల దినోత్సవం బాగంగా ఎమ్మిగనూరు వైసిపి అభ్యర్థి బుట్టా రేణుకను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపియూ డబ్ల్యూ జే తాలుకా పట్టణ నాయకులు మాట్లాడుతూ మీడియా కమిషన్ ను ఏర్పాటు చేసి జర్నలిస్టుల మీడియా భద్రకు జాతీయ స్థాయిలో ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలన్నారు .వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాన్ని పునరుద్ధరించి దాడులను అరికట్టాలన్నారు. జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు. 3 సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.ఈ సమస్యలు ను వైసిపి మేనిఫెస్టో లో చేర్చే విధంగా చూడాలని బుట్టా రేణుక ను కోరారు. ఇందుకు బుట్టా రేణుక సానుకూలంగా స్పందించారు. మీరు ఇచ్చిన వినతి పత్రాన్ని క్షుణ్ణంగా అధ్య యనం చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టి తీసుకెళతానని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో వైకాపా నాయకులు బుట్టా శివ నీలకంఠ, బుట్టా ప్రతుల్ తో పాటు ఏపీయూడబ్ల్యూజే నాయకులు నూర్ అహమ్మద్, వీ రామకృష్ణ, ఎం ఈరన్న, బాబురాజు, శివ,అశోక్, ఆవుల శ్రీనివాసులు, సీ నాగరా జు, తిరుమల వెంకటేష్, బాలాజి కుమార్, బెస్త రవి, ఎల్లయ్య ఆచారి, వీరయ్య,గాజుల వెంక టేష్, అబ్దుల్లా, సీ ఈరన్న, ఎం రాజు, డాన్స్ రవి, బనవాసీ ఈరన్న, రాజు, నాగభూషణం, హరి, సునీల్ కుమార్, రహిమాన్,రంగన్న పాల్గొన్నారు.

## అధికారులు ఇక్కడ ఎన్నికల కోడ్ అమలు కాదా



**బంగారుపాళ్యం-మార్చి 23(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం కాటప్పగారిపల్లి పంచాయతీ ఎద్దులవారిపల్లి గ్రామ సమీపంలోని త్రాగునీటి ట్యాంకు ఒక పార్టీకి చెందిన జండా రంగులు వున్నాయి.ఇక్కడ సచివాలయ అధికారులకు ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన ఆ రంగులను మార్చుకపో వడంపై విమర్శలు వస్తున్నాయి. ఇక్కడ ఎన్నికల కోడ్ అమ లు కాదా అని ప్రజలు వాపోతున్నారు.

## బీజేపి నుండి వైసీపీలోకి వలసలు



**నందవరం, మార్చి23(ఆంధ్ర పత్రిక):** నందవరం మండలం నాగలదిన్నె గ్రామం నుండీ బీజేపీకి చెంది న పలు కుటుంబాలు వైసీపీఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక సమక్షంలో వైసీపీలో చేరారు. రుద్రయ్య, జీవరత్నం,అంజి,రంజిత్ కుమార్,ఈరన్న,ప్రవీణ్ కుమార్ తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలకు వైసీపీ అభ్యర్థి బుట్టారేణుక, బుట్ట ప్రతుల్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతు జగనన్న పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని ప్రజలకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించారన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు, అభివృద్ధికి సంతృప్తి చెంది బిజెపి నాయకులు వైసీపీలో చేరారన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిమ్మప్ప,ఎంపీటీసీ అథఃఉల్లా,మాజీ సర్పంచ్ ప్రభాకర్,శరత్ కుమార్,లింగమూర్తి,బొంబాయి రాజు,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ జనసేన అభ్యర్థి ఉదయ్ ఇంట సందడి



**కాకినాడ, మార్చి 23 (ఆంధ్ర పత్రిక):** కాకినాడ పార్లమెంట్ జనసేన పార్టీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఇంట పవన్ అభిమానులు, జనసేన కార్య కర్తలతో సందడి వాతావరణం నెలకొంది. కాకినాడ అశోక్ నగర్లోని నేస్సీ వీధిలో ఉన్న ఉదయ్ ఇంటికి శనివారం జనసేన కార్యకర్తలు, పవన్ అభిమానులు భారీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉదయ్ శ్రీనివాస్ను అభినందించి పుష్ప గుచ్ఛాలిచ్చి శాలువాలతో సత్కరించారు. కాకినాడ పార్లమెంట్లో ఉదయ్ శ్రీనివాస్ను అత్యధిక మెజార్టీతో గెలిపించు కుంటామని అభిమానులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ నామీద పెట్టు కున్న నమ్మకంతో జనసేనాని కాకినాడ పార్లమెంటుకు జనసేన అభ్యర్థిగా బరిలో నిలిచారని ఆయన నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. ఈ నెలాఖరులో జనసేనాని పవన్ కళ్యాణ్ వారాహి పర్యటన కాకినాడ జిల్లాలో ఉంటుందని చెప్పారు. అనంతరం పలువురు జనసేన నాయకులు ఉదయ్ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

### తుది దశకు నక్కలపల్లి

## నూతన వంతెన నిర్మాణపు పనులు



**హిందూపురం, మార్చి 23 (ఆంధ్ర పత్రిక) :** పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి ప్రత్యేక చొరువతో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దీపికా వేణు రెడ్డిల ఆదేశాలతో రూ. 1.20 కోట్ల రూపాయిలతో మొదలుపెట్టిన బ్రిడ్జి పనులు తుది దశకు చేరుకుంది. ఈ సందర్భంగా బ్రిడ్జి తుది దశ పనులను వైసిపి నాయకులు వేణు రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు శ్రీరామ రెడ్డి, తిప్పేరుద్రయ్య తదితరులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ వేణు రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఏప్రిల్ 4న శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి

# పుష్పయాగం



**తిరుమల,మార్చి 23, ఆంధ్రపత్రిక :** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏప్రిల్ 4వ తేదీన శాస్త్రోక్తంగా పుష్పయాగం జరుగనుంది. ఇందుకోసం ఏప్రిల్ 3వ తేదీ సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహిస్తారు. ఆలయంలో ఫిబ్రవరి 29 నుంచి మార్చి 8వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకులు, అధికార అనధికారులు, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం. ఇందులో భాగంగా ఏప్రిల్ 4న ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు. శ్రీవారి పుష్పయాగాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 3న అష్టోత్తర శతకళశాభిషేకం, ఏప్రిల్ 4న తిరుప్పావడ, నిత్య కల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసింది.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు




**డోన్, మార్చి 23, ఆంధ్ర పత్రిక:** పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అధికారులు నిష్పక్షపాతంగా పనిచేయాలని ఎవరైనా ఎన్నికల కోడ్ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని నంద్యాల జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు హెచ్చరించారు. డోన్ పట్టణంలోని షాదిఖానలో శనివారం పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికలలో పాల్గొ నే పోలింగ్ అధికారులకు శిక్షణ,అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సెక్టరల్ ఆఫీసర్స్,వీడియో వీవింగ్ టీమ్,వీడియో సర్వేలెన్స్ టీమ్,ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీమ్, ఈ టీమ్స అందరికీ ఎలక్షన్ పరికరాలు అయిన బ్యాలెట్ యూనిట్స్, వివి ప్యాట్స్ కంట్రోల్ యూనిట్స్ గురించి శిక్షణ తోపాటు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వ్యక్తులు ఎంతటివారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. నామినేషన్ దాఖలు మొదలు పోలింగ్ నిర్వహణ, భద్రత, సౌకర్యాలు తదితర అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమం ఉద్దేశించి డోను అసెంబ్లీ నియోజకవర్గం,రిటర్నింగ్ అధికారి,ఆర్డీవో మహేశ్వర రెడ్డి ట్రైనింగ్ యిచ్చారు. ఈ కార్యక్రమంలో డోన్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తో పాటు డోను,ప్యాపిలి, బేతంచెర్ల, తహసీల్దార్లు, మాధవ కృష్ణారెడ్డి, ప్రతాపరెడ్డి, జీవన్ చంద్ర శేఖర్ ,సర్కిల్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్, రాజాగురు, సుఖదేవుల 99వ వర్ధంతి



**నందవరం మార్చి 23( ఆంధ్రపత్రిక):** నందవ రం నందు స్వాతంత్ర సమరయోధులు సర్దార్ భగత్ సింగ్,రాజగురు, సుఖదేవుల,93వ వర్ధంతి సందర్భంగా సిపిఐ, రైతు సంఘం నాయకులు చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పిం చారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్ మాట్లా డుతు సర్దార్ భగత్ సింగ్ 23 ఏళ్ల వయసులోనే స్వాతంత్రం కోసం భారతదేశంలో ఉన్న ప్రజలకు స్వేచ్ఛ కావాలని, స్వతంత్రం కావాలని,వ్యవసాయం రైతులు కార్మికులు పరిశ్రమలు అన్ని సంపదలు మన చేతిలో ఉండే విధంగా బ్రిటిష్ సామ్రాజ్యవాధాన్ని వ్యతిరేకిస్తూ పోరాటాలు చేసి భారత ప్రజల స్వేచ్ఛ కోసం ఆయన ప్రాణాలను అర్పించారన్నారు. 1931లో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవులపై బ్రిటిష్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి ఉర తీయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గిడ్డయ్య,ఎం.శాంతన్న,భీమన్న, నరసప్ప, ఆంజనేయులు, చన్న గౌడు, తిమ్మప్ప,ముని,నరసప్ప, రైతులు పాల్గొన్నారు.

## పార్టీల అభ్యర్థులు అనుమతులు పొందాలి



**ఎమ్మిగనూరు. మార్చి 23 (ఆంధ్ర పత్రిక):** వివిధ రాజకీయ పార్టీల పోటి పోటి చేయుచున్న అభ్యర్థులు ప్రచారం అనుమతులు పొందాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిరంజీవి పేర్కొన్నారు. శనివారం తాహశీల్దార్ కార్యాలయం నందు ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిరంజీవి. తహశీల్దార్లు పి. శేషా రెడ్డి. భూపతి పార్వతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారం పబ్లిక్ ప్రాంతాల్లో రాజకీయ పార్టీల పోటోలు. జెండాలు. గుర్తులకు అవకాశం లేదని వాటినన్నిటినీ తోలగించడం జరిగిందన్నారు. ఎన్నికల నియమావళి అమలు చేయుటకు నియోజకవర్గంలో నాలుగు టిమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మూడు మండలాలకు యంపిడిఓ లు మున్సిపల్ ప్రాంతంలో ఇంటింటికి మున్సిపల్ కమిషనర్ బాధ్యత వహించాల్సిందే అన్నారు. ఎనిమిది టీమ్ లు ఫ్లెన్సి స్కాడ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంటింట ప్రచారం చేయు రాజకీయ పార్టీల అభ్యర్థులు రోజు వారిగా ఎంత మంది ప్రచారానికి వెళ్లుతున్నారో వారి అనుమతులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ద్వారా పొందాలన్నారు. ప్రచార వాహనాలు. సమావే శాలకు కావాల్సిన వారు పోలీసులు. సంబందిత అధికారులు ద్వారా అనుమతులు పొందాలన్నారు. 48 గంటలు ముందుగా అనుమతులు పొందాల్సి వుంటుందన్నారు. నియోజకవర్గం లో 274 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 2 లక్షల 44 వేల మంది ఓటర్లు సంఖ్య నమోదు చేసుకొన్నారు. ఫారం 6 ఓటర్ చేరుటకు నామినేషన్లు చివరి వరకు వుంటుంది ఎవరైనా ఓటర్ నమోదు కానివారు 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చేసుకోవాలన్నారు. ఎనిమిది పోలింగ్ కేంద్రాలను మార్పు కోసం సంబంధిత అధికారులు నివేదికలు పంపడం జరిగిందన్నారు.

## జనసేన టిడిపి బిజెపి కూటమిలో

# తనకు అరుదైన అవకాశం

ఒక్కసారి గెలిపించండి యువతకు
ఉద్యోగ ఉపాధి అవకాశాలు
మహిళలకు అండగా.. అన్నదాతలకు దన్నుగా..
విద్య వైద్య రంగాలకు, రోడ్లు డ్రైనుకు
ప్రత్యేక ప్రాధాన్యం
ప్రజలతోనే నాకుటుంబం పదవుల కోసం కాదు
సేవల కోసమే
నియోజకవర్గంలో మూడు దఫాలుగా పవన్
కళ్యాణ్ పర్యటన
రాజానగరం ఉమ్మడి అభ్యర్థి
బత్తుల బలరామకృష్ణ వెల్లడి





**కోరుకొండ, మార్చి 23 (ఆంధ్రపత్రిక) :** జనసేన టిడిపి బిజెపి కూటమిలో తనకు రాజానగరం నియోజకవర్గం నుండి అరుదైన అవకాశం లభించిందని ఈఎన్నికలలో ఒక్కసారి గెలిపిస్తే మహిళలకు అండగా, అన్నదాతలకు దన్నుగా నిలుస్తామని జనసేన తెలుగుదేశం బిజెపి రాజానగరం ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ వెల్లడించారు. కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం బలరామకృష్ణ మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనసేన టిడిపి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని ఈనియోజకవర్గం నుండి తనను ఒక్కసారి గెలిపిస్తే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం, విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత నివ్వడంజరుగుతుందన్నారు. నియోజవర్గంలో రోడ్లు, డ్రైన్లు నిర్మాణం చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతామన్నారు. త్రాగునీటి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తన కుటుంబం నిత్యం ప్రజల్లో స్థానికంగా అందుబాటులో ఉంటామని పదవుల కోసం కాదని ప్రజా సేవ చేయడం కోసమేనన్నారు. తాను ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించానని, ఇక్కడ స్థానికంగా అందుబాటులో ఉండేవాడినని ఈనియోజకవర్గ స్థానిక పరిస్థితులపై పూర్తిస్థాయి అవగాహన తాను కలిగి ఉన్నానని వెల్లడించారు. తన కుటుంబానికి రాజకీయ నేపథ్యం లేదని, ధనవంతుడనూ కాదని సామాన్యుడికి కూటమిలో ఎమ్మెల్యేగా పోటీ చేసే అరుదైన అవకాశం వచ్చిందని తెలియజేశారు. ఇటువంటి అవకాశం మళ్లీ వస్తుందన్న నమ్మకం లేదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తనలాంటి సామాన్యుడిని పెద్ద మనసుతో ఆశీర్వదించాలని, గాజు గ్లాసు గుర్తుకు ఓటేసి చట్టసభలకు పంపించాలని బలరామకృష్ణ విజ్ఞప్తి చేశారు. కుల, మత, వర్గ, రాజకీయ బేధాలు లేకుండా అందరికీ మెరుగైన సేవలు అందిస్తానని ఆయన వెల్లడించారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయించే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. అతి త్వరలో అందరికీ ఆమోదయోగ్యమైన ఉమ్మడి మేనిఫెస్టో తమ పార్టీలు విడుదల చేయబోతున్నాయన్నారు. సాగునీటి కాలువలు కూడికలు తొలగించి, అభివృద్ధి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించడం ద్వారా రైతు రాజ్యం తీసుకొస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతు పండించే సాగు కోసం రైతు ప్రోత్సాహకాలు కొనసాగిస్తామన్నారు. ఈనియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు కృషి చేసి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని, ఇందుకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలియజేశారు. సాఫ్ట్వేర్ కంపెనీలు తీసుకువచ్చి 60 శాతం ఉద్యోగాలు స్థానికంగా ఇక్కడి వారికే వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. పేదవర్గాలు, బడుగు బలహీన వర్గాలు ఉపాధి లేక వలసలు పోయే పరిస్థితి లేకుండా నివారిస్తామని బలరామకృష్ణ హామీ ఇచ్చారు. సంపద సృష్టిస్తామని, ఆర్థిక పరిపుష్టి సాధించేలా నియోజకవర్గ ప్రజలకు మేలు చేస్తామని తెలియజేశారు. మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం, క్యాన్సర్ రహిత రాజానగరం నియోజకవర్గంగా తీర్చిదిద్దడం కోసం, స్వచ్ఛ రాజానగరం స్థాపనకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. పేద విద్యార్థులు సైతం చదువుకునే విధంగా ప్రోత్సహించడం కోసం విద్యా రాజానగరంగా తీర్చిదిద్దుతామన్నారు. తన కుటుంబం ఈనియోజకవర్గంలో ప్రజలకు ఎన్నో సేవలు అందించిందని, కరోనా కష్టకాలంలోనూ అందించిన సేవలు వివరాలను ఆయన వెల్లడించారు. తనను గెలిపిస్తే ప్రజలు నచ్చే పాలన, మెచ్చే పాలన అందిస్తానని ఆయన తెలియజేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాజానగరం నియోజకవర్గంలో మూడు పర్యాయాలు పర్యటిస్తారని , కోరుకొండలో వారాహి యాత్ర బహిరంగ సభ ఉంటుందని తెలియజేశారు. త్వరలో ఆ తేదీలను వెల్లడిస్తామని ప్రకటించారు. తెలుగుదేశం బిజెపి జనసేన అది నాయకులతో కలిసి నియోజకవర్గంలో భారీ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలు జనసేన పార్టీ తరపున పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. ఈసమావేశంలో జనసేన పార్టీ నాయకులు అడపా శ్రీనివాస్, అడ్డాల శ్రీనివాస్, ముక్కా రాంబాబు, వేమగిరి నాగభూషణం, మట్టా నాగేశ్వరరావు,తన్నీరు తాతాజీ, తెలగంశెట్టి శివరామకృష్ణ, దేవన దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలి

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్
ఘనంగా బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్ ఫౌండర్స్ డే వేడుకలు

**గంగూరు,మార్చి 23, ఆంధ్ర పత్రిక:** విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలపై ఆసక్తి పెంచుకొని ఆల్ రౌండర్గా ఎదగాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ అన్నారు. గంగూరులోని బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్ ఫౌండర్స్ డే వేడుకలు శనివారం స్కూల్ ఆవరణలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా ముందుకు వెళ్ళాలన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యా రంగంలో ఎన్నో మార్పులు వస్తున్నాయని వాటికి అనుగుణంగా విద్యార్థులు స్కిల్స్ పెంచుకోవాలని సూచించారు. బ్లూమింగ్ డేల్ స్కూల్లో చక్కటి వసతులు, నాణ్యమైన విద్యను అందిస్తున్నారని పేర్కొంటూ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. అలాగే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పాటు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించాలని అన్నారు. నలంద ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ ఛైర్మన్ విజయబాబు అట్లూరి మాట్లాడుతూ, విద్యార్థులకు చక్కటి విలువలతో కూడిన విద్యను అందించాలనే ఉద్దేశంతో ఐబి కరిక్యులంతో విద్యను అందిస్తున్నామన్నారు.




విద్యతో పాటు ఆల్ రౌండ్ నైపుణ్యం అందించాలనే ఉద్దేశంతో చక్కటి కమ్యూనికేషన్ స్కిల్స్, స్పోర్ట్స్, పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హర్ సిమ్రాన్ కౌర్, పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ వర్ధంతి



**తిరువూరు, మార్చి 23(ఆంధ్రపత్రిక):** బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి ఉరికొయ్యని ముద్దాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ల వర్ధంతి స్థానిక శ్రీ వాహిని ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించారు. డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ హెచ్ ఓ డి మోజేష్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ సత్యనారాయణ మాట్లాడుతూ నేటి యువతకు ఆదర్శవంతమైన నాయకుడు భగత్ సింగ్ అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి చిన్న వయసులోనే తన ప్రాణాలను సైతం అర్పించిన భగత్ సింగ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థి సంఘం నాయకులు సిహెచ్ మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రంగనాయకులు ఎస్వీ భద్రం భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక సుంకర వీరభద్ర రావు భవన్లో కూడా సిపిఐ నాయకులు భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించారు ఉదయ్ కృష్ణయ్య సుభాని తదితరులు పాల్గొన్నారు. మండలంలోని లక్ష్మీపురం ఎంపీయూపి స్కూల్, గానుగపాడు జిల్లా పరిషత్ హై స్కూల్లో కూడా భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు ఉపాధ్యాయులు హరికృష్ణ, ఆదిలక్ష్మి, రామ్ ప్రదీప్ పాల్గొన్నారు.

## నూజివీడు ఏరియా ఆసుపత్రికి తెలుపు రంగు



**నూజివీడు, మార్చి 23, ఆంధ్ర పత్రిక:** నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రి భవనం నకు రాజకీయ పార్టీకి పోలిన రంగులు తొలగించి తెలుపు రంగులు వేయడం జరిగిందని నూజివీడు ఆర్డీఓ మరియు నియోజ కవర్గ రిటర్నింగ్ అధికారి వై. భవాని శంకరి ఒక ప్రకటనలో తెలిపారు. నూజివీడు బైపాస్ రోడ్డులో శిలాఫలకంపై ప్రజాప్రతినిధుల ఫోటోలను గతంలోనే మూసివేయడం జరిగిందని భవాని శంకరి తెలియజేసారు.



### భగత్ సింగ్ ఆశయాలను

# యువత ఆదర్శంగా తీసుకోవాలి



**డోన్, మార్చి 23, ఆంధ్ర పత్రిక:** స్వాతంత్ర కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదుల వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించిన భగత్ సింగ్ను యువత ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థి,యువజన సంఘ నాయకులు పిలుపునిచ్చారు.రవి అస్తమించిన బ్రిటీష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో రైలు పరిగెత్తించి దేశంలో అన్ని కులమతాలకు స్వతంత్ర ఫలం దక్కాలని 23 సంవత్సరాల వయసులోనే ప్రాణాలర్పించిన భగత్ సింగ్ 93 వ వర్ధంతిని శనివారం డోను పట్టణంలోని వైష్ణవి కాలేజ్ నందు ఏఐఎస్ఎఫ్,వై ఎఫ్ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డోన్ మండల నాయకులు మనోజ్ అధ్యక్షతన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల జీవితం లోని ముఖ్యమైన ఘటనలను, త్యాగాలను స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకులు రామాంజనేయులు, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగనాయుడు ,జిల్లా అధ్యక్షులు సూర్య ప్రతాప్ లు మాట్లాడుతూ భగత్ సింగ్ 1907 సెప్టెంబరు 27- 1931 మార్చి 23 భారత స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు. ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరిచాడు. "విప్లవం వర్ధిల్లాలి" అనే నినాదాన్ని ఇచ్చింది భగత్ సింగ్. భారత స్వాతంత్ర్యోద్యమం లో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారులలో అతను ఒకడు. ఈ కారణంగానే షహీద్ భగత్ సింగ్గా కొనియాడబడుతున్నాడు. చదువుకున్న సందర్భంలో తనతో చదువుతోపాటు స్వతంత్ర ఉద్యమంలోను, ప్రాణాలు అర్పించడంలో కూడా రాజ్ గురు, సుఖ్ దేవ్ లు తోడున్నారని వారి స్నేహం, వారి పోరాటం ఈ దేశంలో ఉన్న ప్రత్యేక యువతకు ఆదర్శం తీసుకోవాలని, దేశద్రోహుల విగ్రహాలు, ఆర్ఎస్ఎస్ నాయకుల జీవిత చరిత్రలు కాకుండా స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని ప్రాణాలర్పించిన స్వతంత్ర ఉద్యమ కారుల యొక్క విగ్రహాలను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రణాత్ యాదవ్ ,కపిల్,సీపీఐ పట్టణ కార్యదర్శి నారాయణ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

### పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన

# ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్..

**హిందూపురం, మార్చి 23 (ఆంధ్ర పత్రిక):** పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ బి.నవీన్ నిశ్చల్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు నవీన్ నిశ్చల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచం అందజేసి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# చెక్‌పోస్టుల వద్ద నిరంతర నిఘా

- ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవు
- అక్రమ మద్యం, డబ్బు ఇతరత్రాలను గుర్తిస్తే తక్షణమే చర్యలు
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**విజయవాడ, మార్చి 23, (ఆంధ్రపత్రిక) :** సాధారణ ఎన్నికల నేపథ్యంలో మద్యం, డబ్బు, విలువైన వస్తువులు తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద నిరంతర నిఘా ఉంటుందని కలెక్టర్ ఎస్.డిల్లీరావు స్పష్టం చేశారు. కలెక్టర్ డిల్లీరావు, కమిషనర్ ఆఫ్ పోలీస్ కాంతిరాణా టాటా శనివారం వివిధ చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రకాశం బ్యారేజీ వద్ద వాహనాల తనిఖీ ప్రక్రియను పరిశీలించారు. ఇబ్రహీంపట్నం అటవీ చెక్‌పోస్టుతో పాటు తిరువూరు అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు తదితరాలను తనిఖీ చేశారు. చెక్‌పోస్టుల వద్ద కార్యకలాపాలను పరిశీలించి.. పటిష్ఠ నిఘాకు అనుసరించాల్సిన వ్యూహాలపై సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. తిరువూరు, మైలవరం పరిధిలోని డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లకు వివిధ ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో 21 చెక్‌పోస్టుల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. లోపాలు ఏవైనా ఉంటే వెంటనే చక్కదిద్దుతున్నట్లు వెల్లడించారు. అధిక మొత్తంలో నగదు, మద్యం, మత్తు పదార్థాలు, విలువైన వస్తువుల అక్రమ రవాణాపై పటిష్ఠ నిఘా ఉంటుందని.. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. పోలీస్, ఎక్సైజ్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్‌ఈబీ) సిబ్బందితో పాటు సీఆర్‌పీఎఫ్ సిబ్బందిని కూడా మోహరించినట్లు వివరించారు. ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్ఠంగా



అమలుచేయడం జరుగుతోందని.. జిల్లాలో 42 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు సమర్థవంతంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రూ. 50 వేలకు మించి నగదు తీసుకెళ్లకూడదని.. తప్పనిసరైతే అందుకు



సంబంధించి సరైన ఆధారాలు ఉండాలని.. లేకుంటే నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నగదు సీజర్స్‌ను పరిశీలనకు జిల్లాస్థాయి కమిటీ పనిచేస్తోందని.. రూ. 10 లక్షలకు మించితే ఐటీకి సమాచారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు రూ. కోటి వరకు నగదును, రెండున్నర కిలోల వరకు బంగారాన్ని సీజ్ చేయడం జరిగిందని.. రాష్ట్రంలోనే అత్యధిక సీజర్స్ జిల్లాలో జరిగినట్లు వివరించారు.

**ఫిర్యాదులపై సత్వర విచారణ, పరిష్కారం:**

సీ విజిల్‌తో పాటు, 1950 ఓటర్ హెల్ప్‌లైన్, నేషనల్ గ్రీవెన్స్ సర్వీసెస్ పోర్టల్ (ఎన్‌జీఎస్‌పీ), జిల్లాస్థాయి కాల్‌సెంటర్ తదితరాలకు వస్తున్న ఫిర్యాదులపై ప్రత్యేక బృందాలు సత్వరం స్పందించి.. నాణ్యతతో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. పరిష్కారానికి సంబంధించిన వివరాలను ఫిర్యాదుదారునికి తెలియజేస్తున్నట్లు వివరించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో వస్తున్న ప్రతికూల వార్తల పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నట్లు వివరించారు. సీజర్స్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ, నివేదికల నిర్వహణ వ్యవస్థ (ఆర్‌ఎంఎస్) కూడా పకడ్బందీగా పనిచేస్తున్నట్లు తెలిపారు. వాలంటీర్లు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తదితరులు రాజకీయ సభలు, ర్యాలీలు తదితరాల్లో పాల్గొనకూడదని.. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపర చర్యలు ఉంటాయని కలెక్టర్ డిల్లీరావు స్పష్టం చేశారు. కలెక్టర్ డిల్లీరావు వెంట తిరువూరు ఆర్‌డీవో కె.మాధవి, ఏసీపీ మురళీ మోహన్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# తెప్పపై శ్రీ మలయప్పస్వామి అభయం



**తిరుమల, మార్చి 23, (ఆంధ్రపత్రిక) :** తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల్లో నాలుగోరోజు శనివారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు తెప్పపై భక్తులకు అభయమిచ్చారు. ముందుగా స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగించి శ్రీవారి పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన తెప్పపై రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు ఆశీనులై పుష్కరిణిలో ఐదు చుట్లు విహరించి భక్తులను అనుగ్రహించారు. మంగళవాయిద్యాలు, వేదపండితుల వేదపారాయణం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనల మధ్య తెప్పోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఇఓ ఎవి.ధర్మారెడ్డి, ఎస్ ఇ -2 జగదీశ్వర్ రెడ్డి. ఆలయ డెప్యూటీ ఇఓ లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# వర్క్‌షాప్

లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు శిక్షణపై వర్క్‌షాప్‌లో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధినేత నాదెండ్ల మనోహర్, బీజేపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# 70 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక



**మార్కాపురం, మార్చి 23, (ఆంధ్రపత్రిక) :** మార్కాపురం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మార్కాపురం మండలంలోని పెద్దనాగులవరం గ్రామంకు చెందిన 70 వైసీపీ కుటుంబాలు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ మార్కాపురం నియోజకవర్గ అభ్యర్థి నారాయణ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ మార్కాపురం ప్రత్యేక జిల్లా తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మరియు మాగుంట గారి కుటుంబంతోనే ప్రత్యేక జిల్లా సాధ్యమని అన్నారు.



గిద్దలూరు నియోజకవర్గం బేస్తవారిపేటలో భాను ప్రకాష్ గోల్డ్ షాప్‌లో పలువురు నాయకులతో కలిసి ముచ్చటించిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి

# అకౌంట్లు స్తంభింపచేసి.. ఆర్థిక ఇబ్బందులు పెట్టి... కాంగ్రెస్‌ను అణగదొక్కాలనే ప్రయత్నం

- సీడబ్ల్యూసీ సభ్యులు, పీసీసీ మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు



**విజయవాడ, మార్చి 23, (ఆంధ్రపత్రిక) :** దేశంలో కాంగ్రెస్ ఉనికే లేకుండా చేయాలనే కుటిల ప్రయత్నాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తుందని సీడబ్ల్యూసీ సభ్యులు, పీసీసీ మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు స్పష్టం చేశారు. దీనికి సంబంధించి శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎప్పుడూ చూడని అత్యంత నీచమైన పాలనను ఈరోజు బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందని దుయ్యబట్టారు. స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక భూమిక పోషించి, దేశాన్ని అన్ని విధాలా పురోగమన పథంలో నడిపించిన కాంగ్రెస్ పార్టీ.. బ్యాంక్ ఎకౌంట్లను స్తంభింపచేయడం దారుణమైన విషయం అని తెలిపారు. అవినీతి నిరోధానికి, చట్ట వ్యతిరేక చర్యలను ఆపడానికి వినియోగించాల్సిన ఐటీ, ఈడీ, సీబీఐ వంటి జాతీయ స్థాయి దర్యాప్తు సంస్థలను కాంగ్రెస్ కు వ్యతిరేకంగా పని చేయిస్తున్న కేంద్ర ప్రభుత్వం.. రాజకీయంగా వాటిని దుర్వినియోగం చేస్తుందని ఆయన వెల్లడించారు. త్వరలోనే సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో... బ్యాంక్ అకౌంట్లను స్తంభింప చేయడం ద్వారా కాంగ్రెస్‌ను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేసి, పార్టీని అణగదొక్కాలని కొందరు బీజేపీ పెద్దలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అసలు దేశంలో ప్రతిపక్షమే లేకుండా చేయాలని ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని భారతీయ జనతా పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో.. గత 10 సంవత్సరాల ఎన్డీఏ పాలనలో.. దేశంలో అసమానతలు పెరిగిపోయాయని సీడబ్ల్యూసీ సభ్యులు, పీసీసీ మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు. వరల్డ్ ఇన్ ఈక్వాలిటీ ల్యాబ్ గణాంకాల ప్రకారం 2022-23 సంవత్సరాం తానికి, దేశ ఆదాయంలో 22.6 శాతం, దేశ సంపదలో 40 శాతం... కేవలం ఒక్క శాతం ప్రజల వద్ద మాత్రమే పేరుకుపోయిందని వాపో యారు. ఇదే పరిస్థితులు కొనసాగితే పేద, ధనిక తారతమ్యంతో అంతర్యుద్ధం వచ్చే ప్రమాదం కూడా ఉందని ఆయన హెచ్చరించారు. అనేక సామాజిక అంశాలపై పేదల పక్షాన పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ ఆధ్వర్యంలోని.. కాంగ్రెస్ పార్టీపై అనేక విధాలుగా బీజేపీ ప్రభుత్వం దాడులు చేస్తుందని స్పష్టం చేశారు. దేశ ప్రజల సంపద అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా వందల కోట్ల రూపాయిల ఎలక్టోరల్ బాండ్ల వివరాలను సరిగా అందజేయకుండా...

బీజేపీ ప్రభుత్వానికి దాసోహం అయ్యిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తేనే ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో అసెంబ్లీ స్థానాలతో పాటు అధిక సంఖ్యలో పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ గెలిచే విధంగా రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని బలపరచాలని సీడబ్ల్యూసీ సభ్యులు, పీసీసీ మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు కోరారు.





24-03-2024న బిఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగులు కొప్పోలు లక్ష్మణరావు,అరుణ కుమారి కుమారుడు చి.సుమంత్ మరియు చి. ల. సౌ. మౌనికల వివాహం సందర్భంగా గద్దలగుంట లోని వారి నివాసంలో నూతన వధూవరుడు సుమంత్ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, అయినాబత్తిన ఘనశ్యాం, తాత ప్రసాద్, నాదెండ్ల సుధాకర్ మరియు పలువురు నాయకులు



ఒంగోలులో గద్దలగుంటలోని ఓగిరాల రాధా కృష్ణమూర్తి మరియు ప్రసన్న రాణి నూతన గృహప్రవేశం సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస కళ్యాణంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, తాతా ప్రసాద్, అయినాబత్తిన ఘన శ్యాం,గౌర్రెపాటి శ్రీను, తదితరులు





aPrinted and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com